/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శుక్రవారం • 10-2-2022 • సంపుటి:7 • సంచిక:11 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మాఘమాసం, శుక్రవారం, తిథి: పంచమి, ఉ.7.58 నుంచి రేపు ఉ.9.08 వరకు, నక్షత్రం: హస్త, పూర్తిగా, వర్జ్యం: ఉ.8.45-10.26 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.53 వరకు, రాహుకాలం: ఉ.11.05-12.30 వరకు




## 'బార్డ్' ఎంత పనిచేసింది

### గూగుల్‌కు 100 బిలియన్ డాలర్ల నష్టం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు భారీ షాక్ తగిలింది. చిన్న పొరపాటు కారణంగా బిలియన్ డాలర్లు కోల్పోవాల్సి వచ్చింది. ముఖ్యంగా మైక్రోసాఫ్ట్‌కు చెందిన

..మిగతా 2లో

## న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లు లేవు

### కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం, నిబంధనల ప్రకారం న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లు

..మిగతా 2లో



# అసెంబ్లీలో ధరణిపై గరం గరం..



### అధికార, విపక్షాల మధ్య వాడీ వేడి చర్చ

శ్రీధర్, భట్టన్నలు మంచోళ్లు

రేవంత్ దుర్మార్గంగా మాట్లాడుతున్నారు..

ప్రగతిభవన్‌ను కూలగొడతాం అనొచ్చా?

ధరణిపై ఆరోపణలను కొట్టిపారేసిన కేటీఆర్

జూబ్లీ బస్ స్టేషన్ నుంచి షామీర్ పేట్ వరకు స్కైవే కోసం రాష్ట్రం రెడీ

రైతుల నుంచి తక్కువ ధరలో సేకరించిన భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు : శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో 'ధరణి'పై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రస్తావించారు. చాలా మంది రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకొని అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. మధ్యలో కలగజేసుకున్న మంత్రి కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి.. శ్రీధర్‌బాబు చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. ఎక్కడో ఓ చోట జరిగిన ఘటనను మొత్తం ధరణికి ఆపాదించొద్దని సూచించారు. నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని కోరారు. ఔషధ నగరికి రైతుల నుంచి తక్కువ ధరలో సేకరించిన భూములను కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని శ్రీధర్‌బాబు ప్రస్తావించడం మరోసారి గందరగోళానికి దారితీసింది. ఎమ్మెల్యే తన మాటలను ఉపసంహరించుకోవాలని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ''ధరణి అమలులోకి వచ్చిన తర్వాత చాలా మందికి హక్కుపత్రం లేక ఇబ్బందిపడ్డారు. మీసేవ ద్వారా తీసుకున్న అప్లికేషన్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ రోజు మ్యూటేషన్, పార్టిషన్, పోథీ, పేర్ల తప్పులు, డబుల్ ఖాతాలను తొలగించడం, వ్యవసాయేతర, ప్రభుత్వ భూముల గుర్తించి రికార్డులను నవీకరించి కొత్త పాస్‌బుక్‌లను మంజూరు చేశామన్న ప్రభుత్వపు మాటల్లో వాస్తవం లేదు'' అని శ్రీధర్‌బాబు అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి కేటీఆర్.. 'శ్రీధర్‌బాబు చెబుతున్న మాటలు ఎలా ఉన్నాయంటే మొత్తం వ్యవస్థంతా కకావికలం అయిపోయిందన్నట్లుగా ఉంది. అంతా బాగా ఉంటే ఎవరూ మాట్లాడరు. ఎక్కడో ఓ చోట లోపాలుంటే దాన్ని బూతద్దంలో పెట్టి.. రాష్ట్రం అంతా గందరగోళ పరిస్థితి ఏర్పడిందని.. అసలు ఏమీ జరగడంలేదని చెప్పడం సరైంది కాదు' అని అన్నారు. శ్రీధర్‌బాబు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఈ సందర్భంగా కేటీఆర్ మండిపడ్డారు.

**శ్రీధర్, భట్టన్నలు మంచోళ్లు**

ప్రగతి భవన్‌ను పెల్చివేయాలని రేవంత్ దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇది కాంగ్రెస్ పార్టీ విధానమా? రాష్ట్ర అధ్యక్షులు అలా మాట్లాడొచ్చా? అంటూ తీవ్రంగా మండిపడ్డారు. మీ పార్టీ అధ్యక్షుడుకి, మీకు శృతి ఉందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఎవరైతే వాళ్లు ప్రగతిభవన్‌లో ఉంటారు అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎప్పుడూ ఇది తీసేయాలి అది పేల్చాలి తప్ప ఇంకేమైనా మంచి మాట్లాడతారా? అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్ని బద్దలు

..మిగతా 2లో

# పాదయాత్రను ఆపేందుకు ప్రభుత్వం కుట్రలు

ప్రగతిభవన్‌ను అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌గా మారుస్తాం

ధరణి కుంభకోణంలో మునిగిన కేసీఆర్ కుటుంబం

నాపై ఆరోపణలకు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** అసెంబ్లీలో కేటీఆర్ విమర్శలకు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో లంచ్ పాయింట్ దగ్గర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. తనపై ఏ ఆరోపణ ఉన్నా సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమన్నారు. అలాగే ఈ ప్రభుత్వంపై తాను చేస్తున్న ఆరోపణలపై కేటీఆర్ విచారణకు సిద్ధంగా ఉండాలంటూ సవాల్ విసిరారు. నిషేధిత జాబితాలో చేర్చిన భూములను ఎన్నివేల ఎకరాలు ఆ జాబితా నుంచి తొలగించారు.. అవి ఎవరెవరి పేర్ల మీద బదలాయించారో బయటపెట్టాలన్నారు రేవంత్ రెడ్డి. అటవీ ప్రాంతంలో గిరిజన, ఆదివాసులకు కాంగ్రెస్ హయాం (2006)లో 10లక్షల ఎకరాల పంపిణీ చేశారు. అసైన్డ్, పోడు భూములు కలిపి దాదాపుగా 35లక్షల ఎకరాల భూములను కాంగ్రెస్ పంచిందన్నారు. గిరిజనులను భూమి యజమానులను చేసింది కాంగ్రెస్.. భూమి అంటే తల్లితో సమానం. 69లో తెలంగాణ ఉద్యమం భూముల కోసమే జరిగింది. ఇప్పుడు కూడా భూముల కోసమే ఉద్యమాలు జరుగుతున్నాయి. రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ నిజాం నుంచి ప్రభుత్వ ఆధీనంలో

..మిగతా 2లో



## తొలి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్..

### పనులు మొదలు పెట్టనున్న రైల్వే శాఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం ముంబైలోని విక్రోలి ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్ ప్రారంభించిన భూసేకరణకు వ్యతిరేకంగా గోద్రేజ్ అండ్

..మిగతా 2లో



## 60 ఏళ్లలో కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేసింది

గరీబీ హటావో కేవలం నినాదమే..

ఎన్టీఆర్, ఎంజీఆర్ లాంటి దిగ్గజాల ప్రభుత్వాలను పడగొట్టారు

600లకు పైగా పథకాలకు గాంధీ, నెహ్రూ పేర్లే

విపక్షాల ప్రవర్తన బాధాకరం..

విపక్షాలు విసిరే బురదలోనూ 'కమలం' వికసిస్తుంది

రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని నరేంద్రమోదీ రాజ్యసభలో ధన్యవాద తీర్మానానికి సమాధానం ఇస్తూ మరోసారి కాంగ్రెస్ పార్టీని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రధాని ప్రసంగం సమయంలో ప్రతిపక్షాలు మోదీ-అదానీ భాయ్ భాయ్ అని నినాదాలు చేస్తున్నా పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు. బుధవారం లోక్‌సభలో సమాధానం ఇచ్చిన ఆయన, గురువారం రాజ్యసభలో కూడా కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు. 'విపక్షాల తీరు చూస్తుంటే బాధేస్తోంది. ఇలాంటి ముఖ్యమైన సభలో నినాదాలు

..మిగతా 2లో



## 17వేలు దాటిన మరణాలు

తుర్కియేలో 1100 సార్లు ప్రకంపనలు..

భూకంప ధాటికి.. దేశమే 5 మీటర్లు జరిగింది..!

2

## కేసీఆర్ పాలన బాగుంది..



పొత్తులపై సరైన సమయంలో నిర్ణయం

ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ

బీఆర్ఎస్‌తో ఎంఐఎం వరుస చర్చలు..

హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానంపై నజర్

బీఆర్ఎస్ మద్దతు పీఆర్టీయూకా..? కమ్యూనిస్ట్ పార్టీకా..? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తో ఎంఐఎం పొత్తు గురించి ఆ పార్టీ చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తామో చెప్పేందుకు ఇంకా టైం ఉందన్నారు. ఇప్పుడే చెప్పడం తొందరపాటు అవుతుందని అన్నారు. కేసీఆర్ మంచి పాలన అందిస్తున్నారంటూ కితాబిచ్చారు. 17వ తేదీ మీటింగ్‌కు ఆహ్వానం అందలేదని..

..మిగతా 2లో



## పెద్ద ఎత్తున జన సమీకరణ..

17న సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ సభ..

పార్టీ నేతలతో కేటీఆర్ భేటీ

నియోజకవర్గం నుంచి 10వేల మంది రావాలని పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** ఈనెల 17న సచివాలయం ప్రారంభోత్సవం తర్వాత సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభకు భారీ జనసమీకరణ చేయాలని గ్రేటర్ నేతలకు మంత్రి కేటీ రామారావు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 10వేల మంది హాజరయ్యేలా చూడాలని నేతలకు సూచించారు. ఈనెల 13న గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాల్లో

..మిగతా 2లో



## ఫిబ్రవరి 14 వాలెంటైన్స్ డే కాదు..!

ఇకపై ఆ రోజును అలా జరుపుకోండి..

కేంద్రం కొత్త ఉత్తర్వులు..

వాలెంటైన్స్ డే కాకుండా కౌ హగ్ డేగా ఓ ప్రత్యేకమైన వేడుకను నిర్వహించనున్నారు

2



## సుప్రీంకు చేరిన 'అదానీ' వ్యవహారం

దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది

నేడు విచారణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ సంస్థలపై హిండెన్‌బర్గ్ నివేదిక దేశంలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ వ్యవహారంపై

..మిగతా 2లో



## సీఎంతో జగ్గారెడ్డి భేటీ

### తప్పేముందంటూ ప్రశ్న..

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** కాంగ్రెస్ నేత, సంగారెడ్డి ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. అసెంబ్లీ హాల్‌లో సీఎంని కలిశారు జగ్గారెడ్డి..

..మిగతా 2లో

## వాహనదారులకు నరకమే..

10 రోజులపాటు ట్రాఫిక్ సమస్యలు

ట్రాఫిక్ పోలీసులు వాహనాలను మళ్లించడం వల్ల ఇరుకు రోడ్లలో చిక్కుకుపోయి ఇబ్బందులు తలెత్తే అవకాశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** భాగ్యనగర ప్రజలు మళ్లీ ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొవాల్సిందే. రానున్న పది రోజులు వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు మరింతగా

..మిగతా 2లో



## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సీఎస్ శాంతి కుమారి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా

..మిగతా 2లో

### మంచిమాట

అతి నిద్ర, బద్ధకం, భయం, కోపం, నిరాశావాదం- ఈ ఐదూ అతి చెడ్డ గుణాలు. వీటిని పొరపాటున దగ్గరకు రానిచ్చినా జీవితంలో పైకి రావడం, సుఖపడడం జరగదు.

శుభోదయం

## న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లు లేవు

(మొదటిపేజీ తరువాయి)

కల్పించడం లేదని స్పష్టం చేసింది. అయినప్పటికీ, జడ్జీలుగా నియమించే సమయంలో ప్రాతినిధ్యం లేని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సిఫార్సు చేయాలని జడ్జీలు, కొలీజియంకు సూచించినట్లు తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంటులో వెల్లడించారు. న్యాయమూర్తుల నియామకంలో రిజర్వేషన్లు కల్పించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా..? అని డీఎంకే నేత తిరుచ్చి శివ రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగారు. దీనికి బదులిచ్చిన కేంద్ర న్యాయశాఖ మంత్రి.. 'ప్రస్తుతం అనుసరిస్తోన్న విధానం, నిబంధనల ప్రకారం న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లు లేవు. అయినప్పటికీ, న్యాయమూర్తులుగా పేర్లను సిఫార్సు చేసేటప్పుడు వెనకబడిన తరగతులు, మహిళలతో పాటు న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం లేని వర్గాల వారి పేర్లను పొందుపరచాలని జడ్జీలకు, ముఖ్యంగా కొలీజియం సభ్యులకు గుర్తుచేశాను' అని వెల్లడించారు. ఇక గుజరాత్‌లో పెండింగు కేసులకు సంబంధించి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి ఎస్పీ సింగ్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 14.47లక్షల కేసులు పెండింగులో ఉన్నాయన్నారు. న్యాయ సహాయం అభ్యర్థించే వారికోసం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నియమించే లాయర్ల సంఖ్యను పెంచాలని సభ్యులు అడిగిన ప్రశ్నకూ కేంద్రమంత్రి స్పందించారు. ఇందుకోసం ఇప్పటికే ఎన్ఎల్ఎ స్ఏతో పాటు రాష్ట్రస్థాయిలో ఎస్ఎల్ఎస్ఏ, జిల్లా స్థాయిలో డీఎల్ఎస్ఏ, తాలూకా స్థాయిలోనూ ఉచితంగా న్యాయ సేవలు అందుతున్నాయని చెప్పారు.

## 'బార్డ్' ఎంత పనిచేసింది..

(మొదటిపేజీ తరువాయి)

చాట్‌బోట్ చాట్‌జీపీటీకి పోటీగా బార్డ్‌ను రంగంలోకి దింపిన గూగుల్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఇటీవల ప్రకటించిన చాట్‌బోట్ బార్డ్‌కు సంబంధించిన ఒక ప్రకటనలో భారీ తప్పిదం చోటు చేసుకుంది. ఈ కారణంగా గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ షేర్ ధర బుధవారం 8 శాతం కుప్పకూలింది. ఫలితంగా గూగుల్ ఒక్క రోజులోనే ఏకంగా 100 బిలియన్ డాలర్ల (దాదాపు 8 లక్షల 26 వేల కోట్లు) మేర మార్కెట్ విలువను కోల్పోయింది.

### అసలేం జరిగింది..

సౌరవ్యవస్థ వెలుపలి గ్రహాల చిత్రాలను తొలిసారిగా ఏ శాటిలైట్ తీసిందన్న ప్రశ్నకు బార్డ్ సరైన సమాధానం ఇవ్వడంలో తప్పులో కాలేసింది. జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అని సమాధానం చెప్పింది. కానీ నాసా ధృవీకరించినట్లుగా, 2004లో యూరోపియన్ సదరన్ అబ్జర్వేటరీకి చెందిన టెలిస్కోప్ ఈ చిత్రాలను తీసింది. బార్డ్‌కు సంబంధించి గూగుల్ ట్విట్టర్లో పోస్ట్ చేసిన చిన్న వీడియోలో ఈ పొరపాటు దొర్లింది. మరోవైపు మైక్రోసాఫ్ట్ చాట్‌జీపీటీతో దూసుకు రావడంతో గూగుల్ బార్డ్ వైపు ప్రతి ఒక్కరూ చాలా ఉత్సాహంగా ఉన్నారని, ఈ నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ గూగుల్‌కు భారీ శిక్ష విధించిందని ట్రిపుల్ డి ట్రేడింగ్ మార్కెట్ నిర్మాణ విశ్లేషకుడు డెన్నిస్ డిక్ వ్యాఖ్యానించారు.

## తొలి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్..

(మొదటిపేజీ తరువాయి)

బోయ్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను బాంబే హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని, ప్రజా సంక్షేమం కోసమేనని కోర్టు పేర్కొంది. జస్టిస్ ఆర్డి ధనుక, జస్టిస్ ఎంఎం సత్తయేలతో కూడిన డివిజన్ బెంచ్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకమైనదని, ప్రైవేట్ ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపింది. ఇక హైకోర్టు తీర్పుతో బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయ్యింది. దీంతో ప్రాజెక్టు పనులు ప్రారంభించనుంది రైల్వే శాఖ. అయితే ముంబై-అహ్మదాబాద్ మధ్య మొత్తం 508.17 కి.మీ రైలు మార్గంలో 21 కి.మీ భూగర్భంలో ఉంటుంది. భూగర్భ సొరంగం ప్రవేశ స్థానం విక్రోలిలోని గోద్రెజ్ భూమిపై వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ కారణంగా మొత్తం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతోందని, అయితే ప్రాజెక్ట్ ప్రజలకు ముఖ్యమైనదని పేర్కొంది. గోద్రెజ్ అండ్ బోయ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్‌లోని విక్రోలి ప్రాంతంలో ఉన్న ప్రాంతం మినహా మొత్తం ప్రాజెక్టు రూట్‌కు సంబంధించిన సేకరణ ప్రక్రియ పూర్తయిందని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది.

### ప్రభుత్వం ఇప్పటికే నష్టపరిహారం ఇచ్చింది

గత ఏడాది అక్టోబర్‌లో కంపెనీకి రూ.264 కోట్ల పరిహారం చెల్లించామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో కోర్టుకు తెలిపింది. తనకు పరిహారం చెల్లించాలని మహారాష్ట్ర ప్రభుత్వం 2022 సెప్టెంబర్ 15న జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ గోద్రెజ్ అండ్ బోయ్స్ పిటిషన్ దాఖలు చేసింది.

## సుప్రీంకు చేరిన 'అదానీ' వ్యవహారం..

(మొదటిపేజీ తరువాయి)

సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని లేదా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని గత కొన్ని రోజులుగా పార్లమెంట్లో ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివాదం సుప్రీంకు చేరింది. అదానీ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్‌పై హిండెన్బర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణలో ఓ కమిటీని ఏర్పాటు చేసేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ధర్మాసనం ముందు అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. దీనిపై శుక్రవారం (ఫిబ్రవరి 10న) విచారణ జరుపుతామని తెలిపింది. దీనిపై గతవారం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అదానీ గ్రూప్‌పై సంచలన నివేదిక ఇచ్చి ఆ సంస్థ మార్కెట్ విలువ పతనానికి కారణమైన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ యజమాని నాథన్ అండర్సన్, అతడి అనుచరులపై దర్యాప్తునకు ఆదేశించాలని సీనియర్ న్యాయవాది ఎంఎల్ శర్మ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కూడా రేపు సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారితీసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. కాగా.. ఈ నివేదిక నేపథ్యంలో ఇటీవల అదానీ సంస్థకు చెందిన కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి.

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సీఎస్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ల సూచన మేరకు సీఎస్ కళ్లద్దాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం గొప్ప సామాజిక పథకం అన్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి పథకం అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు తాత మధు, కౌశిక్ రెడ్డి కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారు.

# 60 ఏళ్లలో కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేసింది

(మొదటిపేజీ తరువాయి)

చేయడం దురదృష్టకరం. ప్రజా సమస్యలపై చర్చించాలన్న ఆలోచన వారికి లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన కీలక సభలో ఇలా ప్రవర్తిస్తారా? మీరు విసిరే బురదలో కూడా 'కమలం' (బీజేపీ ఎన్నికల గుర్తు) వికసిస్తుంది'' అన్నారు. కాంగ్రెస్ పాలనను దగ్గర నుంచి చూశా అని, ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలన అంతా శుద్ధ దండగ అని, ఇతర దేశాలు అభివృద్ధి చెందుతుంటే కాంగ్రెస్ భారత దేశాన్ని నాశనం చేసిందని విమర్శించారు. దేశప్రజలు కాంగ్రెస్ పార్టీని నిరాకరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గరీబీ హఠావో కేవలం నినాదమే అని, మధ్యవర్తుల చేతుల్లోకి డబ్బులు వెళ్లేవని తెలిపారు. దేశ ప్రజలను కాంగ్రెస్ వంచించిందని.. నేను ఎప్పుడూ రాజకీయాలను లబ్ధి కోసం చూడలేదని ఆయన వెల్లడించారు. పేదలను బ్యాంకింగ్ వ్యవస్థలో భాగం చేశామని తెలిపారు. దశాబ్దాలుగా ఆదివాసీలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని.. బడ్జెట్‌లో మా ప్రభుత్వం లక్షా 20 వేల కోట్లను గిరిజనుల కోసం కేటాయించామని పేర్కొన్నారు. 13 వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని అన్నారు. గత 3-4 ఏళ్లలో 11 కోట్ల ఇళ్లకు కుళాయి నీటి కనెక్షన్లు ఇచ్చామని.. జన్ ధన్ ఖతా ఉద్యమాన్ని ప్రారంభించి.. గత 9 ఏళ్లలో 48 కోట్ల జన్ ధన్ ఖాతాలను తెరిచామని సభలో పీఎం మోదీ చెప్పారు. కర్ణాటక కలబురిగిలో 8 లక్షల ఖాతాలతో సహా కర్ణాటకలో 1.70 కోట్ల జన్ ధన్ ఖాతాలను ప్రారంభించామని దీన్ని మల్లిఖార్జున ఖర్గే చూడాలని సూచించారు. ఒకరి ఖాతా మూసేయబడుతోంది.. వారి బాధను అర్థం చేసుకోగలను అంటూ కాంగ్రెస్‌పై సెటైర్లు వేశారు. దేశంలోని 25 కోట్ల కుటుంబాలకు ఎల్పీజీ కనెక్షన్లను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. నిజమైన లౌకికవాదం వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులందరికీ చేరేలా చూస్తోందని తెలిపారు. దేశంలో 110 వెనకబడిన జిల్లాలను గుర్తించి ఆ జిల్లాల్లో విద్యా, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరిచామని వెల్లడించారు. ''ఏదో గాలివాటంలా కాకుండా.. మేం కష్టపడి పనిచేసి శాస్త్ర సాంకేతికత ద్వారా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నాం. కొవిడ్ కష్టకాలంలో టీకాలు అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలపైనా కొందరు నేతలు దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేశారు. మన శాస్త్రవేత్తలు రూపొందించిన టీకాలే 150 దేశాల ప్రజలను కాపాడాయి. ప్రతిపక్షాలు సైన్స్‌కు, టెక్నాలజీకి వ్యతిరేకం.. దేశం గురించి వారికేం బాధలేదు.. ఎప్పుడూ రాజకీయాలే చేస్తారు. ప్రభుత్వం విధానాలను సవరించడం ద్వారా డ్రోన్ల వాడకం సామాన్యులకు ప్రయోజనం చేకూరుస్తోంది. విపక్షాలు అర్ధసత్యాలతో కొత్త కథలు సృష్టించడం ద్వారా అసత్యాలను వ్యాప్తి చేస్తున్నాయి. రక్షణ రంగంలో భారత్ ఎగుమతులు ప్రస్తుతం రూ.లక్ష కోట్లకు పైనే ఉన్నాయి. దేశం ఆత్మనిర్భరత సాధించే దిశగా ఈ విభాగంలో కొత్త కంపెనీలు ప్రవేశిస్తున్నాయి'' అని ప్రధాని అన్నారు.

### ప్రభుత్వాలను పడగొట్టారు..

''కాంగ్రెస్ పాలకులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేశారు. ఇందిరా గాంధీ 50 సార్లకు పైగా ఆర్టికల్ 356ను ప్రయోగించి ప్రభుత్వాలను పడగొట్టారు. ఎన్టీఆర్ చికిత్స కోసం అమెరికా వెళ్తే ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టారు. ఎంజీఆర్ వంటి దిగ్గజాల ప్రభుత్వాలను కాంగ్రెస్ అక్రమంగా పడగొట్టింది. కాంగ్రెస్ పాలకులు 600లకు పైగా పథకాలకు గాంధీ, నెహ్రూ పేర్లు పెట్టారు (ఓ పత్రిక కథనాన్ని ఉటంకిస్తూ..). గాంధీ పేరు ఉన్న నేతలు తమ ఇంటి పేరులో నెహ్రూ అని ఎందుకు పెట్టుకోలేదు?'' అని మోదీ ప్రశ్నించారు. మరోవైపు, విపక్ష సభ్యుల ఆందోళనతో రాజ్యసభలో గందరగోళం నెలకొంది. వెల్లోకి దూసుకొచ్చిన పలువురు ఎంపీలు నిరసన తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ గ్రూప్ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) వేయాలని, దర్యాప్తు జరిపించాలంటూ నినాదాలు చేశారు. వారి నినాదాల మధ్యే ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# 17వేలు దాటిన మరణాలు

అంకారా, ఫిబ్రవరి 9: ప్రకృతి సృష్టించిన ఘోర విపత్తుతో కకావికలమైన తుర్కియే, సిరియాలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుండటం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఎటు చూసినా శిథిలాల గుట్టలు.. శవాల దిబ్బలే కన్పిస్తున్నాయి. నిమిష నిమిషానికి బయట పడుతున్న వందలాది మృతదేహాలు హృదయాలను మెలిపెడుతున్నాయి. ఈ భూప్రళయం కారణంగా ఇరు దేశాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 17వేలు దాటింది. తుర్కియేలో ఇప్పటివరకు 14,014 మంది ప్రకృతి ప్రకోపానికి బలైనట్లు దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ తెలిపారు. గురువారం ఆయన గాంజియాతెప్ ప్రాంతంలోని భూకంప ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇక, పొరుగున ఉన్న సిరియాలో మరో 3,162 మంది మృతిచెందారు. దీంతో ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 17,176కు పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద ఇంకా లక్షలాది మంది చిక్కుకుపోయారు. వారి సంఖ్య కచ్చితంగా తెలియనప్పటికీ.. పరిస్థితి మాత్రం అత్యంత విషమంగానే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సమయం గడుస్తున్న కొద్దీ మరణాల సంఖ్య ఇంకా పెరగొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బలగాలు కాలంతో పోటీపడి సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ.. వరుసగా వస్తున్న ప్రకంపనలు, వాతావరణ పరిస్థితులు ఆటంకం కలిగిస్తున్నాయి.

### 1117 సార్లు కంపించిన భూమి..

గత సోమవారం 7.8 తీవ్రతతో భూకంపం సంభవించిన తర్వాత నుంచి అనేక సార్లు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. తుర్కియేలో ఇప్పటివరకు 1117 సార్లు భూమి కంపించినట్లు తుర్కియే విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వరుస ప్రకంపనలతో బలహీనంగా ఉన్న భవనాలు కూలిపోతున్నాయి. దీంతో ప్రమాద తీవ్రత పెరగడంతో పాటు సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు చెబుతున్నారు.

### పిల్లల దుస్తులను కాల్చుతూ..

భూకంపం ధాటికి సర్వం కోల్పోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. గడ్డకట్టే చలిలో వారంతా ఇప్పుడు తాత్కాలిక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చలిని తట్టుకునేందుకు వెచ్చదనం కోసం పార్కుల్లోని బెంచీలు, పిల్లల దుస్తులను కాల్చేస్తున్నారు. ఇలాంటి హృదయ విదారక దృశ్యాలెన్నో కన్పిస్తున్నాయి. ఈ విషాదానికి అంతమెక్కడో తెలియక తుర్కియే వాసులు క్షణక్షణం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

### 5 మీటర్లు జరిగిన తుర్కియే..

అత్యంత శక్తిమంతమైన భూకంపం ధాటికి తుర్కియే దేశం ఐదు నుంచి ఆరు మీటర్ల మేర పక్కకు కదిలినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తుర్కియే ఉన్న టెక్టానిక్ ప్లేట్స్ (భూమి పైపొరలోని ఫలకాలు) మధ్య రాపిడి కారణంగా ఈ కదలిక జరిగినట్లు తెలిపారు. తమ అంచనా ప్రకారం.. ఈ భూకంప తీవ్రతతో సిరియాతో పోలిస్తే తుర్కియే 5-6 మీటర్ల పక్కకు జరిగినట్లు ఇటలీకి చెందిన సీస్మాలజిస్ట్ ప్రొఫెసర్ కార్లో డగ్లియాని వెల్లడించారు. తుర్కియే భూభాగం కింద ఉన్న అనతోలియా, అరేబియా, యూరోషియా, ఆఫ్రికా భూఫలకాలు నిరంతరం ఒకదానితో ఒకటి ఢీకొనడంతో 7.8, 7.2 తీవ్రతతో వరుసగా రెండు సార్లు శక్తిమంతమైన భూకంపాలు సంభించినట్లు ఆయన తెలిపారు.

# కేసీఆర్ పాలన బాగుంది..

(మొదటిపేజీ తరువాయి)

ఇంతర పార్టీల మీటింగులకు మేం ఎందుకు వెళ్తాం అని అన్నారు. బీజేపీకి ఎంఐఎం బీ-టీమ్ అని కాంగ్రెస్ మమ్మల్ని విమర్శిస్తోందని.. బీజేపీని ఓడించాలని మేం కోరుతున్నామని అసద్ అన్నారు. కొత్త సెక్రటేరియట్ తాజ్ మహల్‌ను మించి ఉందని పొగిడారు. మసీద్ నిర్మాణం గురించి అడుగుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్‌తో పొత్తుపై భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

### హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానంపై నజర్

తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ రిలీజ్ చేసింది. దీంతో తెలంగాణలో ఎన్నికల హడావుడి ప్రారంభం అయింది. తెలంగాణలో ఒక టీచర్, ఒక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కాబోతున్నాయి. ముఖ్యం హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానంపై మజ్లిస్ పార్టీ నజర్ పెట్టింది. దీంతో ఈ ఎన్నికలు ఆసక్తిగా మారబోతున్నాయి. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఎంఐఎం పార్టీకి చెందిన సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ ఉన్నారు. మే 1తో గడువు ముగుస్తోంది. అయితే మరోసారి ఈ స్థానంలో ఎంఐఎం పాగా వేయాలని అనుకుంటోంది. దీని కోసం బీఆర్ఎస్ పార్టీ మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఎంఐఎం పార్టీ ముఖ్యనేతలు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ బీఆర్ఎస్ నేతలతో వరసగా భేటీ అవుతున్నారు. ఎమ్మెల్సీ షెడ్యూల్ విడుదల కావడంతో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల పాతబస్తీ పర్యటన సమయంలో అక్బరుద్దీన్ ఓవైసీ, మంత్రి కేటీఆర్‌తో భేటీ అయ్యారు. తాజాగా అసద్ ఈ రోజు కేటీఆర్‌తో సమావేశం అయ్యారు. అయితే ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మద్దుతు ఇస్తుందా..? లేదా..? అనేది ఉత్కంఠగా మారింది. గ్రేటర్ హైదరాబాద్‌లో బీజేపీకి కూడా కార్పొరేటర్లు ఉండటంతో ఆ పార్టీ కూడా అభ్యర్థిని పెట్టే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతానికి బీజేపీ ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో బీఆర్ఎస్ మద్దతు పీఆర్టీయూకా..? కమ్యూనిస్ట్ పార్టీకా..? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# వాహనదారులకు నరకమే..

(మొదటిపేజీ తరువాయి)

పెరగనున్నాయి. సమీప ప్రాంతాల్లో ముఖ్యమైన పలు ఈవెంట్ల ఫలితంగా ఆయా మార్గాల్లో ట్రాఫిక్‌ను మళ్లించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనాలను మళ్లించడం వల్ల ఇరుకు రోడ్లలో చిక్కుకుపోయి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. అయితే.. ఇప్పటికే గత మూడు రోజులుగా నగర ప్రజలను ట్రాఫిక్ ఆంక్షలు ఇబ్బంది పెడుతున్నాయి. కాగా.. మంగళ, బుధవారాలు ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువ అయింది. ఇక.. ఉదయం 10 నుంచి రాత్రి 11 వరకు మెయిన్ రోడ్లు, వీధులూ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అంతేకాకుండా.. శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. కాబట్టి, అసెంబ్లీ మార్గంలో ఆంక్షలు ఉన్నాయి. దీనితో పాటు ఈ నెల 11న ఫార్ములా - ఈ రేసింగ్, 15 వరకు నాంపల్లిలో నుమాయిష్ ఎగ్జిబిషన్, 17న కొత్త సచి వాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉన్నాయి. ఇక రానున్న 18వ తేదీన శివరాత్రి వేడుకలు ఉంటాయి. ఈనేపథ్యంలో.. మరో 10 రోజులపాటు ట్రాఫిక్ సమస్యలు ఎదురుకానున్నాయి. కాగా.. వాహనదారులు నరకం చూడక తప్పని పరిస్థితి నెలకొంది. అయితే.. షిఫ్టుల వారీగా ట్రాఫిక్ పోలీసులు 24 గంటలు విధుల్లో ఉన్నప్పటికీ ఫలితం ఉండడం లేదు. ఇదిఇలా ఉండగా.. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ప్రతిరోజూ సుమారు 17 వేల చలానాలు నమోదవుతుంటాయి. కాగా.. అధిక శాతం నోపార్కింగ్, రాంగ్‌రూట్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ ధరించకపోవటం, అధిక వేగం, మైనర్ల డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగ్, నంబరు ప్లేటు, లైసెన్స్ లేనివారే ఉంటున్నారు. దీంతో ప్రధాన మార్గాల్లో ఇష్టానుసారం చేరుతున్న తోపుడుబండ్లు, దుకాణాల వద్ద వాహనాలు నిలపటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటిని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు సిద్ధమయ్యారు.

# పాదయాత్రను ఆపేందుకు ప్రభుత్వం కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న భూములను డ్రామారావు, మిత్ర బృందం కొల్లగొట్టిందంటూ ఆరోపించారు. శాసన సభలో సభ్యుడు లేనప్పుడు పేరు ప్రస్తావించకూడదన్న జ్ఞానం కేటీఆర్‌కు లేదన్నారు రేవంత్ రెడ్డి. తాను సభలో ఉంటే అక్కడే సమాధానం ఇచ్చి ఉండేవాడినన్నారు. అక్రమాలు చేసే అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కటకటాల్లో వేస్తామన్నారు. అలాగే తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రగతి భవన్‌ను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌గా మారుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గడీల పాలనకు వ్యతిరేకం, యాత్రను అడ్డుకునేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. అందుకే యాత్రకు పోలీసు బందోబస్తు తీసేశారంటూ మండిపడ్డారు. యాత్రలో గందరగోళం సృష్టించే అవకాశం ఉందని అప్రమతంగా ఉండాల్సిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

### ధరణి కుంభకోణంలో కేసీఆర్ కుటుంబం

బీఆర్ఎస్ భూకబ్జాల ప్రభుత్వమని ధ్వజమెత్తారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి 50 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టబెట్టారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తనకు గుంట భూమి లేదంటున్న మహబూబాబాద్ ఎంపీ కవిత మాలోత్‌కు మియాపూర్‌లో 500 ఎకరాల భూమి ఎలా వచ్చిందని రేవంత్ ప్రశ్నించారు. తనకు భూమి లేదంటున్న కవిత.. చర్చకు సిద్ధమా అని రేవంత్ సవాల్ విసిరారు. తెల్లాపూర్‌లోని కేటీఆర్ భూకబ్జాలు త్వరలోనే బయటపెడతానని రేవంత్ పేర్కొన్నారు. ధరణి పోర్టల్ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉందని, ధరణి పోర్టల్ అనేది పెద్ద కుంభకోణమన్నారు. ధరణి కుంభకోణంలో కేసీఆర్ కుటుంబం కూరుకుపోయిందని రేవంత్ విమర్శించారు. ప్రభుత్వ భూములను కేసీఆర్ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని ఆరోపించారు. తాను భూకబ్జాలు చేసి ఉంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించండని రేవంత్ ఛాలెంజ్ చేశారు.

# ఫిబ్రవరి 14 వాలెంటైన్స్ డే కాదు..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ప్రేమికుల రోజును కౌ హగ్ డేగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. జాతీయ కామధేను ఆయోగ్ మాజీ ఛైర్మన్ డా.వల్లభ్ కతీరియా, అతని స్నేహితుల బృందం ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవానికి బదులుగా కౌ హగ్ డేని జరుపుకుంటారు. యువత ఆర్య సంస్కృతిని మరచి పాశ్చాత్య సంస ృతిని గుడ్డిగా అనుకరిస్తున్నారని అన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా ఫిబ్రవరి 14ని కౌ హగ్ డేగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసింది. వాలెంటైన్స్ డే అయిన 14వ తేదీన కౌ హగ్ డే జరుపుకోవాలని యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ విడుదల చేసింది. అందుకే దేశవ్యాప్తంగా వాలెంటైన్స్ డే కాకుండా కౌ హగ్ డేగా ఓ ప్రత్యేకమైన వేడుకను నిర్వహించనున్నారు. జాతీయ కామధేను ఆయోగ్ మాజీ ఛైర్మన్ డా. ఆర్య సంస్కృతిని మరిచి పాశ్చాత్య సంస్కృతిని గుడ్డిగా అనుకరిస్తున్నామని వల్లభ్ కతీరియా అన్నారు. యూరప్, అమెరికాలో గోమాత నుండి సానుకూల శక్తిని పొందడానికి ప్రజలు ఆవు కౌగిలికి రూ.5200 చెల్లిస్తారు. ఆవు సంస్క ృతి, ఆవుల ఔషధ ప్రయోజనాల పట్ల భారతదేశ భవిష్యత్తు తరాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఆవు హగ్గింగ్ డే అనే ప్రత్యేకమైన భావనతో వాలెంటైన్స్ డే జరుపుకుంటారు. ముఖ్యంగా ఆవు ప్రేమికులకు విజ్ఞప్తి చేసేది ఏంటంటే.. ప్రజలు ఫిబ్రవరి 14న అన్ని గో శాలతో సహా అన్ని ప్రదేశాలలో గోమాతను ఆలింగనం చేసుకోవడం కనిపిస్తుంది. గోశాలకు వచ్చినప్పుడు ప్రజలు ఆవులను ఆలింగనం చేసుకోవటం, మరికొందరు యువకులు ఆవులతో సెల్ఫీలు కూడా దిగుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎన్నికలకు నగారా..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. త్వరలో ఖాళీ కానున్న స్థానాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు, స్థానిక సంస్థల్లో ఖాళీ అవనున్న స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో 3 పట్టభద్రులు, 2ఉపాధ్యాయ, 8 స్థానిక సంస్థల స్థానాలు (మొత్తం13), తెలంగాణలో ఒక్కో ఉపాధ్యాయ, స్థానిక సంస్థల స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

### ఏపీ, తెలంగాణలో ఎన్నికలు జరగనున్న స్థానాలివే..

ఏపీలోని ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం పట్టభద్రుల స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీనితో పాటు ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు ఉపాధ్యాయ స్థానాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, చిత్తూరు, కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలోని హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌గర్ ఉపాధ్యాయ స్థానంతో పాటు హైదరాబాద్ స్థానిక సంస్థల స్థానంలో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది.

### ముఖ్యమైన తేదీలు..

నోటిఫికేషన్- ఫిబ్రవరి 16
నామినేషన్లకు చివరి తేదీ- ఫిబ్రవరి 23
నామినేషన్ల పరిశీలన- ఫిబ్రవరి 24
నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ- ఫిబ్రవరి 27
ఎన్నికల పోలింగ్ -మార్చి 13
ఓట్ల లెక్కింపు- మార్చి 16

## అసెంబ్లీలో ధరణిపై గరం గరం..

(మొదటిపేజీ తరువాయి)

కొడతా అని అనొచ్చా? అంటూ ప్రశ్నించారు. పేల్చేయండి అనొచ్చా? అని మండిపడ్డారు. ఇదేనా కాంగ్రెస్ విధానం అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ధరణి రద్దు చేస్తా అని.. పీసీసీ చెప్తారు.. ఇక్కడేమో.. రద్దు చేయమని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్తారంటూ తీవ్రంగా మండిపడ్డారు. శ్రీధర్ బాబు మంచొడే కానీ సహవాస దోషం ఏమో? అని ఎద్దేవ చేశారు. శ్రీధర్ అన్న, భట్టి అన్న మంచోల్లు అంటూ మంత్రి మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆ పార్టీ నేతలు బయట అరాచకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల పార్టీ అధ్యక్షుడు రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్‌ను రైట్ టు ఇన్‌కమ్ యాక్ట్‌గా మార్చుకున్నారని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్, రంగారెడ్డి భూముల పైన వాళ్ళ పార్టీ అధ్యక్షుడు ఒక దఫ్తర్ నడుపుతున్నారని మంత్రి తీవ్రంగా ఆరోపణలు గుప్పించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక కేంద్రంపై మంత్రి కేటీఆర్ విరుచుపడ్డారు. దుమ్ము ధూళిలో ఉండాలని ఏ దేవుడు, భక్తులు కోరుకోరని తెలిపారు. గ్రేటర్ సిటీ ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు మొదలు పెట్టి అమలు చేస్తోందని అన్నారు. ఆర్మీ జోన్ ప్రాంతాల్లో ఫ్లైఓవర్ నిర్మాణం కోసం కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన స్పందించడం లేదని మండిపడ్డారు. జూబ్లీ బస్ స్టేషన్ నుంచి షామీర్ పెట్ వరకు స్కైవే కోసం రాష్ట్రం రెడి, కేంద్రం అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఆర్మీ జోన్ ఉన్న ప్రాంతాలు నైజాం భూములని తెలిపారు. కావాలంటే పంచాయితీ పెట్టొచ్చు కానీ జవానులను గౌరవించుకునే మర్యాద రాష్ట్ర ప్రభుత్వంకు ఉందని తెలిపారు. రిలీజియన్ అడ్డంకులు ఉన్న రోడ్ల నిర్మాణం కోసం కొత్త చట్టం ఆలోచనపై సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## పెద్ద ఎత్తున జన సమీకరణ..

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించాలన్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఇతర జిల్లాలకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఇన్‌చార్జులుగా నియమించనున్నట్టు కేటీఆర్ తెలిపారు. ఈనెల 13 నుంచి 17వరకు ఇన్‌చార్జులు వారికి కేటాయించిన నియోజకవర్గాల్లోనే ఉండి జనసమీకరణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టినందున అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కేటీఆర్ సూచించారు. సచివాలయం ప్రారంభోత్సవం, పరేడ్గ్రౌండ్ సభను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు తమిళనాడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రులు స్టాలిన్, హేమంత్ సోరెన్, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ తదితరనేతలు హాజరుకానున్నారు.

## సీఎంతో జగ్గారెడ్డి భేటీ..

(మొదటిపేజీ తరువాయి)

సీఎంని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరడంతో, సీఎం ఛాంబర్‌లోకి వెళ్లిన తరువాత జగ్గారెడ్డిని పిలిచారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులు, పథకాల కోసం సీఎంని కోరారు. సంగారెడ్డి వరకు మెట్రో రైలు వేయాలని కోరారు. దీంతో పాటు 500 మందికి దళితబంధు ఇవ్వాలని, మహబూబ్ సాగర్ అభివృద్ధకి, సంగారెడ్డి చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, సదాశివపేట, కొండాపూర్‌లో 5 వేల మందికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్‌కు వినతులతో కూడిన లేఖను సమర్పించారు. వినతి పత్రాలపై అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. అపాయింట్మెంట్ ఇస్తే ప్రగతిభవన్‌కు వస్తానని, నియోజకవర్గ సమస్యలపై కలుస్తా అని అన్నారు. ఈ కలయికపై కొంతమంది కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో కీలక వ్యాఖ్యలు చేశారు జగ్గారెడ్డి. కాంగ్రెస్ ఎంపీలు ప్రధానిని కలిస్తే తప్పులేదు కానీ.. నేను సీఎంని కలిస్తే తప్పా..? అంటూ ప్రశ్నించారు. ప్రధానిని డైరెక్ట్‌గా కలిసే వారు డైరెక్టుగా, చాటుగా కలిసేవారు చాటుగా కలుస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొన్న రెండు రోజులకే కోర్టు ముద్రవేశారని.. కొత్తగా వచ్చే బదనాం ఏముందని జగ్గారెడ్డి అన్నారు.

# కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్ర

## ఎన్నికైన శాసనసభ్యులు

వీపనగండ్ల, ఫిబ్రవరి 9, మనం న్యూస్: మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇది ఒకటి. 2007లో చేయబడిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రకారము ఈ నియోజకవర్గం 5 మండలాలు కలవు. పునర్విభజన ఫలితంగా ఇదివరకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో భాగంగా ఉన్న కొన్ని గ్రామాలు కూడా ఇప్పుడు ఈ నియోజకవర్గంలో కలిశాయి. 1952 నుండి ఇప్పటివరకు ఒక ఉప ఎన్నికతో సహా మొత్తం 14 సార్లు ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 8 సార్లు విజయం సాధించగా, 3 సార్లు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందినారు. తెలుగుదేశం పార్టీ, కమ్యూనిష్టు, తెరాస అభ్యర్థులు ఒక్కోసారి విజయం పొందినాయి. 1978-85 మధ్యన కొత్త వెంకటేశ్వర్లు వరసగా 3 సార్లు విజయం సాధించగా, ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాన్న జూపల్లి కృష్ణారావు వరసగా 4వ సారి విజయం సాధించారు.

– నియోజకవర్గం పరిధిలోని మండలాలు

కొల్లాపూర్, వీపనగండ్ల, పానగల్, పెద్దకొత్తపల్లి, కోడేరు

– నియోజకవర్గపు చరిత్ర..!!!

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. అప్పటి నుండి జరిగిన 15 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 8 సార్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులు 3 సార్లు విజయం సాధించగా, తెరాస 2 సార్లు, తెలుగుదేశం పార్టీ, సి.పి.ఐ., పార్టీలు ఒక్కొక్క సారి గెలుపొందినాయి. 1952లో జరిగిన మొదటి ఎన్నికలలో కమ్యూనిష్టుల మద్దతుతో పి.డి.ఎఫ్. అభ్యర్థి గెలువగా, 1957లో విజయం సాధించిన నర్సింగరావు మంత్రివర్గంలో స్థానం పొందినారు. 1962లో కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.రంగదాసు విజయం సాధించారు. 1967లో కూడా మళ్ళీ కాంగ్రెస్ టికెట్టు రంగదాసుకే లభించగా కాంగ్రెస్ పార్టీ వారే వ్యతిరేకించి ఇండిపెండెంట్ అభ్యర్థి నర్సింహారెడ్డిని గెలుపించుకున్నారు. 1972లో రంగదాసుకు టికెట్టు లభించకున్ననూ ఇండిపెండెంట్గా పోటీకి దిగి విజయం సాధించారు. 1978, 83, 85 లలో కొత్త వెంకటేశ్వరరావు వరసగా మూడు సార్లు గెలిచి హాట్రిక్ సాధించారు. 1989లో వెంకటేశ్వరరావు సోదరుడు కొత్త రామచంద్రారావు కాంగ్రెస్ తరపున గెలిచారు. 1994లో ఇద్దరు సోదరులు (కాంగ్రెస్, ఇండిపెండెంట్) పోటీపడడంతో తొలిసారిగా ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపొందినది. మధుసూధరావు బంధువు జూపల్లి కృష్ణారావు 1999లో కాంగ్రెస్ పార్టీ తరపున, 2004లో కాంగ్రెస్ రెబల్గా ఇండిపెండెంట్గా పోటీచేసి గెలిచినారు. అప్పటి నుంచి జూపల్లి వరస విజయాలు సాధించారు. తొలి 3 సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందగా తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి, శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి 2012 ఉపఎన్నికలలో తెరాస తరపున పోటీచేసి విజయం సాధించారు. 2014లో జూపల్లి తొలి మంత్రివర్గంలో స్థానం కూడా పొందారు. 2018లో మాత్రం జూపల్లి ఓడిపోయారు.

| సంవత్సరం | గెలుపొందిన సభ్యుడు | పార్టీ | ప్రత్యర్థి | ప్రత్యర్థి పార్టీ |
|---|---|---|---|---|
| 1952 | అనంత రామచంద్రారెడ్డి | పి.డి.ఎఫ్ | టి.శాంతాబాయి | కాంగ్రెస్ పార్టీ |
| 1957 | మందుగుల నర్సింగరావు | కాంగ్రెస్ పార్టీ | కె.గోపాలరావు | పి.డి.ఎఫ్ |
| 1962 | కె.రంగదాస్ | కాంగ్రెస్ పార్టీ | కె.గోపాలరావు | సి.పి.ఐ |
| 1967 | బి.నర్సింహారెడ్డి | స్వతంత్ర అభ్యర్థి | కె.రంగదాస్ | కాంగ్రెస్ పార్టీ |
| 1972 | కె.రంగదాస్ | స్వతంత్ర అభ్యర్థి | కొత్త వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ పార్టీ |
| 1978 | కొత్త వెంకటేశ్వరరావు | ఇందిరా కాంగ్రెస్ | కె.రంగదాస్ | జనతా పార్టీ |
| 1983 | కొత్త వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ పార్టీ | వి.కృష్ణారెడ్డి | తెలుగుదేశం పార్టీ |
| 1985 | కొత్త వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ పార్టీ | సురవరం సుధాకర్ రెడ్డి | సి.పి.ఐ |
| 1989 | కొత్త రామచంద్రరావు | కాంగ్రెస్ పార్టీ | సురవరం సుధాకర్ రెడ్డి | సి.పి.ఐ |
| 1994 | కె.మధుసూధన్ రావు | తెలుగుదేశం పార్టీ | కొత్త రామచంద్రరావు | కాంగ్రెస్ పార్టీ |
| 1999 | జూపల్లి కృష్ణారావు | కాంగ్రెస్ పార్టీ | కె.మధుసూదన్ రావు | తెలుగుదేశం పార్టీ |
| 2004 | జూపల్లి కృష్ణారావు | స్వతంత్ర అభ్యర్థి | కె.మధుసూదన్ రావు | తెలుగుదేశం పార్టీ |
| 2009 | జూపల్లి కృష్ణారావు | కాంగ్రెస్ పార్టీ | జగదీశ్వర్ రావు | తెలుగుదేశం పార్టీ |
| 2012 (ఉ) | జూపల్లి కృష్ణారావు | తెలంగాణ రాష్ట్ర సమితి | | |
| 2014 | జూపల్లి కృష్ణారావు | తెలంగాణ రాష్ట్ర సమితి | హర్షవర్ధన్ రెడ్డి | కాంగ్రెస్ పార్టీ |
| 2018 | హర్షవర్ధన్ రెడ్డి | కాంగ్రెస్ పార్టీ | జూపల్లి కృష్ణారావు | తెరాస |

– 1983 ఎన్నికలు...!!... 1983లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొత్త వెంకటేశ్వరరావు తన సమీప ప్రత్యర్థి అయిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వంగూరు కృష్ణారెడ్డిపై 12708 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందినారు. వెంకటేశ్వరరావుకు 39241 ఓట్లు రాగా, కృష్ణారెడ్డి 26533 ఓట్లు సాధించారు. రంగంలో ఉన్న జనతాపార్టీ అభ్యర్థికి 16600 ఓట్లు వచ్చాయి.

– 1999 ఎన్నికలు..!!,... 1999 శాసనసభ ఎన్నికలలో ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన కె.మధుసూధనరావుపై 5305 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందినారు. జూపల్లి కృష్ణారావుకు 54677 ఓట్లు రాగా, మధుసూధనరావు 49372 ఓట్లు పొందినారు. మొత్తం నలుగురు అభ్యర్థులు పోటీ చేయగా ప్రధాన పోటీ వీరిద్దరి మధ్యనే కొనసాగింది. బరిలో ఉన్న మరో ఇద్దరు అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

– 2004 ఎన్నికలు....!!!... 2004లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన జూపల్లి కృష్ణారావు తన సమీప ప్రత్యర్థి అయిన తెలుగుదేశం పార్టీకి చెందిన కటికనేని మధుసూదనరావుపై 2944 ఓట్ల మెజారిటీతో గెలుపొందినారు. కృష్ణారావుకు 49254 ఓట్లు రాగా, మధుసూదనరావుకు 46310 ఓట్లు లభించాయి. పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని తెలంగాణ రాష్ట్ర సమితికి కేటాయించగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణారావు రెబెల్ అభ్యర్థిగా పోటీలోకి దిగి విజయం సాధించారు.

– 2009 ఎన్నికలు...!!... 2009 శాసనసభ ఎన్నికలలో ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున సిటింగ్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు మళ్ళీ పోటీచేయగా, తెలుగుదేశం పార్టీ తరపున జగదీశ్వర్ రావు పోటీ పడ్డారు. భారతీయ జనతా పార్టీ తరపున వి.నరేందర్ రావు, ప్రజారాజ్యం పార్టీ మద్దతుతో మనపార్టీకి చెందిన కె.నర్సింహయ్య, లోక్‌సత్తా పార్టీ తరపున పి.విష్ణువర్ధన్ రెడ్డ్ పోటీచేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కృష్ణారావు తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సి.జగదీశ్వర్ రావుపై 1700కుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

– 2014 ఎన్నికలు..!!... 2014 ఎన్నికలలో ఇక్కడి నుంచి తెరాసకు చెందిన జూపల్లి కృష్ణారావు తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీకి చెందిన హర్షవర్ధన్ రెడ్డిపై 10498 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.

– 2018 ఎన్నికలు..!!!... 2018 ఎన్నికలలో తెరాస తరపున జూపల్లి కృష్ణారావు, భాజపా తరపున సుధాకర్ రావు, ప్రజాకూటమి తరపున కాంగ్రెస్ పార్టీకి చెందిన బీరం హర్షవర్ధన్ రెడ్డి పోటీచేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బీరం హర్షవర్ధన్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి, తెరాసకు చెందిన జూపల్లి కృష్ణారావు పై 12543 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు ఎవరిదో వేచి చూద్దాం..!!

## ముగిసిన శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

### వైభవంగా ఉత్సవమూర్తులకు పవళింపు సేవ



హుజూర్‌నగ ర్,ఫిబ్రవరి 9,మనం న్యూస్: ఈనెల 1నుండి వైభవంగా జరుగుతున్న ఫణిగిరి సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించ అద్దాల మండపంలోవేదపండితుల ఆధ్వర్యంలో పాటలు పాడుతూ పవళింపు సేవ కార్యక్రమం కన్నుల పండువగా అశేష భక్త నడుమ నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయంలో అన్నమాచార్య ప్రాజెక్టు టీటీడీ వారిచే నిర్వహించిన హరికథాగానం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆధ్వర్యంలో కళాకారులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు నర్సింహాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, కళాకారులు కంబాల శ్రీనివాస్, దామోదరచార్యులు, లక్ష్మీనారాయణ, ఇందిరా, సుజాత, ఆలయ అభివృద్ధికమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక పురోగతి, సాధికారతకు సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



భువనగిరి, ఫిబ్రవరి 9(మనం న్యూస్): మహిళల ఆర్థిక పురోగతి, సాధికారతకు సహాయం అందించాలని, జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహాయ పడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వి హబ్ ప్రతినిధి బృందాన్ని కోరారు. గురువారం కాన్ఫరెన్సు హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ హబ్ వి హబ్ సిఇఓ దీప్తి ఆధ్వర్యంలో నలుగురు సభ్యులు గల బృందం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. వి హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాలను దీప్తి కలెక్టర్‌కు వివరించారు. మహిళలు నిర్వహించే స్టార్టప్‌లకు అన్ని రకాలుగా అండగా నిలబడటం, భాగస్వామ్యం కావడం, మెంటార్‌గా మార్గ నిర్దేశం చేయడం, నిధులు సమకూర్చడం వంటి పనులతో మహిళా సాధికారతపై పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యాబోధనలో మార్పుతేవడానికి, ఒకేషనల్ కోర్సులలో స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాలకు సహకారం అందించాలని కోరుతూ అందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, సెక్టోరియల్ అధికారి ఆండాలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో) : వివిధ అనారోగ్య కారణాలతో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో చికిత్స అనంతరం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను గురువారం వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా చెక్కులను అందజేశారు.మొత్తం 62 మందికి గాను రూ.25.13 లక్షల విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు 4117 మంది లబ్ధిదారులకు గాను రూ.17.96కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ శ్వేత, వైస్ ఛైర్మన్ అఫ్జల్, ఆర్జేసీ కృష్ణ, వీరు నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్



మహబూబాబాద్, ఇనుగుర్తి, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి): 86-87 పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రం భవనా న్ని జిల్లా కలెక్టర్ శశాంక గురువారం ప్రారంభించి చిన్నారులకు అక్షరా భ్యాసం చేశారు.అనంతరం ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రాచీన ఆనవాళ్లతో చరిత్ర గల ఇనుగుర్తి దాతల సహకారంతో అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతున్న దన్నారు.అమ్మా నాన్న ఫౌండేషన్ అల్పాహారం అందించడం, వద్దిరాజు కుటుంబీకులు గ్రామాభివృద్ధి కి కృషి చేయడం, ఒరుగంటి నర్సయ్య కుమారులు, పూర్వ విద్యార్థుల దాతల సహకారంతో దినదినాభి వృద్ధిచెందుతున్న ఇనుగుర్తి ఐక్యతకు నిదర్శనమన్నారు. క్రీడలకు ఈప్రాంతం ఆసక్తి చూపుతున్నందున విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉత్తమ ఫలితాలతో అత్యున్నత స్థానం చేరుకోవాలన్నారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భావి భవిష్యత్తు కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు. గ్రామస్థులు సహకరించి పనులు వేగవంతం గా చేయించాలన్నారు.వేయింగ్ మిషన్ లు అందించిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎనిమియా లోపం లేకుండా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమాధికారి నర్మద, సి.డి.పి.ఓ. డెబోరా, వద్దిరాజు దేవేం దర్ , పింగళి రజిత, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపిటిసి రజని కుమార్, కిషన్, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరెడ్డి, సాంబయ్య, తహశీల్దార్ ఆబిద్ అలీ,ఎంపిడిఓ రవీందర్,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర వేడుకలు ముగింపు

**ఐదోవ రోజు చివరి ఘట్టంతో తరలించిన స్వామి మకర తోరణం**

**భద్రతల నడుమ కొనసాగుతున్న హుండీ లెక్కింపు ప్రక్రియ**

**విధులు నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు**

సూర్యాపేట ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి: పెద్ద గట్టు లింగమంతుల స్వామి జాతర గురువారం చివరి రోజు కావడంతో భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆఖరి రోజు మకర తోరణం పట్టణంలోని గొల్ల బజార్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, తరలించిన యాదవసోదరులు. పెద్దగట్టు వేడుకలు విజయవంతంగా ముగియడంతో అటు పోలీస్ యంత్రాంగం, అధికారులు, సిబ్బంది ఊపిరిపిల్చుకున్నారు. ముందస్తు ప్రణాళితో పోలీసుల ప్రతిష్టత్మకమైన బందో బస్తును ఏర్పాటు చేసి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వేడుకల ను ముగిసేలా చూడటంలో తమ వంతు పాత్రను పోషించారు.జాతర మొదటి నుండి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావుల సలహాలు సూచనలతో ప్రణాళికలను వేసుకుంటు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు మంత్రి, కలెక్టర్ తమ తోడ్పాటు అందించారు. ప్రశాంత వాతవరణంలో వేడుకలు ముగించిన వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి పోలీస్ యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.



కొనసాగుతున్న హుండీ లెక్కింపు

పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయ హుండీ లెక్కింపును గురువారం గుట్టపై ఆర్డీఓ రాజేంద్ర కుమార్, దేవాదయ శాఖ సహాయక కమీషనర్ మహేందర్‌కుమార్, చైర్మన్ కోడి సైదులు, స్థానిక కౌన్సిలర్ జాటోతు లక్ష్మీ, ఎమ్మార్వో చివ్వెంల, నాలుగోవార్డు మెంబర్ సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్ల సమక్షంలో భక్తుల కానుకల హుండీని లెక్కించడం కొనసాగుతుంది. ప్రస్తుత సమాచారం మేరకు రూ. 25 లక్షల, 71వేయి, 249 లు, బంగారం 550 గ్రాములు, మిశ్రమ వెండి 458 గ్రాములు, ఇంకా క్వాయిన్స్ లెక్కపెట్టాల్సి ఉందని దేవాదయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## భద్రాద్రి ఆడబిడ్డపై వివక్ష చూపిస్తున్న ప్రభుత్వం

**- రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన త్రిష**

**- రూ. 2 కోట్లు నగదు, ఇంటి స్థలం,**

**తండ్రికి ఉద్యోగం కల్పించాలని భద్రాద్రి వాసుల ఆకాంక్ష**



భద్రాచలం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన క్రికెట్ క్రీడాకారిణి గొంగిన త్రిష. అంతటి ఖ్యాతిని తీసుకువచ్చిన త్రిషకు తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులు తమ క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే నగదు, స్థలం తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన సందర్భాలు గతంలో అనేకం చూసాం. త్రిషకు మాత్రం అలాంటి గౌరవం దక్కలేదని జిల్లా వ్యాప్తంగా క్రికెట్ క్రీడాకారుల నుంచి వినిపిస్తున్న మాట. ఎందరో క్రీడాకారులను నగదు ప్రోత్సహంతో పాటు అనేక అవకాశాలు కల్పిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు. త్రిష విషయంలో మాత్రం అవేమి జరిగిన దాఖలాలు లేవు. కారణం త్రిష పుట్టి పెరిగింది భద్రాచలం . ఒక్కటే త్రిష కు తెలంగాణ ప్రభుత్వం నుంచి దక్కాల్సిన గౌరవం దక్కలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ కు మొదటి నుంచి భద్రాచలంపై వివక్ష చూపిస్తూనే ఉన్నారు . ఎంతలా అంటే దేశం కోసం అహర్నిశలు కఠోర శ్రమలను సైతం భరిస్తూ, శిక్షణ పొంది జాతీయస్థాయిలో క్రికెట్ క్రీడలో అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారిని త్రిష విషయంలో కూడా అదే జరిగింది. ఇదే వేరే ప్రాంతానికి చెందిన అమ్మాయి అయితే ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులు తో సహా మొత్తం నగరంలో కాలు పెట్టగానే భారీ ఊరేగింపులు, పూల జల్లులు ,భారీ ఎత్తున నగదు,పుష్కారాలు అందించే ప్రభుత్వం. భద్రాచలం పట్టణానికి చెందిన ఆడబిడ్డ అవడం వలనే త్రిషకు ప్రభుత్వం నుంచి దక్కాల్సిన ప్రభుత్వ గౌరవ మర్యాదలు దక్కలేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తర్వాత మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కూడా తన కార్యాలయంలో పుష్పగుచ్చం ,శాలువా తో మాత్రమే సత్కరించారు. ఈ రెండు సంఘటనలు బట్టి తెలుస్తుంది భద్రాచలం ఆడబిడ్డకు ఎలాంటి గౌరవం దక్కిందో. త్రిష సాధించి విజయాన్ని గుర్తు చేసుకుంటూ, రాబోయే కాలంలో దేశానికి మరిన్ని విజయాలు సాధించడంలో కీలక భూమిక పోషిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి క్రీడాకారిని త్రిషకు తెలంగాణ ప్రభుత్వం రెండు కోట్ల నగదు, ఇంటి స్థలం ,తండ్రికి ఉద్యోగం అవకాశాలు కల్పించి గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి**

**ఈనెల 9నుండి మే 8వరకు గ్రూప్స్ కొరకు ఉచిత శిక్షణా**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి, ఫిబ్రవరి 9(మనం ప్రతినిధి): జిల్లాలోని నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు ప్రద్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ విద్యార్థులకు సూచించారు. పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రూప్-2,3,4సర్వీస్ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా శిబిరాన్ని,డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు గ్రూప్స్ క్రింద ఉన్నఖాళీల నియామకాలను నోటిఫికేషన్ విడుదల చేసిందని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు వీలుగా మన జిల్లాలో నిరుద్యోగ యువతకు ఈనెల 9నుండి మే 8వరకు గ్రూప్స్ కొరకు నాణ్యమైన శిక్షణను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభించామని, ఇప్పటి వరకు 69మంది విద్యార్థులు ఉన్నారని, మరో 31మ ందికి సైతం అవకాశాలు ఉన్నాయని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రాలలో అందించే స్థాయిలో నాణ్యమైన శిక్షణను జిల్లాలో అర్హులైన పేదలకు ఉచితంగా కల్పిస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు చదవడం, రాయడం, పేపర్ ప్రజెంటేషన్‌పై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉంటూ, అపోహలు, అనుమానాలు వదిలి మంచి దీక్షతో పరీక్షలకుసిద్ధం కావాలని, తాను 35రోజుల పాటు శ్రమి ంచి గ్రూప్స్‌లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. పక్కా ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధమైతే 4నుంచి 5ఉద్యోగాలు సిధించే అవకాశాలున్నాయని, పోటీ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా రాణిస్తున్నారని, సమయ పాలనపై సైతం విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరీక్షలలో ప్రతి ప్రశ్నను తప్పనిసరిగా జవాబు రాసేందుకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, ఒకే చోట సమయం వృధా చేయకుండా, సదరు నైపుణ్యాలను యువత పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, కెప్టెన్ ఆర్ సంజీవ్,బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్‌సి అభివృద్ధిశాఖ అధికారి నాగలేశ్వర్, కోచింగ్ శిక్షకులు సదానందం, కళాశాల ఉపాధ్యాయులు., విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి మేలు చేసే చిరుధాన్యం పంటలు పండించాలి

### కరీంనగర్ కలెక్టర్ కర్ణన్




కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): ఆరోగ్యానికి మేలు చేసే చిరుధాన్యాలను రైతులు పండించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏర్పాటు చేసిన సాంకేతిక, యంత్ర ప్రదర్శన మేళాలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎటువంటి వ్యాధులు దరిచేరవన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండడం మాత్రమే కాకుండా, భవిష్యత్తును కూడా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేలా చిరుదాన్యాల పంటను పండించడంతో పాటు ఒకపూట ఆహారంగా తీసుకోవడాన్ని ప్రారంభించాలని సూచించారు. ఒకప్పుడు పండుగలకు మాత్రమే వరి అన్నాన్ని వండుకుని, మిగిలిన రోజులు చిరుధాన్యాలతో కడుపునింపుకున్నవారు ఇప్పుడు ఎంతో ఆరోగ్యంగా, వృద్ధాప్యంలో ఒకరిమీద ఆదారపడకుండా జీవిస్తున్నారన్నారు. అంతటి ఆరోగ్యవంతమైన చిరుధాన్యాలను మనకోసం మనం మాత్రమే కాకుండా, మన కుటుంబం, రేపటి భవితకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేలా సాగు చేసుకోవాలని, జిల్లాయంత్రాంగం తరపున సాగుకు పూర్తి సహాకారాన్ని అందిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వెయ్యి నుండి 1500 మందికి దళితబంధు పథకం ద్వారా వ్యవసాయ రంగానికి అధిక ప్రాదాన్యత ఇచ్చేలా 80 శాతం వ్యవసాయ, అనుబంధ రంగాలకు మాత్రమే కేటాయించి ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. రైతులకు అండగా జిల్లా యంత్రాంగం ఉంటుందని, ధరణి సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చివరగా జడ్పి సిఈఓ ఐఎఎస్‌గా కన్ఫామ్ అయిన సందర్భంగా కళాశాల బృందం ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మండల సహాయ సంచాలకులు జి. శ్రీనివాస్, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ పి. రాజయ్య, అనంత్ కుమార్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు, నాబార్డ్ ఏజీఎం, వ్యవసాయ పరిశోధన అధికారులు, తహసీల్దార్ లక్ష్మీ నరసింహ రావు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారులకు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### సమాచార శాఖ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్



మహబూబాబాద్, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి): కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమాచార హక్కు చట్టం ప్రకారం నమోదైన పలు కేసులకు సంబంధించిన ధరఖాస్తులను పరిశీలిస్తూ శాఖల వారీగా సంబంధిత అధికారులను సమాచారహక్కు చట్టం ప్రకారం సమాచారం అందించడానికు విధులు సవ్యంగా నిర్వర్తించాలని గురువారం నాడు రాష్ట్ర సమాచార కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ ఆదేశాలను తూచాతప్పకుండా పాటించి దరఖాస్తు దారులకు ఖచ్చితంగా సమాచారం అందించాలని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రతి ఒక్క అధికారి భాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఏ సమస్యకైనా సమాచారాన్ని చట్టం ప్రకారం ఇవ్వకపోయినట్లయితే వ్రాత పూర్వకంగా ఏ రూల్ ప్రకారం ఇవ్వాలేదనేది తెలుపాలని అన్నారు. సమాచార శాఖ ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే దానికి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క ఉద్యోగి సేవాభావం,భాధ్యతాయుతంగానిబద్ధతతో,అంకిత భావంతో పని చేసి ప్రజలకు సాధ్యమైనంత సమాచారాన్ని ఇవ్వగలగాలన్నదే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న చల్ల



మహాముత్తారం, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): మహాముత్తారం మండల కేంద్రంలోని బోర్లగూడెం గ్రామంలో అత్యంత అంగరంగ వైభవంగా, ప్రతిష్టత్మాకంగా కొలుచుకునే సమ్మక్క -సారాలమ్మా జాతరలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సమ్మక్క సారాలమ్మా జాతరకు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు అనంతరం అమ్మ వారి సన్నిధిలో నమస్కరించి ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, సుబిక్షంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి కోరుకున్నారు వారి వెంట బోర్లగూడెం సర్పంచ్ గంట వనజ, పిఏసిఎస్ డైరెక్టర్ సుజాత, ఆలయ చైర్మన్ మల్లేష్, వైస్ చైర్మన్ రాజు, చంద్రయ్య, మాజీ సర్పంచ్ బైరి కొమ్మయ్య,ఇబ్రహీంపల్లి సర్పంచ్ డబ్బేట సరోజన -రాజేష్, గోగుల రాజేష్, కాటారం గ్రామ కమిటీ అధ్యక్షులు కొండా రాము తదితరులు ఉన్నారు.

## చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 9, మనం న్యూస్ :మండల కేంద్రంలో దొమ్మటి కొమరమ్మ గురువారం ఉదయం చనిపోయిన విషయము తెలిసిన వెంటనే స్థానిక ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వార్డు సభ్యులు శ్రీనివాస్, సాంబయ్య, సదయ్య, భద్రయ్య సారయ్య రాజయ్య, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు

## బండ ప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ వైస్ చైర్ పర్సన్



బచ్చన్నపేట, ఫిబ్రవరి 9, మనం న్యూస్: గురువారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ డిప్యూటీ చైర్మన్ గా ప్రకటించగా జనగామ జిల్లా జెడ్పి వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ ప్రకాష్ ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా ప్రకటించినందుకు ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, సహచర ఎమ్మెల్సీలకు తెలంగాణ ముదిరాజు సంఘం తరుపున కతజ్ఞతలు తెలిపారు.

## లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వారికి జరిమానా

- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష



మట్టెవాడ, ఫిబ్రవరి 9, మనం న్యూస్ : వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండాలి వాహనం నడిపి పట్టుబడ్డ 19 మంది వాహన దారులకు కోర్టులో గుర్రపు వీర స్వామి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వరంగల్ 22,500/- రూపాయలు జారిమాన విధించినారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి నల్లగట్ల వినోద్ నారిమెట్ల నవీన్ 2 రోజులు జైలు శిక్ష విధించి, మహబూబాబాద్ సబ్ జైల్ కు పంపగా మరో 17 మందికి 30,000/- రూపాయలు జారిమాన విధించారని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ జి బాబులాల్ తెలిపారు.

## మున్నూరు కాపుల సంక్షేమానికై ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- అసెంబ్లీలో శ్రీధర్ బాబు డిమాండ్

కాటారం, ఫిబ్రవరి 9, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం అసెంబ్లీలో జరిగిన చర్చలో డిమాండ్ చేశారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మున్నూరు కాపు సంఘం భవనం నిర్మించడానికి స్థలం ఏర్పాటు చేసి నిధులు కేటాయించి వెంటనే భవనం నిర్మించాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక గ్రాంట్ కేటాయించి వారిని ఆదుకోవాలని శ్రీధర్ బాబు కోరారు. మున్నూరు కాపు కులస్తుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కారం చేయాలని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మున్నూరు కాపు కులస్తుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, ప్రత్యేక కార్పొరేషన్, భవనం నిర్మాణానికి స్థలము, నిధులు కేటాయించాలని కోరడం పట్ల మున్నూరు కాపు సంఘం హర్షం వ్యక్తం చేసింది. కాటారం మండల మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు,మున్నూరు కాపు సంఘం సీనియర్ జిల్లా నాయకులు కొట్టె శ్రీశైలం, మున్నూరు కాపు సంఘం నాయకులు కొట్టే శ్రీహరి, కొట్టే ప్రభాకర్, చీమల సందీప్, పసుల మొగిలి, చీమల వెంకట స్వామి ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు కులస్తుల గురించి అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షించారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్,ఫిబ్రవరి9,మనంన్యూస్: అందత్వ నిర్మూలన కోసమే ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ వేముల వరలక్ష్మీనాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని 7వ వార్డు పరిధిలో వాసవికన్యకాపరమేశ్వరి భవన్‌లో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరాన్ని వార్డుకౌన్సిలర్ వేముల వరలక్ష్మీనాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు కంటివైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని, 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకుని వారికి అవసరమగు శస్త్రచికిత్సలు నిర్వహించి కళ్ళాద్దాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకన్న, సులువ చంద్రశేఖర్, బాలరాజ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గొల్ల, కురుమ జీవితాల్లో వెలుగులు

- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే చల్లా



వరంగల్, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి : దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో గొర్రె పిల్లల పంపిణీ పథకం అమలవుతున్నదని పరకాల శాసన సభ్యులు చల్లాధర్మారెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో గొర్రెల యూనిట్ అంశం పై మాట్లాడారు ఎలమందల ముఖాల్లో చిరునవ్వులు విరజిమ్ముతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం మొదటి విడుతలో పంపిణీ చేసిన గొర్రెల ఉత్పత్తి పెరిగి ఆర్థికంగా బలోపేతం అవుతుండటంతో లబ్ధిదారుల కుటుంబాల్లో వెలుగు లు నిండుతున్నాయన్నారు. గ్రామాలల్లో వెళ్ళితే రహదారి గుండా వెళ్లే గొర్రెల మందలను దాటాలంటే కనీసం 20 నిమిషాలు సమయం పడుతుందన్నారు. గొర్రె కాపరులను పలకరిస్తే గతంలో తమ కుల వత్తులను ఎవ్వరు పట్టించుకునే వారు లేరని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ కషితో తమ జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. అదే విధంగా రెండో విడతలో ఉన్న లబ్ధి దారులకు కూడా త్వరగా గొర్రె పిల్లలను అంద చేయాలని అసెంబ్లీ సభాముఖంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఎమ్మెల్యే కోరారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు కింద
## భూమిని కోల్పోయిన రైతులకు కాన్సెంట్ అవార్డు ఇవ్వాలి

- మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

భూపాల్ పల్లి, ఫిబ్రవరి 9, మనం ప్రతినిది: గోదావరి నదిపై నిర్మించిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన రైతులకు ఇన్సిడెంట్ అవార్డు ఇవ్వాలని మంత్రి శాసనసభ్యులు శ్రీధర్ బాబు గురువారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. భూమిని తీసుకొని ఏళ్ళు గడుస్తున్న ఇంతవరకు వారికి పరిహారం ఇవ్వ లేదని వెంటనే పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనేకమంది భూములు కోల్పోవడం జరిగిందని, వారికి ఇప్పటివరకు నష్టపరిహారం రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు బ్యారేజ్ లకు సంబంధించి నీరు వస్తున్న సందర్భంలో బ్యాక్ వాటర్ వలన అనేక భూములు మునిగిపోతున్నాయని ,వాటి అన్నింటిని తీసుకోవాలని వాటికి నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. మంథని, కాటారం, మహాదేవ్ పూర్ మండలంలోనీ అనేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. ముంపునకు గురవుతున్నా గ్రామాలకు సంబంధించిన రైతు సోదరుల భూములు తీసుకొని జనరల్ అవార్డు కాకుండా కన్సెంట్ అవార్డు సంబంధించి ఆ భూములను తీసుకొని వారికి న్యాయం చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కోరారు.

**మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి శాసనసభ్యులు దుర్వేని శ్రీధర్ బాబు గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర రాజధానిలో వారికి భూమి కేటాయించి కాపు భవనాన్ని నిర్మాణం కోసం నిధులు కేటాయిన్ ఇచ్చావలసిందిగా ఆయన కోరారు. ఎంతోమంది కాపు విద్యార్థులు చదువుకునే విధంగా తగు విధమైన ఏర్పాటు చేయవలసిందిగా ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని గుర్తు చేశారు.

**మున్నూరు కాపు కులస్తుల హర్షం**

మున్నూరు కాపుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని శ్రీధర్ బాబు కోరడం పట్ల మున్నూరు కాపు కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్నూరు కాపు కులస్తుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించిన శ్రీధర్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంతవరకు మున్నూరు కాపు కులస్తుల సమస్యలపై అసెంబ్లీ చర్చించిన వారు లేరని మున్నూరు కాపు కుల సమస్యలపై చర్చించిన శ్రీధర్ బాబుకు మున్నూరు కాపు కులస్తులైన చీమల రాజు పసుల రాజమౌళి, కొట్టే శ్రీహరి, చీమల సందీప్, కొట్టే శ్రీశైలం , కొట్టు ప్రభాకర్,బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చేశారు.

## శివునిపల్లి ఊరకుంటలో ఉన్న చెడు వ్యర్థాలను తొలగించాలి

- చనిపోయిన చేపలకు నష్టపరిహారం కట్టించి మత్స్యకారులను ఆదుకోవాలి
- మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రమేష్



స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్ : ఘన్పూర్ మండలం శివునిపల్లి గ్రామం పక్కనే ఉన్న ఊరకుంటలో చెడు వ్యర్థాలు పోయడం వల్ల నీరు కలుషితమై చేపలు చనిపోవడం తెలుసుకొని గురువారం మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ ఊరకుంటను సందర్శించి మాట్లాడడం జరిగింది గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ లో పోయవలసిన చెడు వ్యర్థాలను ఊరకుంటలో పోయడం వలన నీరు కలుస్తామయి సుమారుగా 3 క్వింటన్ల చేపలు చనిపోవడం జరిగిందని అన్నారు ఎంపీడీఓ స్పందించి చెడు వ్యర్థాలను తొలగించాలని కోరారు చనిపోయిన చేపలకు నష్టపరిహారం కంటించాలని డిమాండ్ చేశారు పంచాయతీ ఈఓ చిరంజీవి తో ఫోన్లో మాట్లాడి వ్యర్థాలను వెంటనే తొలగించి చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చొప్పరి బిక్షపతి, శివునిపల్లి సొసైటీ మాజీ కార్యదర్శి చిక్కుడు రమేష్, సొసైటీ సభ్యులు కొండ వేణు, కుంభం ఉపేందర్, చెన్నూరు వేణు, గుండ్లపల్లి రాజు, పరిష, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి క్రీడలకు సాంకేతిక నిపుణుడిగా గంగిశెట్టి మనోజ్ కుమార్



జనగామ, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి: ఫిబ్రవరి తొమ్మిది నుండి 12 వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జాతీయ స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, సిద్ధంకి, మండలము, జిల్లా జనగామ కు చెందిన, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గంగిశెట్టి మనోజ్ కుమార్, సాంకేతిక నిపుణుడిగా ఎన్నికైనట్లు జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మనోజ్ కుమార్ ఎన్నిక పట్ల అసోసియేషన్ సభ్యులు అశోక్, చందు, రాజు, ప్రవీణ్, కిరణ్, సుధ, తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గౌర్ సింగ్ అభినందనలు తెలియజేశారు. మనోజ్ కుమార్ మాట్లాడుతూ తన ఎన్నిక పట్ల సంతోషాన్ని తెలియజేశారు. తెలంగాణ అత్లేటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్టాండ్లీ జోన్స్, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులకు కతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా గోస బీజేపీ భరోసా బహిరంగ సభను విజయవంతం చేయాలి

- బేజాడి బీరప్ప



బచ్చన్నపేట, ఫిబ్రవరి 9, మనం న్యూస్: నేడు మండలంలోని పోచన్నపేట గ్రామంలో జరుగు ప్రజా గోస బీజేపీ భరోసా బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్నర్స్ మీటింగ్ బచ్చన్నపేట మండల ఇంచార్జి, జనగామ జిల్లా బీజెపి ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప కోరారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ నేటి శుక్రవారం నుండి ఈ నెల 25 వ తేదీ వరకు ప్రజా గోస బీజెపి భరోసా బహిరంగ సభలు రాష్ట్రం లోని అన్ని నియోజక వర్గాలలో జరుగుతాయన్నారు. 11 వేల శక్తి కేంద్రాలు 11 వేల బహిరంగ సభలుగా ఉదయం 8 గంటలనుండి ఉదయం 10 గంటల వరకు జరుగుతాయన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అవినీతి కుటుంబ అహంకార కెసిఆర్ పాలన అంతం కోసం సభా విశేషాలన్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హాజరవుతారన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ, జడ్పీటీసి

రాయపర్తి, ఫిబ్రవరి 9, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరం పడే వారికి కళ్ళ అద్దాలు, మందులు పంపిణీ చేసే కంటి వెలుగు కార్యక్రమంను గురువారం స్థానిక సర్పంచ్ చిన్నల తార్‌శ్రీ రాజబాబు ప్రారంభించారు. కార్యక్రమానికి రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడ్డి, రాయపర్తి మండల జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్, స్థానిక ఎంపీటీసి బండి అనూష రాజబాబు ముఖ్య అతిథిలుగా వచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు, పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, వెంకట చారీ, ఎండి అంజాద్, గారే కిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా శిక్షణ





భువనగిరి, ఫిబ్రవరి 9, (మనం న్యూస్)( స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ రవిశంకర్ ఆశీస్సులతో వంద మంది విద్యార్థులకు ఏకగ్రత పెంచుకోవడానికి, వత్తిడి లేకుండా విద్యను అభ్యసించడానికి 3రోజుల పాటు ధాన్యం, యోగా కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి గుండా శ్రవణ్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న ప్రక్రియలను నిత్యం సాధన చేయడం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు రఘువన్, ఉప్పల రవి, చింత అనీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి నిధులు చింత బాలయ్య, గుండా వెంకటయ్య, చెన్న స్వాతి మహేష్, గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## జానపద కళాకారునికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నేత నారాయణరెడ్డి



కాటారం, ఫిబ్రవరి 9, మనం న్యూస్: కాటారంలోని తమ స్వగృహంలో గురువారం అడవి శ్రీరాంపూర్ గ్రామ మాజీ సర్పంచి దుబాసి శ్రీనివాస్ వచ్చే వారంలో తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలో ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల యక్షగాన కథ కార్యక్రమానికి వెళ్తున్న దుబాసి శ్రీనివాస్ కు ఖర్చుల నిమిత్తం బిఆర్ఎస్ రాష్ట్ర నేత,సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. అమెరికాలో జరిగే తన మహాసభల్లో పాల్గొనడానికి వెళుతున్న తనకు ఆర్థిక సాయం అందించిన నాయకులు చల్ల నారాయణరెడ్డికి కళాకారుడు దుబాసి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి

- బీఎస్పీ నాయకుల డిమాండ్

కాటారం, ఫిబ్రవరి 9, మనం న్యూస్: సామాన్యుల భూములను కబ్జా చేస్తున్న కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి నాయకుల నుంచి బలహీన వర్గాలకు రక్షణ కల్పించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే కాటారం పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను గుర్తించి మళ్లీ సర్వే చేయాలని,కాటారం మండల కేంద్రం దినదినం అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని,ఈ భూముల ధరలకు రెక్కలు రావడంతో ఇక్కడి ప్రభుత్వ,సామాన్యుల భూములను అధికార నాయకులు కబ్జాలు చేస్తున్నారని బిఎస్ నాయకులు పేర్కొన్నారు. కబ్జాలను నియంత్రించాల్సిన అవసరం జిల్లా యంత్రాంగానికి ఉందని,దళితుల పైన ఆదివాసుల పైన జరుగుతున్న దాడుల విషయంలో ఇక్కడి పోలీసు యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యకరంగా ఉందన్నారు.ప్రజల పక్షాన నిలబడే నాయకులు, కంచే చేను మేస్తుందన్నట్టు కనుచూపుమేర కనబడే భూములను కబ్జా చేయడానికి పూనుకోవడం ప్రజాస్వామ్యానికి పెద్ద వివాదం అని అన్నారు. ప్రజలకు రక్షణని ఇస్తారని, ప్రజలకు న్యాయం చేస్తారని ఓట్లు వేసి ఎన్నుకుంటే ఈ ప్రాంతా నాయకులు కోట్లు గడించాలని సామాన్యుల, ప్రభుత్వ భూములను యదేచ్చగా కబ్జా చేయడానికి ఇక్కడ యంత్రం సహకరిస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజా సేవకులుగా ఉన్నటువంటి రెవిన్యూ,పోలీస్ శాఖ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు భరోసా ఇవ్వాలని బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి నిశాని రామచంద్రం అన్నారు. బహుజన సమాజ్ పార్టీ నాయకుల కుటుంబాలపైన దాడులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో డిఎస్పి నాయకులు పొట్ట సదన్, బొడ్డు రాజబాపు, కందుగుల రాజయ్య పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి ఎంపీడీవో



మహదేవపూర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: అన్నారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిడిఓ శంకర్ హాజరై సందర్శించినారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 18 సంవత్సరాలు ఆ పైబడి ఉన్నవారు కంటి వెలుగు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకుని కంటి అద్దాలు తీసుకోగలరని అన్నారు గ్రామంలోని ప్రజలంతా కంటి పరీక్షలకు వచ్చేందుకు వైద్య సిబ్బందితో కలిసి కంటి వెలుగు మోటివేషన్ ప్రచార కార్యక్రమం చేయాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం సిహెచ్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత హెల్త్ సూపర్వైజర్ సమ్ము పంచాయతీ కార్యదర్శి మంజూరు. ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

- కాటారం పిఏ సియస్ చేర్మేన్ చల్ల



మహదేవపూర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: మండలంలో బేగ్లూర్ గ్రామానికి చెందిన కాళేశ్వరం హరిత హోటల్ లో డైరెక్టర్ జక్కం సురేష్ నానమ్మ జక్కం రుక్కమ్మ ఇటీవలే మరణించగా గురువారం రోజున ఆమె దశదినకర్మ సందర్భముగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాటారం మండల సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణరెడ్డి. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎంపీపీ రాణి బాయి.మాజీ సర్పంచ్ ఆకుల రాజయ్య .కాటారం సింగిల్ విండో వైస్ చైర్మన్ దెబ్బేట స్వామి బిఆర్ ఎస్ మండల నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గ ఏఐబీఎస్ఎస్ ఉపాధ్యక్షుడిగా రమావత్ మంగ్తానాయక్

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): నల్లగొండలో ఇస్లావత్ రామచంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశంలో ఏఐబిఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రమావత్ మంగ్తానాయక్, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా సపావత్ చంద్రమౌలిలను ఎన్నుకున్నారు. నియమితులైన ఇరువురికి నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు బిక్షునాయక్, నందికొండ పట్టణ అధ్యక్షులు మోహన్‌నాయక్ గురువారం నియామక పత్రం అందజేశారు. చంద్రమౌలినాయక్ మరియు నందికొండ మున్సిపాలిటీలో ఒకటవ వార్డు కౌన్సిలర్ రమావత్ మంగ్తానాయక్‌ల ఎన్నిక పట్ల గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అనంత పద్మనాభ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలి

**● అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: వికారాబాద్ నియోజక వర్గానికి నార్సింగ్ కళాశాలలు కేటాయించాలని అదేవిధంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని కోరారు, గురువారం నాడు అసెంబ్లీలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనందం మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంతాన్ని టూరిజం పరంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్టేడియం తో పాటు మర్పల్లి లో మినీ స్టేడియం నిర్మించాలని కోరారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఇందుకోసం మోమిన్ పెట్, బంటారం మధ్యలో 33 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు, ధారూర్ మండల కేంద్రంలో డివైడర్ ఏర్పాటుతోపాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అలాగే బార్వాద్, మాల సోమవారం మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేయాలని మోమిన్ పేట్ టేకులపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, మర్పల్లి మండల కేంద్రంలో సైతం డివైడర్ తో పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని గోధుమ గూడ, నాగారం, మైలార్ దేవరంపల్లి, మధ్య డబ్బులు రోడ్డు వేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలో హర్షం వ్యక్తం చేస్తున్నానని పేర్కొని చివరిగా తనదైన శైలిలో సూక్తి చెప్పి తన ప్రసంగాన్ని ముగించారు.



## ఈ పంచాయతీ ఆపరేటర్ల సంఘం నూతన క్యాలండర్ ఆవిష్కరణ



కోడంగల్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రోజు జిల్లా ఈ పంచాయతీ ఆపరేటర్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డివిజన్ పంచాయతీ అధికారి శంకర్ నాయక్, ఎంపీడీవో పాండునాయక్,ఈ పంచాయతీ ఆపరేటర్లు రఘుపతి,సతీష్,హన్మయ్య, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ పట్టణ అధ్యక్షుడిని పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు



తాండూర్ టౌన్, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అని తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పి, వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి మేమంతా మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. రమేష్ మహారాజ్ తో కలిసి ప్రభాకర్ గౌడ్ ను పరామర్శించిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పెద్దేముల్ జడ్పిటిసి ధారాసింగ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తమ్ చంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హలీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## పాఠశాల సమస్యలను పరిష్కరించండి



కోడంగల్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని నూతన దుద్యాల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఎంపిపియస్ పాఠశాల మరియు, జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఉన్న సమస్యలను తొలగించాలని ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు గురువారం రోజు స్థానిక సర్పంచ్ ఖాజా ను కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో తాగునీటి సమస్య తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వేసవి కాలం సమీపిస్తుండడంతో విద్యార్థులకుతాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. పాఠశాల ప్రహరీ లో ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగను తొలగించాలని సూచించారు. దీనిపై సర్పంచ్ ఖాజా మాట్లాడుతూ, సంబంధిత ఏఈ లతో మాట్లాడి మూడురోజుల్లో సమస్యలను పరిష్కస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నెహ్రూ చవాన్, చందర్, సిఆర్ పి శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ అధికారులు

కోడంగల్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని దూద్యాల మండలం పోలేపల్లి గ్రామంలో మినీ మేడారం తరహాలో జరిగే నాలుగు రోజుల జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రం తో పాటు,పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, తహసీల్దార్ షర్మిల, ఈఓఆర్ డి పాండునాయక్,లన ఆలయ కమిటీ చైర్మన్ ముచ్చటి వెంకటేష్, ఆలయ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఉండాలి

**● బాల్య వివాహాలు చేయకూడదు**

**● సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**● మీ రక్షనే మా కర్తవ్యం**

**● డీఎస్పీ సత్యనారాయణ**

వికారాబాద్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: ప్రశాంతవంతమైన వాతావరణంలో గ్రామ ప్రజలు జీవించాలని చిన్న చిన్న విషయాలపై గొడవలు పడకూడదని సమస్యలను సామరస్యంగా పరిష్కరించు కోవాలనీ వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ అన్నారు. ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ ఆదేశాలతో ధారూర్ సీఐ అప్పయ్య ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కళాజాత బృందం పాటలతో అందరినీ ఆకర్షించుకున్నారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సందర్భంగా వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెండ్లి లు చేయాలని చిన్నతనంలో పెండ్లి లు చేయడం చట్టరీత్యా నేరం అని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజల రక్షణ మా కర్తవ్యం అని అన్నారు.విద్యార్థులు చిన్న నాటి నుండే లక్ష్యాలను ఏంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరదని రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా మి కుట్టుంబాని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధారూర్ సీఐ అప్పయ్య, ధారూర్ ఎస్ఐ నరేందర్, గ్రామ సర్పంచ్ చంద్రకళ గ్రామ ఊపా సర్పంచ్ భారతి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పీఆర్టియూ సంఘం 52వ ఆవిర్భావ దినోత్సవం



బషీరాబాద్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: తాండూర్ అంబేద్కర్ చౌక్ నందు గురువారం రోజు పిఆర్టియు, టిఎస్ తాండూర్ నియోజక వర్గ స్థాయిలో ఘనంగా పిఆర్టియు, టిఎస్ సంఘం 52వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది, జిల్లా గౌరవాధ్యక్షులు దర్మీది వెంకట్రామ్ రెడ్డి పిఆర్టియు టీఎస్ పతాకావిష్కరణ గావించనైనది, ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ బషీరాబాద్ మండల శాఖ తరపున కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది. అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను శాలువా పుల్వామాలతో జిల్లా శాఖ సన్మానించినైనది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి ఉపాధ్యాయులు రవికాంత్ మహేష్ రాములు చంద్రశేఖర్ రెడ్డి బిక్షపతి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో భాషా పండితుల నిరసన

**● 9వ రోజుకు చేరిన భాషా పండితుల సహాయ నిరాకరణ ఉద్యమం**

**● దశాబ్దాల భాషా పండితుల ఆకాంక్ష నెరవేరేది ఎన్నడు!**

**● సహాయ నిరాకరణ ఉద్యమంలో భాషా పండితులు**




కోటపల్లి, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని భాషా పండితులు గత తొమ్మిది రోజులుగా 9,10 తరగతుల బోధనలను నిలిపివేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పండిత జేఏసీ పిలుపు మేరకు 6,7,8 తరగతులను కూడా నల్లబ్యాడ్జీలు ధరించి బోధన చేస్తున్నారు. కోటపల్లి మండలంలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ బోధించే భాషా పండితులు ఎజాస్ అహ్మద్ మరియు కవిత నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భాషేతర ఉపాధ్యాయులకు ప్రభుత్వం పదోన్నతులు కల్పిస్తున్నదని, కానీ భాషా పండితులను పట్టించుకోవడం లేదని,ఇలా దశాబ్దాలుగా భాషా పండితులకు అన్యాయం జరిగిందని, పరీక్షల సమయంలో విద్యార్థులకు నష్టం కలగకుండా, ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్య మంత్రి గారి హామీకి గౌరవమిస్తూ, భాషా పండితులకు కూడా ఈ షెడ్యూల్లోనే పదోన్నతులు కల్పించాలని తెలియజేశారు. జిల్లాలో దాదాపు గా అన్నీ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతుల బోధనలను తమ జాబు చార్ట్ ప్రకారం నిలిపివేశామని, ప్రభుత్వం చొరవ తీసుకొని పండితులు మరియు పి ఈ టి.ల పోస్టు లను అప్ గ్రేడ్ చేస్తూ, కోర్టు తుది తీర్పు కు లోబడి, జీవో 110 ను అమలు చేస్తూ, పదోన్నతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు. కోటపల్లీ మండలంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న భాషా పండితులు మల్లికార్జున్, గౌసొద్దిన్, శ్రీనివాస్, ఫారూఖ్, విజయ, రవి కుమార్ తదితరులు కూడా తమ తమ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొన్నారు.

## లైన్‌మెన్‌ను మార్చండి మహాప్రభో అని మొరపెట్టుకుంటున్న ప్రజలు

**● ప్రమాదం జరిగితే విద్యార్థుల పరిస్థితి ఏమిటి....!**

**● అధికారులు హెచ్చరించిన పనితీరు మారని వైనం.....!**

**● ప్రజలకు అందుబాటులో ఉండని లైన్మెన్.**

**● పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం శూన్యం.!**



వికారాబాద్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: ఆయన ఓ లైన్మెన్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వివిధ గ్రామాల ప్రజలు ప్రమాదాలు జరుగుతున్నాయని చరవాణిలో సమాచారం అందించాలని ప్రయత్నం చేసిన లైన్మెన్ చేరావానిలో దొరకడు నేరుగా కనబడడు ఎవరికి చెప్తారో చెప్పుకోండి అని రాత్రి వేళలో గ్రామాలలో కరెంటు పోయిందని పలు గ్రామాల ప్రజలు విన్నవించిన అడ్డదిడ్డంగా సమాధానాలు ఇస్తూ కాలాక్షేపం చేస్తూన్న లైన్మెన్ పై చర్యలు ఎప్పుడు తీసుకుంటారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు, లైన్మెన్ పై గతంలో నాగసముందర్, రుద్రారం, రాంపూర్ తాండ, గ్రామ ప్రజలు సైతం వికారాబాద్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.

పనితీరు మార్చుకోవాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించిన కూడా పనితీరులో ఏ మాత్రం తేడా లేదని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు. గురువారం నాడు ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ పక్కనే ఉన్న ట్రాన్స్ఫారం నుండి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను గ్రామస్తులను అప్రమత్తం చేశారు, స్థానిక సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న లైన్మెన్ కు సమాచారం ఇవ్వాలని ఉపాధ్యాయులు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తడం లేదని గ్రామానికి చెందిన మరికొందరు ఫోన్ చేయగా నెట్వర్క్ పరిధిలో లేదని లైన్మెన్ పనితీరు ఏ మాత్రం బాగోలేదని గ్రామా ప్రజలు అంటున్నారు, ప్రమాదం ఉందని చెప్పడానికి సైతం వీలు లేకుండా కరెంటు ఆఫీస్ లో అధికారికంగా ఫోన్ నెంబర్ కూడా లేదని బాధ్యతయుతంగా పనిచేయవలసిన అధికారులు బాధ్యత మరిచిపోయి పనిచేస్తున్న చర్యలు తీసుకునే వారే లేరని గ్రామాల ప్రజలు అంటున్నారు, పనిచేయని లైన్మెన్ ను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## మంథని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పెద్దపల్లి డీసీపీ



మంథని, ఫిబ్రవరి 9, మనం న్యూస్: పెద్దపల్లి డీసీపీ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న వైభవ్ గైక్వాడ్ మొదటి సారిగా మంథని పోలీస్ స్టేషన్ ను గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్ తో కలిసి గురువారం పోలీస్ స్టేషన్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు,నమోదయ్యే కేసుల వివరాలకు సంబంధించి అడిగా తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాల పనితీరు,నేరాల నియంత్రణ,రోడ్డు ప్రమాదాల గురించి తీసుకుంటున్న నివారణ చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని,విర్టకల్స్ విధానం,5ఎస్ విధానాలపై మరింత అవగాహన పెంపొందించుకునేందుకు అధికారులకు,సిబ్బందికి శిక్షణ అందజేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు అందించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత పోలీసులపై ఉందన్నారు. నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ సతీష్,ఎస్ఐలు వెంకటేశ్వర్లు,రాణిలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడులు

ధర్మపురి, ఫిబ్రవరి 9, మనం న్యూస్: ఖండలంలోని నాగారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిని ఎస్సై ఏలూరి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోజున జరిపిన దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి 18860 రూపాయలు వారి వద్ద స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## యూజీడీ పైప్ లైన్ పనులు శాంక్షన్ చేయాలని జీఎంకు వినతి



ఎల్బీనగర్, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): సరూర్ నగర్ డివిజన్లో పలు కాలనీలలో అభివృద్ధి పనుల కోసం యూ జి డి పైప్ లైన్లను శాంక్షన్ చేయాలని కోరుతూ జలమండలి జనరల్ మేనేజర్ బలరాంకు గురువారం సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ కాలనీలలో పగిలి పోయిన పైపులు, డ్యామేజ్ అయిన మాన్యువల్స్ లాంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భగత్ సింగ్ నగర్, ఇంద్రహిల్స్, చెరుకు తోట కాలనీ, చౌడి, బాపూనగర్, అంబేద్కర్ నగర్, లక్ష్మీ నగర్, వెంకటేశ్వర కాలనీ, శ్రీనివాస కాలనీ, ఎస్బిఐ కాలనీ, పోచమ్మబాగ్, హుడా కాలనీ, డాక్టర్స్ కాలనీ, వికాస్ నగర్ ప్రాంతాలలో రిపేర్స్ తోపాటు కొత్త పైపులైన్ పనులు అవసరం ఉందని కోరారు. గతంలో కూడా ఇవే సమస్యలపై వినతి పత్రం అందజేశామని గుర్తుకు చేశారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా



బషీరాబాద్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విద్యార్థి యువజన మహిళా కమిటీల ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా లెక్కల్లో బీసీలను కులాలవారిగా లెక్కించాలని విద్యా ఉద్యోగ రంగంలో 50% రిజర్వేషన్ మరియు పార్లమెంట్లో ప్రత్యేక బీసీ మంత్రి త్వ శాఖ ఏర్పాటు చేయాలనిలేకపోతే రానున్న రోజుల్లో బీసీలు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కళాల్ నరసింహులు గౌడ్ మాట్లాడుతూ బీసీల జనగణ వల్లనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు బీసీలంతా ఐక్యంగా పోరాడితేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి బీసీలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్షులు మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గీ క్యాద్గిరలో యువకులతో పెద్దలతో గ్రామంలో పలు సమస్యలను తెలుసుకున్న శ్రీనివాస్



బషీరాబాద్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: బషీరాబాద్ మండలం లో జీవన్గీ క్యాద్గిర లో యువకులను పెద్దలను మర్యాద పూర్వకంగా కలిసిన తెదేపా చేవెళ్ల పార్లమెంట్ కార్యదర్శి ఎం శ్రీనివాస్ జీవన్గిలో బసయ్య స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 18న జరుగుతున్న మహాశివరాత్రి జాతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాద్గీరలో జైపాల్ రెడ్డి అక్కడున్న యువకులను కలిశారు శ్రీనివాస్ ఆ గ్రామంలో తల్లి తండ్రి లేని పిల్లలను కలిసి వారితో మాట్లాడడం జరిగింది మీరు మంచిగా చదువుకోవాలి మాకు తోచిన సాయం యూత్ ప్రభంజనం ఫౌండేషన్ అద్వర్యంలో మీకు ఎప్పుడు ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## నేడు పోలేపల్లి ఎల్లమ్మ తల్లి జాతరకు ఎమ్మెల్యే పట్నం రాక

**● మడిగె శ్రీనివాస్**



కోడంగల్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నూతన దుద్యాల మండలం పోలేపల్లి గ్రామంలో మినీ మేడారంగా పేరొందిన పోలేపల్లి రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం పోలేపల్లి గ్రామానికి మధ్యాహ్నం రెండు గంటలకు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రేణుక ఎల్లమ్మ అమ్మవారి సేవలో పాల్గొననున్నట్లు బిఆర్ ఎస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కృషి వల్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, పాలన సౌలభ్యం కోసం, ప్రజల అభీష్టం మేరకు దుద్యాల, కొత్తపల్లి, గుండుమల్ లను నూతన మండలాల ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి శ్రీ పోలేపల్లి ఎల్లమ్మ ఆశీస్సులు ఉండాలని, రాబోయే ఎన్నికల్లో కూడా శ్రీ రేణుక ఎల్లమ్మ వారి ఆశీస్సులతో పట్నం నరేందర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## షుగర్ టెస్ట్ మిషన్‌లు అందించిన బీఆర్ఎస్ బహుజన నాయకుడు

రామగిరి, ఫిబ్రవరి 9, మనం న్యూస్: రామగిరి మండలం కల్వచేర్ల గ్రామంలో బహుజన టిఆర్ఎస్ నాయకుడు కన్నూరి శ్రీశైలం స్వేరో గురువారం రెండు షుగర్ టెస్ట్ మిషన్ లను సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డికి అందించారు. స్వచ్ఛంద సేవలో భాగంగా తన సొంత ఖర్చుతో మా నాన్న కన్నూర్ మల్లేష్ జ్ఞాపకార్థగా రెండు మిషన్‌లను అందించారన్నారు. ఇప్పటికే జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను ఆదర్శంగా తీసుకొని సెంటనరీ కాలనీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముల్కురి శ్రీనివాస్,రత్నపూర్ సర్పంచ్ పల్లే ప్రతిమా పీవీరావులకు ఇటువంటి నాలుగు మిషన్ లను అందించానని ఆయన తెలిపారు. ఈ మిషన్‌ను అందించిన శ్రీశైలంను సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి,ఎంపీటీసీ కొట్టే సందీప్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సందీప్ కొట్టే,సెక్రటరీ సతా శ్రీనివాస్, స్థానిక బీఎస్పీ మంథని నియోజకవర్గం ఇంచార్గ్ జనగామ రవికుమార్, నాయకులు ఏఎన్ఎం తిరుమల,ఆశ వర్కర్లు శారధ, గ్రామపంచాయతీ సిబ్బంది కుంట ఓదెలు రాజయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

## ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి



వేములపల్లి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయుల సంఘం జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్య అన్నారు. మండలంలోని రావులపెంట జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడుతూ దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఏర్పడి తెలంగాణ రాష్ట్రం,నేడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించలేని అత్యంత దయనీయ స్థితిలో బాధల తెలంగాణగా మారింది అని అన్నారు. తొమ్మిదో తారీఖున అందించే జీతాలతో కుటుంబ అవసరాలతో పాటు ,పిల్లల ఫీజులు బ్యాంకు రుణాలు చెల్లించక తీవ్ర ఇబ్బందులు ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు అందించే జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, ఏలేటి వినోద్ కుమార్ ,కుంచారపు శ్రీధర్ కుమార్, లగిశెట్టి చైతన్య లత ,నల్ల మేకల వెంకయ్య, చాడ విజయనిర్మల, వీరయ్య పాల్గొన్నారు.

## నల్గొండ బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం



నల్లగొండ, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): నల్లగొండ పట్టణ బీజేపీ కార్యవర్గ సమావేశం బీజేపీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మాదగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 10 తారీకు నుండి 25 ఫిబ్రవరి వరకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నల్గొండ పట్టణం లోని శక్తికేంద్రాల బహిరంగ సభలను నిర్వహించాలి అని ఏ కార్యక్రమం నల్గొండ పట్టణం లోని చర్లపల్లి నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుంది అని నల్గొండ పట్టణంలో 50 శక్తికేంద్ర కూడళ్లలో ఈ మీటింగ్ లు పెద్ద ఎత్తున నిర్వహించాలి అని ప్రతి కార్యకర్త పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయలని కోరారు....ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యాంసుందర్ ,పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, యదగిరచరి, కంచర్ల విద్య సాగర్, చింత ముత్యాలరావు, అయితరాజు సిద్దు, ప్రజాప్రతినిధులు బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, చర్లపల్లి గణేష్, ఆవుల మధు, బీజేపీ పట్టణ, నాయకులు, శక్తికేంద్ర ఇంఛార్జీలు, బూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## కేసీఆర్ మాటలు నీటి మూటలు

- బీర్ల ఐలయ్య



గుండాల, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): తెలంగాణ ముఖ్య మంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు మాట లు నీటి మూట లని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి, సుద్దాల, బురుజుబావి, అనంతారం గ్రామాలలో నిర్వహించిన హాత్ సేహాత్ జోడో పాదయాత్రలో పాల్గొని మాట్లాడుతూ కేసిఆర్ అధికారం కోసం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏఒక్కటి నెరవేర్చలేదని, ఆలేరు నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఏమిలేవని, బంగారు తెలంగాణ చేస్తానని అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు. తెలంగాణలో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన గృహాలు, రోడ్లు తప్ప కేసిఆర్ కొత్తగా చేసింది ఏమిలేదని ఆరోపించారు. ఈనాడు విద్యుత్ చార్జీలు, ఎస్ చార్జీలు, నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడు జీవించలేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అప్పుడే సుపరిపాలన లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ అండం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు వీరపసరపు యాదగిరిగౌడ్, మాజీ జడ్పీటీసీ గోల్కొండ యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, సహకార సంఘం చైర్మన్ లింగాల బిక్షం, మధు, సత్తయ్య తదితరుల పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

- మండల పశువైద్యాధికారి నాగేంద్ర



గరిడేపల్లి, ఫిబ్రవరి 9, మనం న్యూస్: మండల వ్యాప్తంగా పాడి రైతులు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని మండల పశువైద్యాధికారి డా. సిహెచ్. నాగేంద్ర అన్నారు. మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో గురువారం 4నుండి 8నెలల వయస్సు ఉన్న ఆడ దూడలకు బ్రూసెళ్ళ వ్యాధి నిరోధక టీకాలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. నాగేంద్ర మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా వ్యాధినిరోధక టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో పోచంపల్లి మున్సిపాలిటీ

- మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్
- మూడు సంవత్సరాలలో 39కోట్ల అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ప్రత్యేక దాన్యావాదలు
- మున్సిపాలిటీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది అని గురువారం మున్సిపల్ కేంద్రంలోని వినోబాబావే మందిరంలో ఎర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. అనంతరం వారు మట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మున్సిపాలిటీ పోచంపల్లి ఏర్పాడిన తర్వాత దాదాపు ఇప్పటి వరకు 39కోట్లుతో అభివృద్ధి చేయడం జరిగింది. మున్సిపాలిటీపై ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఎంతో కృషి చేయడం జరిగింది అని అన్నారు అంతే కాకుండా పోచంపల్లిలో పాలకవర్గంలో ఎలాంటి విభేదాలు లేవు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్స్ కొంగరి కృష్ణ, పెద్దల చక్కపాణి, కర్నాటి రవి, గుండు మధు, మోటే రజితరాజు, కుడికాల అఖిల బాలరాం, దేవరాల కుమార్, కోఆప్షన్ సభ్యులు జల్లి నర్సింహ్మ, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీలను అడ్డుకుందాం

- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల పిలుపు



మునుగోడు, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): మునుగోడు మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ ఏర్పాటు కారణంగా ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవడంతోపాటు వ్యవసాయ పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఫార్మా కంపెనీలను అడ్డుకునే బాధ్యత ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల రాజకీయ పార్టీల నాయకుల బాధ్యతని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు మండలానికి పై భాగంలో ఉన్న కిష్టాపురంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం మూలంగా ఇప్పర్తి, కోతులారం, గుజ్జ, పలివెల, చీకటిమామిడి, ఎల్గాల గూడెం, రావి గూడెం, జక్కల వారి గూడెం, మునుగోడు, దుబ్బ కాలువ, కొరటికల్లు, తాళ్ల వెళ్ళాముల, కచలాపురం, ఊకోండి, సింగారం, పులిపల్పుల, కలవలపల్లి, గూడపూర్ గ్రామాల్లో త్రాగునీటి వసతులు పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు ఫార్మా కంపెనీ అనుమతులు రద్దయేంత వరకు పోరాటానికి సిద్ధమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ఏర్పాటుతో మునుగోడు మండలం కాలుష్య కోరల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని పార్టీలకతీతంగా అడ్డుకు నేందుకు సిద్ధం కావాలని కోరారు. 16న మునుగోడు మండల కేంద్రంలో చేపట్టనున్న ఫార్మా కంపెనీ వ్యతిరేక ధర్నాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య, సిపిఎం నాయకులు చాపల మారయ్య, కాంగ్రెస్ నాయకులు మారగొని అంజయ్య,బిజెపి నాయకులు జాల వెంకన్న, తాటికొండ సైదులు, సర్పంచులు మిర్యాల వెంకన్న, గుర్రం సత్యం, జక్కల శ్రీను,గుర్రాల పరమేష్, ఎంపిటిసిలు భీమనపల్లి సైదులు,పొలగోని సైదులు, బొలుగురి లింగయ్య, ఈద శరత్ బాబు, యాదయ్య, గురజ రామచంద్రం, కర్నాటి లింగయ్య,రామచంద్రం, సత్యనారాయణ, పుల్కరం సైదులు, టి వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, కైలాస్, ఆనగంటి కృష్ణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు, బాలింతలకు అవగాహన



మర్రిగూడ, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): మర్రిగూడ మండలంలోని కొట్టాల గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, హెల్త్ చెకప్స్, ఇమ్యునైజేషన్ పలు జాగ్రత్తలపై సూచనలు చేస్తూ వారికి అహగాన కల్పించారు. అనంతరం బాలింతలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పద్మ, అంగన్వాడి ఉపధ్యాయురాలు రజిత, ఆశ వర్కర్ దుర్గమ్మ గర్భిణీ స్త్రీలు, బాలింతలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ



కేతేపల్లి, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్లో 12న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్ను కేతపల్లి మండల కేంద్రంలో కేతపల్లి మాజీ ఎంపీపీ గుత్తా మంజుల మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....12 తారీఖున జరిగే మెగా మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ,యువకులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సుమారు 80 కంపెనీలతో నిర్వహించే మెగా జాబ్ మేళాలో ఏడవ తరగతి నుండి పీజీ చదువుకున్న విద్యార్థుల వరకు అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కేతపల్లి సర్పంచ్ జటంగి ముత్తమ్మ,నాయకులు ఎడ్ల ప్రవీణ్ కుమార్,జాన్ రెడ్డి, వీరాచారి, పరశురాములు, వెంకట్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చేయూత



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: మున్సిపల్ పరిధిలోని 13,14వ వార్డుల్లో రెండు నిరుపేద కుటుంబాలకు జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఒక్కొక్కరికి 25కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వహకులు వంశీ, సాయి, శివశంకర్‌లు మాట్లాడుతూ జనచైతన్య ట్రస్ట్ ద్వారా రక్తదాన కార్యక్రమాలు చేపడుతూ ఆపదలో ఉన్నవారికి, నిరుపేదలకు సేవలందిస్తున్నామని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యనిర్వహకులు నాగేశ్వర్‌రావు, విజయలక్ష్మి దంపతుల పెళ్ళిరోజు సందర్భంగా వారి సహకారంతో 13వ వార్డుకు చెందిన గుర్వమ్మ అనే వృద్ధురాలికి, 14వ వార్డులో ఉంటున్న గోవిందులకు జనచైతన్య ట్రస్ట్ ద్వారా బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ ఫౌండర్ పినరాళ్ల వంశీ, అధ్యక్షులు పారా సాయి, పిల్లి శివశంకర్, బివి శ్రీపతి, అహ్మద్, బాబురావు, వీరబాబులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్




మోత్కూర్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): 12న మోత్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగబోయే 10 వ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను జయప్రదం చేయాలన ఎస్. ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు బుర్రు.అనిల్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ లో జరుగుబోయే 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు అంటే భయాందోళనలకు గురికాకుండా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ నిర్వహింస్తున్నామని.విద్యార్థుల రానున్న రోజుల్లో మంచి ప్రాధాన్యత కనపర్చి విద్యార్థులు మంచి భవిష్యత్తును అవరోధించాలని కోరారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలి అంటే తెలంగాణ బడ్జెట్ లో 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్ నాయకులు సతీష్,సైదులు,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైకుంఠ రథం మున్సిపల్‌కు బహుకరణ



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): ప్రజలకు ఏదోరకంగా సేవ చేయాలని సంకల్పంతో మాజీ ఎంపీటీసీ నాగపురి నరసింహ వైకుంఠ రథమును యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి బహుకరించడం మంచి పరిణామమని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి గ్రామానికి చెందిన నాగపురి నరసింహ ఉచిత సేవా వాహనంను మున్సిపాలిటీకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎరుకల సుధ హేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మేడబోయిన కాటమరాజు, మున్సిపల్ కమీషనర్ శ్రవణ్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్‌లు గౌలికర్ అరుణ రాజేష్, బూడిద సురేందర్, సీస విజయలక్ష్మి, ముక్కర్ల మల్లేష్, దండబోయిన అనీల్, ఆవుల మమత సాయి, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్‌ను ఢీకొట్టడంతో మహిళ మృతి



నాగార్జునసాగర్, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో ప్యాక్టరీ ఇళ్లకు సమీపంలో గురువారం కారు బైకును ఢీకొట్టడంతో మహిళ మృతిచెందింది. కారు హైద్రాబాద్ నుండి మాచర్ల వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం సుమారు 7గంటల40నిమిషాల సమయంలో హిల్‌కాలనీకి చెందిన మత్స్యకారులు భార్యాభర్తలు బైక్‌పై చాపల వేటకు వెళుతుండగా కాంచన(22) అక్కడికక్కడే మరణించగా మల్లికార్జున్ (33)కు తీవ్ర గాయాలు కాగా హైద్రాబాద్‌కు తరలించినట్లు పోలీసుల సమాచారం.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన కస్తూరి ఫౌండేషన్



మునుగోడు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): మండల పరిధిలోని కొంపల్లి,పలివెల,మునుగోడు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండషన్ పనిచేస్తుందని తెలిపారు.విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి గ్రేడ్లు సంపాదించి,వారి తల్లిదండ్రులకు మరియు వారి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు అదే మా కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, పిన్నింటి నరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి ,వీరమళ్ల కార్తిక్ గౌడ్ ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



హాలియా, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): భారత్ జోడో యాత్రలో భాగంగా ఈరోజు హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు, వీరయ్య నగర్, నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జై వీర్ రెడ్డి అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీకి మరల అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉంటేనే ప్రతి పేదవాడికి పక్కా గృహాలు, రైతుకు పండించిన పంటకి సరైన మద్దతు ధర, సకాలంలో ఉద్యోగం నోటిఫికేషన్లు వస్తాయని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారం బీజేపీదే

- ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై పోరాడాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో 2023 అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి మాట్లాడుతూ.... ఈనెల 10-25 వరకు బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్ సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలని బూత్‌స్థాయి నుండి బీజేపీని బలోపేతం చేసి తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతర పోరాటాలు చేసి ప్రధానిమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ. 3500కోట్ల రూపాయల అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో కాలం చెల్లిందన్నారు. బీజేపీ కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, ప్రధాన కార్యదర్శి అక్కిరాజ్ యశ్వంత్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అంబల్ల నరేష్, జిల్లా కార్యదర్శి తోట శేషు, గుండెబోయిన వీరబాబు, అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, బాల వెంకటేశ్వర్లు, కీత శ్రీను, లింగరాజు, అంజయ్య, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమరాజు, రంగనాయక్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంకు మంజూరైన ఈజీఎస్, ఎస్‌డిఎఫ్, సీడీపీ, ఎంపీ ల్యాడ్స్, 15వ ఆర్థికసంఘం నిధుల ద్వారా జరిగే పనులు పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి, ఎంపీవో ఎస్‌కే. మౌలానా, ఏఈజీ సాయిరాం, సీనియర్ అసిస్టెంట్ నర్సిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, ఈజీఏ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం జమ్మికుంట జోన్ కమిటీ సమావేశం కొప్పుల శంకర్ అధ్యక్షతన స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికొదిలి ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి,పేద బడుగు బలహీన వర్గాలకు కేటాయింపుల్లో నిరాశ ఎదురైందన్నారు. సిసిఐ సంస్థకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. 1956 కంపెనీల చట్టప్రకారం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పత్తికి మద్దతు ధరల కోసం 1970లో సిసిఐ సంస్థను ఏర్పాటు చేసి బడ్జెట్లో నిధులు కేటాయిస్తూ వచ్చిందన్నారు. కేంద్ర ప్రకటించిన బడ్జెట్‌లో సిసిఐని చిన్నచూపు చూసిందని, ఇప్పటికైనా బడ్జెట్లో సిసిఐ సంస్థకు 20వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో ఆహార భద్రతకు నిధులు తగ్గించడం అంటే సంక్షేమ రంగాన్ని పూర్తిగా వదిలేస్తున్నట్టేనన్నారు. సామాజిక భద్రత, వలసలు ఆపడం కోసం ఆనాడు యూపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని, మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్లో ఈ పథకానికి నిధులు కోతవిధిస్తూ వస్తుందన్నారు. గత సంవత్సరం 60 వేల కోట్లు కోత విధిస్తే ఈ సంవత్సరం 30 వేల కోట్లు కోత విధించి పథకం ప్రకారం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన లేకపోగా దేశవ్యాప్తంగా నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తయి ఉన్న డబుల్ బెడ్రూంలను అర్హులైన పేదలకు పంపిణీ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించిన నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, ఖాళీ స్థలం లేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. సిపిఎం జోన్ కార్యదర్శి శీలం అశోక్, కమిటీ సభ్యులు చెల్పూరిరాములు, తిప్పరబోయిన శ్రీకాంత్, రమేష్ యాదవ్, బాసిర సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదు...

హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 9,(మనం న్యూస్) : సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టడానికి పాదయాత్రలను చేపట్టారన్నారు. పాదయాత్రల ద్వారా ప్రభుత్వాలు ఏర్పడవని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగానికి సైతం కేసీఆర్ సిద్ధమైన పరిస్థితులను వివరించారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధే దేశమంతా జరగాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి బీఆర్ఎస్‌ను స్థాపించారన్నారు. రేవంత్‌రెడ్డి నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు.

## అంబేద్కర్ జయంతి రోజు సచివాలయాన్ని ప్రారంభించాలి

హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 9,(మనం న్యూస్) : అంబేద్కర్ జయంతి రోజు సచివాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అదికార ప్రతినిధి సొల్లు బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రారంభించడం ఏమిటాని ప్రశ్నించారు. అన్ని మతాలకు, అన్ని కులాలు, పార్టీలు గౌరవించే పండుగ అంబేద్కర్ జయంతి అని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సచివాలయాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభించాలని కోరారు.

## బీఆర్ఎస్ యూత్ నాయకుల పూజలు



హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 9,(మనం న్యూస్) : బీఆర్ఎస్ యూత్ నాయకులు వొడితెల ప్రణవ్-మృణాళిని దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల మురళీ, రాకేష్‌కుమార్, మధుకర్‌రెడ్డి, సాయిక్రిష్ణ, జోంగొని రాజు, బండ నవీన్, వెంకటేష్, దేవరాజు, అన్వేష్ తదితరులు ఉన్నారు.

## కరాటేతో ఆత్మరక్షణ...



హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 9,(మనం న్యూస్) : మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభమైనట్లు హెచ్ఎం అంజయ్య తెలిపారు. కలెక్టర్ ఆదేశానుసారం బాలికలకు ఆత్మరక్షణ కోసం కరాటే తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎస్కే జలీల్‌లు ఉన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మాతృశ్రీ విద్యార్థుల ప్రతిభ..



హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 9,(మనం న్యూస్) : శాతవాహన యూనివర్సిటీ ప్రకటిచిన డిగ్రీ మూడో, ఐదో సెమిస్టర్ ఫలితాల్లో మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చినట్లు కరస్పాండెంట్ కాయిత ఇంద్రసేనారెడ్డి, ప్రిన్సిపాల్ వల్లూరి రామారావులు తెలిపారు. డిగ్రీ 3వ సెమిస్టర్‌లో బీజెడ్‌సిలో జెల్ల రోహిణి-9.42, బండారి ఆస్మిత-9.21, ఎంపీసీఎస్‌లో శివాని-9.03, బీకాం సీఏలో వెంగళ అనూష-8.85, బీఏలో గూళ్ల ప్రశాంత్-7.84, ఐదో సెమిస్టర్‌లో ఎంపీసీఎస్‌లో అఖిల-9.01, బీకాం సీఏలో బైరవేణి అంజలి-8.67, బీజెడ్‌సిలో గూళ్ల భవానీ-8.21 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ ధర్నా

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని నిరసన వ్యక్తం చేస్తోందని నిరసిస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించగా, పోలీసులు నిలువరించారు. అనంతరం స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు మల్యాల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా గత సంవత్సరంలో పోల్చుకుంటే ఈ సంవత్సరం బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు దాదాపు 5వేల300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, అదేవిధంగా యూనివర్సిటీల్లో ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలు, పాఠశాలల్లో కనీస



మౌలిక వసతులు లేకున్నప్పటికీ వాటిని సమకూర్చడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకుంటూ పేపర్ల ప్రకటనలు మాత్రమే పరిమితం అవుతున్నారని, సమస్యలను ఏమాత్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో కరీంనగర్ నుంచే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని రాకేష్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసల విష్ణు, రేషవేని వేణు, బామండ్ల నందు నగర జోనల్ ఇంచార్జులు శివ, సాయి, శ్రీవర్ధన్, నగర సంయుక్త కార్యదర్శి నాగరాజు, వంశీ, రాకేష్, రాజు, శివాజీ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ రవిదాస్ జీవితం అందరికీ ఆదర్శం

హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 9,(మనం న్యూస్): అధ్యాత్మిక యోదుడు ధర్మరక్షులు, మాత మార్పిడులకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన గొప్ప మహానీయుడు సంత రవిదాస్ జీవితం అందరికి ఆదర్శమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో సంత రవిదాస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని చర్మకార వృత్తికారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మ్లాడుతూ దశాబ్దాల క్రితం భారతదేశంలో భక్తి ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించిన అద్యాత్మిక యోధుడని పేర్కొన్నారు. భక్తికి, జ్ఞానానికి కులం ప్రధానం కాదని, సన్మార్గంలో భగవంతుడిని చేరుకోవచ్చని సూచించిన మహానీయుడన్నారు. సంత్ రవిదాస్ నేతృత్వంలో సాగిన పురాగమన ఉద్యమంతో మత మార్పిడులు పూర్తిగా ఆగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టి రాజు, ముత్యంరావు, జెల్ల సుధాకర్, తూర్పాటి రాజు, తూముల శ్రీనివాస్, పల్నేని దేవేందర్‌రావు, దామెర అనురాగ్, రోహిత్, తిప్పపతిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, సబ్బని రమేష్, పోతుల సంజీవ్, గంగిశెట్టి ప్రభాకర్, సంపత్, వొడ్నాల చంద్రిక, పంజాల మనోజ్, వొడ్నాల విజయ్, గౌట్టే రవీందర్, గడ్డం సమ్మయ్య, సిరిపాటి వేణు, పవన్‌కుమార్, కొలిపాక శ్రీనివాస్, ఆవుల సదయ్య, వెంకట్, చంద్రగిరి కుమార్, ఐలయ్య, బాబార్, ఉమాశంకర్, పల్లెపు బాస్కర్, నల్ల అజయ్ తదితరులు ఉన్నారు.



# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

పెద్దపల్లి,ఫిబ్రవరి09(మనంప్రతినిధి)క్షేత్ర ప్రదర్శనలో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎస్బీఐ మేయిన్ బ్రాంచ్ బ్యాంక్‌ని సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు బ్యాంక్‌లోని వివిధ కౌంటర్లు, అక్కడ లభించే సేవలను అసక్తిగా తిలకించారు. బ్యాంక్ ఖాతాలో డబ్బులు ఎలా జమ చేయాలి, ఎలా డబ్బులు తీసుకోవాలి, దాని కోసం ఏ ఫారం నింపాలి అనే విషయాలను బ్యాంక్ వారు అందించే వడ్డిరేట్లు, ఏవైసీ అంటే ఏమిటి, ఏటీఎం కార్డు ఎలా పొందాలి, ఏమైనా మార్పులు,చేర్పులు ఉంటే ఎలా చేసుకోవాలి, బ్యాంక్‌లో అందుబాటులో ఉంటే వివిధ రకాల సేవల గురించి బ్యాంక్ సిబ్బంది విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈసందర్భంగా గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి కాలంలో అందరికి బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్‌లో లావాదేవీలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పిల్లలచే బ్యాంక్ సందర్శన కార్యక్రం ఏర్పాటు చేశామని



తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు అన్ని సమస్యలను వివరించిన ఎస్బీఐ మేనేజర్ మస్తాన్‌వలీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదానం

కరీంనగర్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని వివేకానంద పిజి, డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన 42వ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికష్ణ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి రక్తనిధి కేంద్రంలో రక్తం కొరత కారణంగా, వారి అభ్యర్థన మేరకు



శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 42వ రక్తదాన శిబిరంలో 30 మంది ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు రక్తదానం చేసి సామాజిక సేవా నిరతిని చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కచ్చు సతీష్ కుమార్, ఎస్.రాజు, ఏసిఓ.బి.సంపత్ కుమార్, డాక్టర్ ఎండి.అలీఖాన్, బి.రామేశ్వరరావు, ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కరీంనగర్ పెద్దపల్లి

## డబుల్ బెడ్‌రూం కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి,ఫిబ్రవరి09(మనంప్రతినిధి)8వ వార్డు ప్రజలు డబుల్ బెడ్‌రూంల కొరకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్ నమోదు చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మీ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూం పథకానికి అర్హులైన 8వ,వార్డు ప్రజలు పెద్దపల్లి తహాశీల్దార్ చెప్పిన ప్రకారం గురువారం నుండి ఈనెల 15వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సేవారత్నా బొంకూరి భాగ్యలక్ష్మీ కోరారు. డబుల్ బెడ్‌రూం ఆన్‌లైన్ కొరకు కావాల్సినవి.1,పాస్‌ఫోటో,2,ఆధార్‌కార్డు,3,ఆహార భద్రతాకార్డు,4, కులం, 5,ఆదాయ ధృవీకరణ పత్రాలు,6, ఆర్జీదారు బ్యాంక్ వివరాలు, 7,ఓటరు కార్డు,8, సెల్‌నంబర్ తీసుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## చంద్రబాబు కాలనీ పోరాడి సాధించుకున్నాం

గోదావరిఖని,ఫిబ్రవరి09(మనంన్యూస్)గతంలో అనేక పోరాటాలు చేసి చంద్రబాబు కాలనీ స్థాపించడం జరిగిందని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం 25వ డివిజన్ చంద్రబాబు కాలనీలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎల్లయ్య యాదవ్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కాలనీలో కరెంట్, కంకరరోడ్లు అప్పుడు మాపోరాటంతోనే సాధించామ న్నారు. రాబోయే ఎన్నికల్లో తాను బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయనున్నానని, నిరంతరం మీకోసం పాటుపడే తనను కాలనీ ప్రజలు అశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో రంగు రాయమల్లు, పయ్యావుల కొమురయ్య, పొన్న సమ్మయ్య, పెండ్యాల కనకయ్య, పెండ్యాల ఓదెలు, బండా రాజయ్య, గంద్ర చిన్నయ్య, అన్నారపు సంపత్‌రెడ్డి, సందవేని రాజయ్య,మొగిలి ఓదెలు, అంజలి, ఇలవేణి రాజయ్య, బిట్లు రాజ్యలక్ష్మీ, సురువు రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ స్ట్రీట్ కార్నర్ కరపత్రాల ఆవిష్కరణ

కరీంనగర్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): శక్తి కేంద్రం ఇంచార్జి, స్ట్రీట్ కార్నర్ కరీంనగర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జాడి బాలరెడ్డి, అధ్యక్షులు లక్ష్మారెడ్డిల ఆధ్వర్యంలో గురువారం స్థానిక 18వ డివిజన్ 40వ బూత్ కార్యాలయంలో స్ట్రీట్ కార్నర్ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 11 వేలకు పూగా స్ట్రీట్ కార్నర్ సమావేశాలను శక్తి కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, 18వ డివిజన్ శక్తి కేంద్రం కన్వీనర్ గంటల నరసింహారెడ్డి, డివిజన్ 19వ డివిజన్ ఇంచార్జ్ పర్వత మల్లేశం, బూత్ అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, దుర్గం ఆంజనేయులు, కిసాన్ మోర్చా పశ్చిమ ప్రధాన కార్యదర్శి గోదారి నరేష్, భూపతిరెడ్డి, తిరుమలరెడ్డి, మల్లెపూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

కరీంనగర్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి, రాజకీయ కక్షలకు పాల్పడుతోందని పేర్కొంటూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ సర్దార్ రణధీర్‌సింగ్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దినేష్ ముక్త, సాధిక్, కార్యదర్శి నారాయణ, నగర ఉపాధ్యక్షుడు మహమ్మద్ జహూర్, యువ నాయకులు పవన్ కళ్యాణ్, భానుచందర్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈవోను కలిసిన టీఎన్జీవో నాయకులు

కరీంనగర్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): స్టేట్ సర్వీస్ నుంచి కంఫర్డ్ ఐఎఎస్ అధికారిణిగా పదోన్నతి పొందిన జడ్పీ సిఇవో, కలెక్టర్ కర్ణన్ సతీమణి సిహెచ్.ప్రియాంకను టిఎన్‌జీవోల సంఘ నాయకులు గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రియాంకకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందించారు. అనంతరం ఈ నెల 18వ తేదీ నుంచి తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో నిర్వహించనున్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు కలెక్టర్ దంపతులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి దారం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు రాగి శ్రీనివాస్, మహిళా నాయకులు సునీత, సబిత, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, జిల్లా నాయకులు పోలు కిషన్, రమేష్ గౌడ్, అరవెల్లి రాజేశ్వరరావు, మల్కా రాజేశ్వరరావు, మన్మీత్ సింగ్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

శంకరపట్నం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను గురువారం జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ చొరవతో కరీంపేట గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణం కోసం 20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే మరిన్ని అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజాపాషా, సర్పంచులు వనపర్తి మల్లయ్య, కలకుంట్ల రంజిత్ రావు, ఎంపిటిసి సభ్యులు గాండ్ల తిరుపతి, ఉపసర్పంచ్ చింతం కుమార్, వార్డు సభ్యులు చింతం రాజేశం, స్వరూప, మండల నాయకులు ఉమ్మెంతల సతీష్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం

కోరుట్ల, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో గురువారం ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి గౌడ కులస్తుల ఇంటికి సామూహికంగా గౌడ కులస్తులు వెళ్ళి రేణుకా ఎల్లమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో ఊరేగింపుగా గడ పావనం నిర్వహించారు. అనంతరం గౌడశెట్టి బృందం సభ్యులు డప్పుచప్పుళ్లతో జోగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చెప్యాల నరసయ్య, గౌడ సంఘం నాయకులు వల్లకొండ శ్రీహరి గౌడ్, శ్రీపతిగౌడ్, సత్యనారాయణ, లక్ష్మినారాయణ, సుధవేని భూమయ్య గౌడ్, దామోదర్, హరీష్, ముకేష్, ప్రశాంత్, శంకర్, లింగం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..!!

● సీసీ కెమెరాలు ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు.!!



వీపనగండ్ల, ఫిబ్రవరి 9, మనం న్యూస్: వీపనగండ్ల మండల కేంద్రంలో సంబంధించిన ప్రతి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్ఐ రామన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండటం వల్ల గ్రామంలో జరిగే ప్రతి విషయం మరియు ఇతర గ్రామాల నుంచి వచ్చే వాహనాలను గుర్తించొచ్చు. చోరీలు చేయకుండా దొంగలు భయపడతారని ఒకవేళ చోరి చేసిన వారు ఎవరు అని కూడా సీసీ కెమెరాలలో వీక్షించి తక్షణమే వారిని పోలీస్ కస్టడీలోకి తీసుకోవచ్చని ఆయన తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు పోలీస్ బృందానికి సహకరించాలని ప్రతి గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు గ్రామ దాతలు గ్రామ పెద్దలు సిసి కెమెరాలు ఏర్పాటు కోసం సహకరించాలని స్థానిక ఎస్ఐ తెలిపారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక, ఆర్థిక రంగాలలో సాధికారత, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో అవార్డులు, మహిళలు సాధించిన విజయాలను ఆధారం చేసుకొని సంబంధిత ఆన్‌లైన్ సైట్ నందు 20.2.2023 నాటికి దరఖాస్తు చేసుకోవాలని మహిళా శిశి, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమాధికారి తెలియజేశారు. ఆఫ్‌లైన్ అయితే మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయం,వెంగల్ రావ్‌నగర్, అమీర్ పేట్ హైదరాబాద్ చిరునామాకు ఈ నెల 20వ తేదీ లోపు తమ పేర్లు పంపించాలని కోరారు. ఏదైనా సమాచారం కావలెనన్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నందు సంప్రదించాలన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ అధికారుల కొత్త ఫోన్ నెంబర్లు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: జిల్లా పోలీస్ శాఖలో అధికారుల మొబైల్ నంబర్స్ రేపటి నుండి మారానున్నాయి అని జిల్లా ఎస్ పి నరసింహ తెలిపారు. కావున మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇతర శాఖల అధికారులకు మరియు ప్రజలకి తెలియ జేయడం ఏమనగా క్రింద కనపరచిన నంబర్లని గుర్తించుకోగలరు. ప్రస్తుతం వాడుతున్న నుంబర్లు ఈ నెల 20 వ తేది వరకు వాడుకలో ఉంటాయని తెలియజేయడం జరిగింది.


New Airtel Numbers allotted to officers of
MAHABUBNAGAR DISTRICT POLICE

## ఉమ్మడి మండల టీబీ పేషెంట్లకు నిత్యావసర సరుకుల పంపిణీ



వీపనగండ్ల, ఫిబ్రవరి 9, మనం న్యూస్: వీపనగండ్లలో ఉమ్మడి మండల టీవీ పేషెంట్లకు గురువారం నాడు మండల వైద్యాధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో 54 మంది టీబీ పేషెంట్లు ఉన్నారని గుర్తించి వారికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులను స్థానిక ఎస్ఐ రామన్ గౌడ్ ఎంపీడీవో కథలప్ప స్థానిక సర్పంచ్ వంగూరు నర్సింహారెడ్డి వైద్య బృందం చేతులమీదుగా టీవీ పేషెంట్లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ నరేష్ గౌడ్ ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా పోలీసు అధికారుల కొత్త ఫోన్ నెంబర్లు



వనపర్తి, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి: వనపర్తి జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న అధికారుల ఫోన్ నెంబర్లు మార్చడం జరిగిందని జిల్లా అదనపు ఎస్పీ షాకిర్ హుస్సేన్ తెలిపారు. గతంలో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అధికారిక ఫోన్ నెంబర్లు ఇకపై పనిచేయవు ఈ విషయాన్ని ప్రజలు గమనించాలి.జిల్లా పోలీసు అధికారులు ఎస్పీ, ఏఎస్పీ, డిఎస్పీ, సీఐలు, ఎస్సైలతో పాటు పోలీసు అధికారులకు నూతనంగా ఎయిర్ టెల్ సిమ్ లు అందించడం జరిగింది.

1) వనపర్తి జిల్లాఎస్పీ: 8712670600
2) జిల్లా అదనపు ఎస్పీ: 8712670601
3) వనపర్తి డిఎస్పీ: 8712670602

వనపర్తి సర్కిల్
1) సీఐ వనపర్తి: 8712670611
2) ఎస్సై వనపర్తి టౌన్: 8712670612
3) ఎస్సై వనపర్తి రూరల్: 8712670613
4) ఎస్సై గోపాల్పేట్: 8712670614
5) ఎస్సై రేవల్లి: 8712670615
6) ఎస్సై పాన్‌గల్ : 8712670616
7) ఎస్సై వీపనగండ్ల: 8712670617
8) ఎస్సై చిన్నంబావి: 8712670618

కొత్తకోట సర్కిల్
1) సిఐ కొత్తకోట: 8712670620
2) ఎస్సై కొత్తకోట: 8712670621
3) ఎస్సై ఘనపూర్: 8712670622
4) ఎస్సై పెద్దమందడి: 8712670623
5) ఎస్సై పెబ్బేరు: 8712670624
6) ఎస్సై శ్రీరంగాపూర్: 8712670625

ఆత్మకూరు సర్కిల్
1) సిఐ ఆత్మకూరు: 8712670630
2) ఎస్సై ఆత్మకూర్: 8712670631
3) ఎస్సై అమరచింత: 8712670632
4) ఎస్సై మదనాపూర్: 8712670633 జిల్లా పోలీసు అధికారులు ఇకపై ఈ క్రొత్త ఫోన్ నెంబర్లపై ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# కాంగ్రెస్ పాలన కోసం ప్రజల ఎదురు చూపు

● ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్

● 4వ రోజుకు చేరిన హాత్ సే హాత్ జోడో యాత్ర



అలంపూర్, ఫిబ్రవరి 9, (మనం. న్యూస్): తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్ తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర గురువారం 4వ. రోజుకు చేరింది. మానవపాడు మండలం చండూరు, పల్లెపాడు గ్రామాల ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి ఆశీర్వాదాలు పొందుతూ ఆయన యాత్రను సాగిస్తున్నారు. 9 ఏళ్ల తెలంగాణ పాలనలో ఏ ఒక్కరికీ ఇళ్లు రాలేదని, కరెంట్ బిల్లులు మోత మోదుతుందని, సిలిండర్ ధర ఆకాశాన్నంటిందని, నిత్యావసర సరుకులు అందడం లేదని, పంటకు గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ సమస్యలను సంపత్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతి కుటుంబ పాలన అంత మొందించే సమయం ఆసన్నమైందని, కాంగ్రెస్ రాజ్యం రాబోతుందని, రైతుల కష్టాలు తీరుతాయన్నారు. అలంపూర్ పాలన అవినీతి కమీషన్లతో రాజ్యమేలుతుందని, అక్రమ ఇసుక, మద్యం దందాలతో అధికార పార్టీ నాయకులు ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. యాత్రతో అలంపూర్‌లోని అన్నీ మండలాల్లోని ప్రతి గ్రామాన్ని తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంను అధికారంలోకి తీసుకొచ్చేందుకు యాత్రను విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్‌తో పాటు అన్నీ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

● సిఐటియు, కెవిపిఎస్



అలంపూర్, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం జరిగే ధర్నాకు వెళ్లనున్న ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిఐటియు, కెవిపిఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ నాయకులు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్నారనే సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు తెల్లవారుజామున 5గంటలకే నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గు చేటని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి. రాజు విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను అరెస్టు చేసినంతమాత్రాన ఉద్యమాలు ఆగిపోవన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. నర్సింహ్మ మాట్లాడుతు నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించి పేదలకు న్యాయం చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరడం అన్యాయమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెబ్లీ సమావేశాల్లో అయినా.. ఇళ్ల స్థలాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి పేదవాడికి గూడు, గుడ్డ, బట్ట కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. అరెస్టులతో పోరాటాలు ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లే దేవదాసు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగారు రఫీ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. నర్సింహ్మ ఉన్నారు.

# మహాత్మా గాంధీ ఆదర్శనీయం




నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 12 వరకు సర్వోదయ దివస్ కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని శిరిడీసాయి పారా మెడికల్ కాలేజీలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ మరియు గాంధీ స్మారక నిధి, హైదరాబాద్ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమసవేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర గాంధీ స్మారక నిధి అధ్యక్షులు జీవీ సుబ్బారావు, జిల్లా రవాణా శాఖాధికారి ఎర్రస్వామి పాల్గొన్నారు. జీ.వి. సుబ్బారావు మాట్లాడుతూ నేటి సమాజంలో మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ఎంతో ఉపయోగపడు తున్నాయని దానికి నిదర్శనమే నేటి స్వచ్ఛ భారత్ అని, మాహాత్మ గాంధీ ఆచరించిన విధానాలు భావి తరాలకు ఆదర్శం అని, గాంధీ ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి స్వాతంత్ర ఉద్యమాలు అహింసా సిద్ధాంతంతో నడిపించారని ఆయన తెలియజేశారు. మహాత్మ గాంధీ ఆశయాలు ముందుకు తీసుకెళ్లడానికి యువత నడుం బిగించాలని, గ్రామాలలో మహాత్మా గాంధీ యొక్క సిద్ధాంతాలను తెలియజేసి, అనుసరించడానికి ముందుకు రావాలని ఆయన అన్నారు. మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆనాడే మహాత్మ గాంధీ తెలియజేశారని, అన్ని ప్రభుత్వాలు ఆయన ఆలోచనాలనే వివిధ పథకాల ద్వారా అమలు చేస్తున్నాయని ఆయన తెలియజేశారు. విద్యార్థులు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పుస్తకాలను చదివి దాంట్లో ఉన్న సూత్రాలను పాటించాలని ఆయన తెలియజేశారు. డి.టి.ఓ. ఎర్రస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకూడదని, విద్యతోపాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలని పారామెడికల్ కాలేజీలో చదువుతున్నందుకు పరిశుభ్రం గురించి గ్రామాలలో తెలియజేయాలని, మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మీ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి రామకృష్ణ, కార్యదర్శి సంపత్ కుమార్, ఆర్గనైజర్ అనిత కాలేజి కమిటీ అధ్యక్షులు సైదులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు



చిన్నంబావి ఫిబ్రవరి 9 మనం న్యూస్: చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమన్ని గురువారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేపడుతున్న కంటి వెలుగు సేవలను పూర్తిస్థాయిలో అందించాలని డాక్టర్లకు సూచించారు. అదే రకంగా గ్రామ ప్రజలు ఈ కంటి వెలుగు క్యాంపును ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ అద్దాలు అందించిన వారికి ప్రభుత్వమే ఆర్డర్ పెట్టి మీకు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైతే ఆపరేషన్లు కూడా ప్రభుత్వమే చేయిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మరియు కంటి వెలుగు క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమవర్ధన్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాగోస బీజేపీ భరోసా యాత్ర



వనపర్తి, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి: ప్రజాగోస – బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొంటారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రం కర్రెమ్మ గుడి దగ్గర, హరిజనవాడలో ఉదయం 8:30 గంకు బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఏ.రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. బీజేపీ జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్, అసెంబ్లీ పాలక్ బుక్కా వేణుగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, బి.కృష్ణ,అయ్యగారి ప్రభాకర్ రెడ్డి లు పాల్గొంటారని పట్టణ ప్రజలు విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాల, కార్మిక సంఘ, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.

## నేడు మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం

వనపర్తి, ఫిబ్రవరి 09, మనం ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలో ని నాగవరం రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్మెంట్ హైదరాబాదు వారిచే మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించుచున్నారని ఈ అవగాహన కార్యక్రమం లో సొసైటీలు నిర్వహించవలసిన విధులు మరియు పుస్తకాలు, రికార్డుల నిర్వహణ గురించి పలు అంశాలపై ట్రైనింగ్ ఇవ్వబడునని జిల్లాలోని మత్స్యకారులందరు ట్రైనింగ్ కి హాజరు కాగలరని ఒక ప్రకటనలో తెలియచేసారు.

## ఎస్సీ గురుకుల పాఠశాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు నాయకులు..!!

● ఎస్సీ గురుకుల పాఠశాల వీపనగండ్లకు తిరిగి రావాలి..!!



వీపనగండ్ల, ఫిబ్రవరి 9, మనం న్యూస్: సౌకర్యాలు సరిగా లేవంటూ మండలంలోని ఎస్సీ గురుకుల పాఠశాలను కొత్తకోటకు తరలిస్తుండగా గ్రామస్థులు 09-08-2018 నాడు అడ్డుకున్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను తరలించడానికి వాహనాలను రప్పించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు పాఠశాల వద్దకు చేరుకుని అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అంతలోనే విద్యార్థుల తల్లిదండ్రులు ఇతర ప్రాంతాల నుండి రావడంతో గ్రామస్థులకు, విద్యార్థుల తల్లి దండ్రులకు కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది.పోలీసులు అక్కడికి చెరుకొని ఇరువురిని శాంతింపి చేశారు. అసౌకర్యాల మధ్య ఉన్న పాఠశాలలో మా పిల్లలను ఉంచమని తల్లి దండ్రులు అంటుండగా సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లభించ లేదు. అసౌకర్యాల మధ్య నడపడం కష్టంగా ఉందని కలెక్టర్ ఆదేశాల మేరకే పాఠశాలను తరలిస్తున్నామని ప్రిన్సిపాల్ మాధురి తెలిపారు. గ్రామస్థులు మాత్రం ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల వల్లే పాఠశాల తరలింపు జరుగుతుందని ఇక్కడి నుంచి తరలించడానికి ఉపాధ్యాయులే కారణమని గ్రామస్థులు ఆరోపించారు. ప్రత్యేకాధికారి శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ రమేష్ రెడ్డి పాఠశాల వద్దకు వచ్చి పాఠశాలలో సౌకర్యాలు లేకనే తరలింపు జరుగుతున్నదని,తరలింపు తాత్కాలికమేనని నూతన బిల్డింగ్ అయిన తరువాత ఇక్కడికే వస్తుందని గ్రామస్థులకు సర్ది చెప్పారు. స్థానికులు బీసీ హాస్టల్లో నడపాలని గ్రామస్థులు కోరారు.అధికారుల ఆదేశాలను అడ్డుకోరాదని వనపర్తి సిఐ సూర్యనాయక్ గ్రామస్థులకు చెప్పారు. పాఠశాల తరలింపుకు చిన్నంబావి, పానగల్ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు, పోలీసు బృందం వచ్చి ఏలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు చేశారు. అప్పుడే జిల్లా డిసివో జగదీశ్వర్ రెడ్డి అక్కడికి చెరుకొని కలెక్టర్తో మాట్లాడామని, పాఠశాల ఎక్కడికి తరలింపు చేయడం లేదని ఇక్కడే ఉంటుందని గ్రామస్తులకు మాయమాటల మత్తులో ముంచి రాతిరి రాత్రికి కొత్తకోటకు తరలించడం జరిగింది. ఉదయాన్నే గ్రామస్తులు అందరూ ఆశ్చర్యపోయారు.మళ్లీ తీసుకొచ్చే ప్రయత్నం వీపనగండ్ల స్థానిక ఎంపిటిసి భాస్కర్ రెడ్డి మండల రైతు సమన్వాయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చేపల సాయిబాబా బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దగ్గర చర్చించి తిరిగి వీపనగండ్లకే తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నందుకు మండల ప్రజలు వివిధ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## ఎస్పీని నరసింహను కలిసిన జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ప్రణీల్ చంద్ర



మహబూబ్‌నగర్ , ఫిబ్రవరి 9, మనం న్యూస్: మహబూబ్‌నగర్ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ప్రణీల్ చంద్ర గురువారం ఎస్పీ కే.నరసింహని తన తోటి 20 మంది గ్రామ సర్పంచ్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ తరుపున మీకు ఎలాంటి సహాయం అయినా చేస్తానని అన్నారు. అలాగే మీ గ్రామంలో వున్న ప్రజల సమస్యలపై ఏప్పుడైనా నాకు కాల్ చేసినచో సంబంధిత ఎస్ హెచ్ ఓ/అధికారులకు మీ సమస్య త్వరగా పరిష్కరించమని ఆదేశాలిస్తానన్నారు. మీ యొక్క గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లయితే తక్షణమే మీ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చినట్లయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆపగలిగిన వారు అవుతారు. అవసరమైతే గ్రామమునందు సీసీ కెమెరాలు అమర్చుకోండి, ప్రతి గ్రామములో నేరాలు జరగకుండా అవగాహన సదస్సులు పెట్టి స్వేచ్ఛ స్వాతంత్రంలో ప్రజలను ఉంచేటట్లు చూడండి అని అన్నారు.

## ఆర్‌టీసీ ప్రయాణం సురక్షితం



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: పద్మశ్రీ కిన్నెర మొగులయ్య నాగర్ కర్నూల్ బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికులను ఉద్దేశించి తన పాటతో అలరించారు ఆర్టీసీ బస్ ప్రయాణము శుభ ప్రదంసుఖ ప్రదం, సురక్షితం కావున అందరూ ఆర్టీసీ బస్‌లోనే ప్రయనించాలని కోరారు. ఆర్టీసీ బస్‌లు సమయపాలనతో నడుస్తాయని తెలిపారు. మరియు వికలాంగులకు, విద్యార్థులకు, కళాకారులకు, సమరయోధులకు, ఉచిత బస్ పాస్ సౌకర్యము కల్పించునని కావున ఆర్టీసీ బస్సులను ఆదరించాలని తద్వారా తెలంగాణ ఆర్టీసీ లాభాల బాటలో చూడగలుగుతామని తన పాటల ద్వారా తెలిపారు గౌరవనీయులు ఆర్టీసీ వి.సి అండ్ ఎండిసజ్జనార్ సూచన మేరకు నేను ప్రయాణికులను చైతన్యం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ బి. ధ రమ్ సింగ్, ఎస్టీఐ శంకర్ నాయక్, టిఐ 2 డివి స్వామి ,బస్టాండ్ కంట్రోలర్లు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము కొల్లాపూర్ చౌరస్తా ,తెలకపల్లి బస్ స్టేషన్, అచ్చంపేట బస్ స్టేషన్ వరకు ఈరోజు కొనసాగుతుందని నాగర్ కర్నూల్ డిఎం తెలిపారు. మొగలయ్యా వెంట ఆర్టీసీ నాగర్ కర్నూల్ డిపో సెక్యూరిటీ కానిస్టేబుల్ ఏ శ్రీనివాస్ రెడ్డిని పంపించడం జరిగింది.

## కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్



వనపర్తి, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి: తెలంగాణ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 15 నుండి 20 వరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర మిషన్ కాంపౌండ్ లో నూతనంగా తయారు చేసిన ఎంబి వనపర్తి క్రికెట్ గ్రౌండ్ లో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబోతున్నారని జిల్లాలోని యువకులు టోర్నమెంట్ లో పాల్గొని తమ యొక్క ప్రతిభని క్రీడల పట్ల చాటుకోవాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ యువతని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను తెలంగాణ క్రీడా ప్రాంగణాలను రాష్ట్రమంతటా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. ఆసక్తిగల యువకులు కెసిఆర్ కప్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సునీల్ వాల్మీకి మిత్రబృందం 9032230999, 8897389261ఆర్గనైజర్స్ ని సంప్రదించి టోర్నమెంట్లో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, స్టార్ రహీం, బిఆర్ఎస్ యూత్ నాయకులు రాఘవేందర్ నాయుడు, ప్రశాంత్ వాల్మీకి మరియు మంత్రి సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశం

● నకరికల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో

చిట్యాల, ఫిబ్రవరి 9, (మనం న్యూస్): ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సహయ సహకారంతో సుమారు 80 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని కనకదుర్గమ్మ సెంటర్లో మెగా జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ నెల 12 వ తేదీ 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు(ఆదివారం) రోజున మెగా జాబ్ మేళా ను నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్ నందు నిర్వహించనున్నారు. సుమారు 80 పైచిలుకు కంపెనీలు ఇందులో పాల్గొంటాయి..కావున నకిరేకల్ నియోజకవర్గ నిరుద్యోగ, యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకటేశం, అయిలేష్ యాదవ్, ఎద్దులపూరి కృష్ణ, శ్రీను, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,అభిమనులు పాల్గొన్నారు.



# నేడు కామేపల్లిలో రేవంత్ రెడ్డి యాత్ర

ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో): టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రారంభించిన హత్ సే హత్ యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఈ నెల 6 వ తారీఖున మేడారం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుండి పాదయాత్రను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం పూర్తి చేసుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలానికి 09.02.20023 న రాత్రి చేరుకుందని తెలిపారు. నేడు 10.02.2023న ఉదయం 9 గంటలకు కామేపల్లి మండలం లచ్చు తండా నుండి పాద యాత్ర ప్రారంభమై బర్ల గూడెం, పొన్నేకల్లు,బండిపాడు, బంజర,గోవింద్రాల,పాత లింగాల, మీదుగా సాగుతూ కొత్త లింగాల క్రాస్ రోడ్ లో సాయంత్రం బహిరంగ సభ జరగనుందని అన్నారు. ఈ యాత్రకు ఖమ్మం జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా, విద్యార్థి, యువజన విభాగం, మైనార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని రేవంత్ రెడ్డి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



**రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ మాత్రమే :**

అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన తెలంగాణ 2023-24 బడ్జెట్ అంకెల గారడీ మాత్రమే అని ఆరోపించారు.ప్రభుత్వం రైతులకు సాగుకు కరెంటు ఇవ్వడం లేదని అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ బృందం అడిగితే కనీసం చర్చకు కూడా అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. ఇందుకు నిరసనగా 13 న తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాల ముందు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రైతులందరూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అందులో ఏమాత్రం వాస్తవం లేదని తెలిపారు. కేవలం 10 గంటలు కూడా రైతులకు నాణ్యమైన కరెంటు అందుబాటులో ఉండడం లేదని కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితుల్లో నేడు రైతాంగం మగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా నెల రోజులుగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నం అవుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని గత బడ్జెట్లో ప్రతిపాదించిన రైతు రుణమాఫీ మొత్తంలో 25 శాతం కూడా ఖర్చు చేయలేదని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీకి కేవలం రూ.6,385కోట్ల కేటాయింపులకే పరిమితం చేశారని గత నాలుగు బడ్జెట్లో అన్ని కలిపి రూ.20వేల కోట్ల పైనే కేటాయింపులు చేసి కేవలం 12 వందల కోట్ల లోపే రుణమాఫీ కోసం నిధులు మంజూరు చేశారని తెలిపారు. సకాలంలో రుణాలు మాఫీ చేయకపోవడం వల్ల రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది రైతులు బ్యాంక్ ఖాతాలు ఎన్పీఏలుగా మారిపోయాయని అన్నారు. అలాంటి వారికి బ్యాంకుల్లో రుణాలు అందే పరిస్థితి లేదని అన్నారు.

తెలంగాణలో సంప్రదాయ పంటలైన పసుపు, చెరకు పంటలకు బడ్జెట్లో ఒక్క పైసా ఇవ్వలేదని పసుపు, చెరకు రైతులను ఆదుకోవడానికి ఏమాత్రం ఆలోచన చేయలేదని అన్నారు. పంటల బీమా పథకాన్ని పూర్తిగా వదిలేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పాలేరు పీ సీ సీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, వైరా పీసీసీ సభ్యులు వడ్డే నారాయణ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనార్టీ నాయకులు హుస్సేన్, ఏలూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల దోపిడీపై ప్రజలు పోరాడండి

ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో): తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయా..? ప్రభుత్వం విద్యు త్ సం స్థలనునడిపిం స్తుం దో అర్థం కాని పరిస్థితి దాపురించింది. నిజానికి ఒక్క విద్యుత్ రంగమే కాదు ఏ ప్రభుత్వరంగ సంస్థలను చూసినా ఇదే అనిపిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు చేయూతనిచ్చే భాధ్య తనుం చి పూర్తిగాతప్పు కొని ప్రజలపై భారం వేసి పాలన సాగిం చే కొత్త ఒరవడిలో పాలన సాగుతోంది. ఒక పక్క బహుళజాతీ కం పెనీలు, విదేశీ సంస్థలు, స్వదేశీ పెట్టుబడి, దళారీ సంస్థలకు పెద్ద ఎత్తున రాయితీలనుఇస్తూ వారిపల్లకీలను మోసే బాధ్య తలను ప్రభుత్వా లు నిస్సి గ్గుగా అమలుచేస్తున్నాయి. అసలు సామాన్యమానవుడు బ్రతికే పరిస్థితి లేనేలేదు. నిత్యం ప్రజలపై ఏదో ఒక రూపం లో పన్నులు, టాక్సలుబలవంతంగా ప్రభుత్వాలు వసూలు చేస్తూనే ఉన్నాయి. సం క్షేమ పథకాల ఎంగిలి మెతుకులు విసిరేస్తూపేదలను భ్రమల్లో ఉంచి నిత్యం పేదలపై కానరాని భారం మోపి సామాన్యు డి నడ్డివిరుస్తున్నారు. పైగాతమది సం క్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. పేదల బతుకు అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నట్లు తయారైంది.ఇప్ప టికే విద్యు త్ చార్జీలమూలంగా సామాన్యు డు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. రకరకాల చార్జీలపేరుతో, స్లాబుల పేరుతోయూనిట్ రేట్లు పెం చి దోపిడీ చేస్తున్న విద్యు త్ సం స్థలు కొత్తగా 'అడిషనల్కన్జప్షన్ డిపాజిట్ (ఏ సి డి) ప్రజల దగ్గరి నుం చి వసూల్ చేస్తున్నా రు. అర్థం పర్థం లేని ప్రజలకు అర్థంకాని పద్ధతుల్లో రకరకాల పేర్లతో ఈ వసూల్ ఎదేశ్చ గా సాగడం హేయమైన చర్య . రాష్ట్రం ఏర్పడినతర్వా త ఎన్న డూ లేనం త రికార్డ్ స్థాయిలో ఇటీవల కాలం లో విద్యు త్ చార్జీలు పెం చారు. గృహవినియోగదారులకు యూనిట్ కి 50 పైసలు, గృ హేతర వినియోగదారులకు యూనిట్ కి రూపాయిపెం చి బలవం తం గా ప్రజల దగ్గరనుం చి వసూల్ చేస్తున్నా రు. దీనికి తోడు అపరాద రుసుం పేరుతోమరొక దోపిడీకి ఈ సం స్థలు పూనుకుం టున్నా యి. సం క్షేమం పేరుతో ప్రభుత్వాలు అప్పు లు చేయడంవాటిని తీర్చేం దుకు తిరిగి ప్రజలపై భారం వేయడం చాలా దుర్మా ర్గం . విద్యుత్ సం స్థలు కొత్తగా తీసుకువచ్చి న ఏసీడీ చార్జీలకు వ్య తిరేకం గా ప్రజలు పోరాడాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుం ది. విద్యు త్సం స్థల దోపిడీకి వ్య తిరేకం గా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి. – వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఏమైంది..?ఉమ్మ డి రాష్ట్రం లో కరెం టు కష్టాలు ప్రస్తుతం తెలం గాణలో కనిపిస్తున్నా యి. తెలం గాణ రాష్ట్రం సాధిస్తేఅన్ని సమస్య లు తీరినట్లే అన్న కేసీఆర్ ప్రస్తుతం తెలం గాణాలో అమలవుతున్న కరెం టు కోతలకు ఏమిసమాధానం చెపుతాడో ప్రజలే ప్రశ్నిం చాలి. తెలం గాణాలో వ్య సాయం అం తా ఎక్కు వ విద్యు త్మోటార్లపై ఆధారపడిఉం ది. రాష్ట్రం లో 27 లక్షల వ్య వసాయ కనెక్షన్లు, 5 లక్షలకు పైగా ట్రాన్స్ ఫార్మర్లుఉన్నా యి. నిత్యం వ్య సాయానికి ఇచ్చే కరెం టు ఎప్పు డొస్తుం దో అర్థం కాక రైతన్న లు వారి మోటార్ల దగ్గరరాత్రి పగలు పడిగాపులు కాస్తున్నా రు. అధికారం కోసం కేసీఆర్ చెప్పి న మాటలు, ఇచ్చి న హామీలు అన్నీడొల్ల అని తేలిపోయిం ది. ఒక పక్క తమ పం టచేలో రైతన్న లు విద్యు త్ కోసం ఎదురుచూడటం , మరోపక్క చాలీ చాలని కరెం టుతో తమ విద్యు త్ మోటర్లు కాలిపోయి, మరో వైపు నీరు సరిపోక పం టలుఎం డిపోతున్న దయానీయ పరిస్థితుల్లో తెలం గాణా రైతాం గం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టోం ది. 24గం టల ఉచిత విద్యు త్ హామీ ను తుం గలో తొక్కి న కేసీఆర్ బీఆర్ ఎస్ పార్టీ పై రైతన్న లు తిరగబడాల్సినసమయం ఆసన్న మైం ది. వ్య సాయానికి సమయానుసారం విద్యుత్ కోసం రైతులు పోరాడాలని పిలుపునిస్తున్నామని కార్యదర్శి ఆజాద్ పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించాలి

ఖమ్మం గాంధీచౌక్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ,సిఐటియు, ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం పత్తి మార్కెట్ ముందు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కు వ్యతిరేకంగా బ్లాక్ డే పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర శ్రీని వాసరావు అధ్యక్షతన జరిగిన నిరసనసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 45 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 60 వేల కోట్లు తగ్గించి ,ఉపాధికి 30 వేల కోట్లు తగ్గించి ,ఆహార భద్రతకి 90 వేల కోట్లు తగ్గించి, పేదలకు కార్మికులకు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని వారు మండిపడ్డారు. ఈ కాలంలో కార్పొరేట్లకు 18 లక్షల కోట్లు రాయితీలు ప్రకటించిన మోడీ బిజెపి ప్రభుత్వం సామాన్యులకు ,పేదలకు, రైతులకు ,కార్మికులకు, బడ్జెట్ కేటాయించడంలో చిత్తశుద్ధి లేదన్నారు .అనేకమంది పేదలు ఆహార పదార్థాలు అందక ఆకలి చావులు చస్తుంటే ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సింది పోయి నిధులను తగ్గించి చట్టానికే తూట్లు పొడుస్తున్నారని వారు విమర్శించారు. వ్యవసాయ రంగం దేశానికి ప్రపంచానికి అన్నం పెడుతూ రైతులు దేశ అభివృద్ధికి సహకరిస్తుంటే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వాళ్లకు అప్పజెప్పాలని మోడీ చూస్తున్నాడని అందులో భాగంగానే గతంలో రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి బలవంతంగా రుద్దే ప్రయత్నం చేశాడని ఐక్యంగా రైతులు పోరాడి ఆ చట్టాలను రద్దు చేసినా ప్రమాదం వెంటాడుతూనే ఉందని వారన్నారు. కార్మికులకు బడ్జెట్ కేటాయించ కుండా కేంద్రమోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని వారన్నారు. ఉపాధికి ,ఆహారభద్రతకి, కార్మికులకు, 40% బడ్జెట్ కేటాయించాలని విద్య, వైద్యానికి 25 శాతం కేటాయించాలని వారు డిమాండ్ .చేశారు భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ఆల్ హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శ్రీనివాసురావు, పత్తిపాక నాగ సులోచన, షేక్ హిమామ్, పగడాల మోహన్ రావు, సిఐటియు 3 టౌన్ కన్వీనర్ ఎర్ర మల్లికార్జున్ , సిఐటియు త్రీ టౌన్ కో కన్వీనర్ వేల్పుల నాగేశ్వరరావు,రంగు హనుమంత చారి, పాశం సత్యనారాయణ, సోమనబోయిన వెంకటేశ్వర్లు,పెద్దోజు ఉపేంద్ర చారి, షేక్ మస్తాన్, హెచ్ వెంకటేశ్వరరావు,మచ్చ కృష్ణ భాష బోయిన ఉపేందర్, హెచ్ మల్లేష్, సరికొండ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

పినపాక, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ కోరారు. గురువారం కిష్టాపురం పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యున్నత నాణ్యత కల్గిన వైద్యం పైసా ఖర్చు లేకుండా అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. గ్రామాల్లో ఇంటింటి కంటి సర్వే చేపట్టామని, కంటి బాధితులంతా కంటి పరీక్ష శిబిరానికి వచ్చేలా స్థానిక ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక కృషి చేయాలన్నారు.ఎంపీటీసీ ఖాయం శేఖర్, సర్పంచ్ సుతారి సుశీల, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శృతి,తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకుల ముందస్తు అరెస్టు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ని పేదలందరికీ ఇల్లు ఇళ్లస్థలం సొంత జాగా ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు జరుగుతున్న చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా తిరుమలయపాలెం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు సిపిఎం మండల సీనియర్ నాయకులు రావుల వెంకటరామిరెడ్డి సిఐటి మండల కార్యదర్శి వశ పొంగు వీరన్న కొమ్ము నాగేశ్వరరావు లను ముందుస్తుగా పోలీసులు అరెస్టు చేశారు సొంత స్థానాల్లో ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మధిర తహసీల్దార్ బదిలీ

మధిర టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): మధిర తాసిల్దార్ గా నిధు లు నిర్వహిస్తున్న రాళ్ల బండి రాంబాబు బదిలీ అయ్యారు.ఖమ్మం కలెక్టరేట్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని 9 న ఛలో హైదరాబాద్ సందర్బంగా ముందస్తుగా బుదవారం రాత్రి కెవిపిఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐన తనను ఇంటి వద్ద పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి తెల్లవార్లు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచుకొని అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం అని నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో పేదల పక్షాన పోరాట ఆందోళన, నిరసన తెలియచేసే హక్కును ప్రభుత్వాలు హరించడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైన తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేసి తెలం గాణ రాష్టంలోని పేదలందరికి ఇండ్ల నిర్మాణం కోసం సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న మూడు జిల్లాల వాలీబాల్ క్రీడలు..

కరకగూడెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంల మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహిస్తున్న మూడు జిల్లాల స్థాయి,భద్రాద్రి కొత్తగూడెం,ములుగు, మహబూబాద్ జిల్లా వాలీబాల్ క్రీడలు మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం ఉన్నట్లు క్రీడ నిర్వాహకులు సమ్మక్క-సారలమ్మ దేవర బాల పోలెబోయిన వెంకట నర్సయ్య,పోలెబోయిన గోపాల్ ములుగు జిల్లా ఇంచార్జ్,పోలెబోయిన, అనంద్,దీలిప్, నర్సింహరావు, సావలం.కెశ్వరావు పోలెబోయిన రాజేంద్ర ప్రసాద్, సర్వేశ్వ రావు,తెలిపారు. మొదటి బహుమతి 20వేల రూపాయలు ద్వితీయ బహుమ తి 15 వేల రూపాయలు,తృతీయ బహుమతి 8000 రూపాయలు, చతుర్థ బహుమతి 5000వేలు ఇవ్వనున్నట్లు క్రీడ నిర్వాహకులు తెలిపారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నామ పర్యటన

ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో) : బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈనెల 10వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యలయం శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపింది. ఖమ్మం, వైరా, కొత్తగూడెం నియోజకవర్గాల్లో పర్యటించి, పలు శుభ కార్యక్రమాలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. ఇదే సందర్భంగా పలు కుటుంబాలను కూడా నామ పరామర్శిస్తారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని నామ కోరారు.

**ఖమ్మం కొత్తగూడెం**

## జనసేన మండల కమిటీ నియామకం

ఏన్కూరు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): తెలంగాణలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి వైరా నియోజకవర్గంలోని ఏన్కూరు మండల కమిటీను నియోజకవర్గ కోఆర్డినేటర్ సంపత్ నాయక్ గురువారం ప్రకటించారు. మండల కోఆర్డినేటర్ గా బొగ్గారపు శివకృష్ణ, కొవ్వూరి మహేష్, దామెర్ల అశోక్ కుమార్, చుంచు భాస్కర్, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గా మద్దెల పవన్ కళ్యాణ్, భాగం రవి, బీసీ సెల్ కోఆర్డినేటర్ గా పదిమల మురళీకృష్ణ, పసుపులేటి కృష్ణ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ గా బోజగాని సురేష్, ముక్తి సతీష్, మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ షేక్ యాకూబ్ పాషా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పాశం భరత్, బూరుగ రాము ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ అవకాశం కల్పించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్ నాయక్ కు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఏన్కూరు మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా పోరాడతామన్నారు.

## కూసుమంచిలో విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం

కూసుమంచి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):మండలంలో కంటి వెలుగు టీంలు మూడు నడుస్తున్నాయి అని డాక్టర్ ఎస్ కే జిలాని పాషా అన్నారు. జనవరి 19 నుంచి కూసుమంచి గ్రామంలో స్క్రీనింగ్ చేయబడిన 2016 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగింది అన్నారు. 316 ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాల్లో అనగా 169 కంటి పరీక్షలు ఇప్పటివరకు అగ్రహారం. జక్కేపల్లి. ఎస్సీ కాలనీ. పోచారం. కేశవాపురం. మునిగేపల్లి. కిష్టాపురం గ్రామంలో పూర్తి చేశామన్నారు. మొత్తము ఇప్పటివరకు ఏడు గ్రామపంచాయతీలో ముగిసిందన్నారు. నరసింహ గూడెంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందని. కూసుమంచి లో సోమవారంతో ఈ కార్యక్రమం ముగుస్తుంది అన్నారు. గ్రామపంచాయతీలో డాక్టర్ ఎస్ కే జీలాని భాష. సిహెచ్ఓ వలీయుద్దీన్. ఆప్తల్మిక్ రామానుజమ్మ. ఏఎన్ఎం వసంత. ధనలక్ష్మి. ఆశా కార్యకర్తలు రమ. రజిని. విజయకుమారి. మరియు డివో నందిని. గ్రామపంచాయతీలో విధులు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలి

మధిర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): మండల పరిధిలో పిహెచ్సి దెందుకూరు తరపున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమం ఖమ్మంపాడు రైతు వేదిక నందు శుక్రవారం ప్రారంభించారు. ఖమ్మంపాడు ప్రజలు 18 సంవత్సరాలు దాటిన వారు ఆధార్ కార్డు తీసుకొనివచ్చి కంటి పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలు ఉచితంగా పొందాలి అని పొందాలని పిహెచ్ఎస్ వైద్యులు డాక్టర్ పృధ్వీ తెలియజేశారు.అదేవిదంగా ఈ కార్యక్రమంనకు కావలిసిన అన్ని సదుపాయాలు గ్రామ సర్పంచ్ దొండపాటి రూపేణమ్మ వెంకటేశ్వరావు , ఎంపీటీసీ సామినేని సురేష్ క్యాంపుకు కావలిసిన అన్ని ఏర్పాట్లు చేపిస్తున్నారు. ప్రజలు ఎక్కువ మంది ఈ క్యాంప్ వినియోగించుకొనే విధంగా ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి గ్రామంలో ఐకేపీ జిపి అంగన్వాడీ ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి ఈ క్యాంప్ విజయవంతం చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో హెచ్ఇఒ యస్ గోవింద్ ,హెచ్ఎస్ కొండయ్య, ఎఎన్ఎమ్ భారతి ,జిపి సెక్రటరీ లు.కిరణ్ కోట సునీత , ఏఈఓ మేఘన ,ఆశ కార్యకర్తలు ,జిపి సిబ్బంది పాల్గొన్నారు.

### దశదిన కర్మకు హాజరైన.. టీడీపీ పినపాక నియోజకవర్గం నాయకులు చందా మధు..

కరకగూడెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తల్లి దశదినకర్మలకు పినపాక నియోజకవర్గం నాయకులు చందా మధు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తో సమావేశమై నియోజకవర్గంలో టిడిపి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తల్లినీ కోల్పోవడం అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి ఆ దేవుడు అండ ఎప్పుడు ఉండాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం టిడిపి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు

## సాయిబాబా గుడిలో మహా అన్నదాన కార్యక్రమం

మధిర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): సీనియర్ పాత్రికేయులు మువ్వా రామకృష్ణ చిన్న కుమారుడు మువ్వా సాయి పుట్టినరోజు సందర్భంగామధిర సాయిబాబా గుడిలో భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మువ్వా రామకృష్ణ కుటుంబంతోపాటు భక్తులు దేవిశెట్టి రంగారావు, నంబూరు శ్రీహరి,పల్లబోతుల ప్రసాద్, జర్నలిస్ట్ పసుపులేటి శ్రీనివాసరావు,కుర్ర అప్పారావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఏజెన్సీ గ్రామాల రోడ్లకు రూ.2 కోట్ల 30 లక్షలు నిధులు

పినపాక, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) : ఫిబ్రవరి నెల చివరి కల్లా పినపాక మండలంలో గ్రామ గ్రామంలో వీధి వీధిలో సీసీ బీటి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని పినపాక మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులుపగడాల సతీష్ రెడ్డి తెలిపారు. గురువారం బయ్యారం క్రాస్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పినపాక మండలంలోని మారుమూల గ్రామాల రోడ్ల కొరకు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు 2 కోట్ల 30 లక్షల రూపాయలను మంజూరు చేయించారన్నారు. నీళ్లు నిధులు నియామకాలు సంక్షేమం అభివృద్ధి అనే నినాదంతో పినపాక నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు సారధ్యంలో రాష్ట్రంలోనే ముందు స్థానంలో నిలిచిందన్నారు. పినపాక మండలానికి ఫైర్ స్టేషన్ సైతం మంజూరు అయిందన్నారు. మరికొద్ది రోజుల్లో మండల వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అడుగడుగున రోడ్ల నిర్మాణం జరుగుతుందని, మట్టి రోడ్డు అనేది కనిపించదని అన్నారు. నిరంతరం శ్రామికుడిలా కృషి చేస్తున్న విప్ రేగా కాంతారావుకు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ కు పినపాక మండల ప్రజల తరపున సతీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేసీఆర్ పాలన అంతా మోసపూరితం

- ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోస్యం



నల్గొండ, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి : తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలన అంతా మోసమని విమర్శించారు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నల్గొండలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తర్వలో నాలుగు జిల్లాల్లో తాను యాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. బైక్ యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని.. తొమ్మిదేళ్లలో కేసీఆర్ ఏం చేశారని ప్రజలను అడుగుతామని చెప్పారు. ''మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా? ఉద్యోగాలు వచ్చాయా? ఎన్ని ఇళ్లు కట్టారు? ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారు?'' కేసీఆర్ హామీలు ఎన్ని అమలయ్యాయో ప్రజలనే అడిగి తెలుసుకుంటామన్నారు. ఏఎంఆర్పీ కాలువ సొరంగం తీసి.. 500 కోట్లు ఖర్చు పెడితే బంగారుమయం అవుతుందని.. కానీ, చేయడం లేదని మండిపడ్డారు కోమటిరెడ్డి. ఈసారి ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ లో జరగాల్సి ఉందని.. అయితే.. కేసీఆర్ అప్పటిదాకా ఆగే అవకాశం లేదన్నారు. ఎందుకంటే, ఆ తర్వాత కొన్ని నెలలకే సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రాష్ట్రపతి పాలన విధిస్తారేమో అని ముందే కేసీఆర్ ఎన్నికలు వెళ్లొచ్చని అంచనా వేశారు. ఉమ్మడి నల్గొండ కాంగ్రెస్ లో ఎలాంటి విభేదాలు లేవన్న ఎంపీ.. బీఆర్ఎస్ లోనే గందరగోళం నెలకొందని విమర్శించారు. ఇక తనపై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ పాలన.. పైన పటారం లోన లొటారంలా ఉంటుందని ఆరోపించారు. బడ్జెట్ అంతా బోగస్ అని విమర్శించిన కోమటిరెడ్డి.. కేసీఆర్ గత బడ్జెట్ నే పూర్తిగా ఖర్చు పెట్టలేదన్నారు. అప్పులు వచ్చే పరిస్థితి లేదని కేటాయింపులు జీతాలకు, వడ్డీలకే సరిపోతున్నాయని చెప్పారు. 5 లక్షల కోట్ల అప్పు చేశారని.. దానికి వడ్డీ కట్టడమే సరిపోతోందని విమర్శించారు. జగదీష్ రెడ్డి సొంత ఊరులో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్న ఎంపీ.. ఈ విషయం తెలిసి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేద్దామని చూస్తే బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని.. ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నట్టు వివరించారు. స్థానిక విద్యాసంస్థల్లో సరైన వసతులు లేకపోవడంతో సొంత ఖర్చుతో వాటిని సమకూర్చుతున్నానని చెప్పారు. మహిళా జూనియర్ కాలేజీలో విద్యార్థులు ఒకటే బాత్రూంతో ఇబ్బంది పడుతుంటే కొత్తవి కట్టించామని తెలిపారు. ఆ అమ్మాయిల దగ్గరకి వెళ్తే తాను ఏం చేశానో చెప్తారని తనపై విమర్శలు చేసేవారికి చురకలంటించారు. హైదరాబాద్, విజయవాడ రోడ్డు విస్తరణపై కేంద్రంతో చర్చలు జరిపానని.. అక్కడ తమ ప్రభుత్వం లేకపోయినా మాట్లాడి రోడ్లను అభివృద్ధి చేయించానన్నారు. తనపై విమర్శలు చేసేవారికి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్న వెంకట్ రెడ్డి.. రాజశేఖర్ రెడ్డి హయాంలో బ్రిడ్జి తెప్పించానని గుర్తు చేశారు. అలాగే, మహాత్మాగాంధీ యూనివర్సిటీ తీసుకొచ్చానన్నారు. ఫ్లోరైడ్ నీళ్లతో బాధ పడుతున్నాం.. గ్రౌండ్ వాటర్ లేదని సొరంగం కోసం ఆనాడు శంకుస్థాపన చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. వంద కోట్ల రోడ్డు వేసి తానేం చేశానని అడుగుతారా? సిగ్గుందా? అంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.

శివాజీ నగర్ చౌరస్తాలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేశామని.. కొత్త కాలనీలు తప్ప మిగిలిన అన్నింటికీ రోడ్లు వేయించింది తాను కాదా అని ప్రశ్నించారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## జీపీసీకి బీఆర్ఎస్ డిమాండ్

- గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎంపీల నిరసన

వాస్తవాలు ప్రజల ముందుంచాలి: నామ డిమాండ్



ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో) : అదానీ అంశంపై ఆరో రోజు కూడా పార్లమెంట్ ఉభయ సభలు బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనతో హోరెత్తాయి. తక్షణమే సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి, కేంద్రం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు. కేంద్రం వైఖరికి నిరసనగా ఉభయ సభలను బహిష్కరించిన అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు నాయకత్వంలో పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఆమ్ ఆద్మీ ఎంపీలు కూడా ప్లకార్డులు పట్టుకుని ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ఎంపీలనుద్దేశించి మాట్లాడుతూ అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తు చేపట్టి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కేంద్రాన్ని కోరారు. ఆరు రోజులుగా బీఆర్ఎస్ ఎంపీలు దేశ ప్రజలకు సంబంధించిన కీలక అంశంపై చర్చ జరపాలని కోరుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. కోట్లాది మందికి సంబంధించిన కీలక అంశంపై చర్చ జరపాలని, విచారణకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాలని కోరుతూ నిరసన తెలియజేస్తున్నా కేంద్రానికి పట్టడం లేదన్నారు. ఈ అంశంలో కేంద్రం ఎందుకు భయపడి, వెనక్కిపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఏమి లేకపోతే ఎందుకు సభలో ఆదానీ అంశాన్ని చర్చించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి, పార్లమెంట్ ఉభయ సభల్లో అదానీ అంశాన్ని చర్చించి, ప్రజల్లోని అనుమానాలను నివృత్తి చేయాలని నామ డిమాండ్ చేశారు. ఎంతో మంది పేదలు కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎల్ఐసీ, బ్యాంకుల్లో తమ పిల్లల చదువులు కోసం, పెళ్ళిళ్లు, ఇతర అవసరానికి దాచుకున్నారని, ఇప్పుడీ సంక్షోభం వల్ల వారంతా తీవ్ర భయాందోళనలు చెందుతున్నారని నామ అన్నారు. వాస్తవాలు దేశ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని నామ పేర్కొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్



వరంగల్, ఫిబ్రవరి 9, మనం న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. పోలీస్, రెగార్డ్స్ సిబ్బంది సంక్షేమాన్ని దష్టిలో వుంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం నుండి రెండురోజుల పాటు నిర్వహించబడే ఈ కార్యక్రమములో పోలీసు సిబ్బందికి నిర్వహిస్తున్న కంటి పరీక్షల నిర్వహణ తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులు, కంటి వైద్యులను అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సిబ్బందికి కంటి అద్దాలు, మందులను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ అవసరమని ముఖ్యంగా కంటి సమస్యల పట్ల అశ్రద్ధ వహించవద్దని, ముఖ్యంగా సిబ్బంది, వారి కుటుంబాల్లో కంటి సమస్యలు బాధపడుతున్న కుటుంబ సభ్యులకు కంటి వెలుగు కార్యక్రమము ద్వారా పరీక్షలు నిర్వహించుకోవాలని పోలీస్ కమిషనర్ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ డిసిపి ఎంఎ బారీ, అదనపు డిసిపి సంజీవ్, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, ఉప వైద్యాధికారులు డాక్టర్లు చొక్కయ్య, మదన్మోహన్ ఏసిపి నాగయ్య, ఆర్ఐ లు నగేష్, భాస్కర్, యూనిట్ డాక్టర్ విద్యారెడ్డి తో పాటు ఇతర పోలీస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూములకు పట్టాలు ఇచ్చేందుకు నివేదికలు వేగవంతం చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు నివేదికలు వేగవంతం చేయాలనివి కారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం పోడు భూములపై సంబంధిత శాఖల అధికారులచే జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , డిఆర్ఓ అశోక్ కుమార్ లతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 426 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించడంతో వీటికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.2005 డిసెంబర్ 13 కంటే ముందు పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం యోచిస్తుందని దానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆయన తెలిపారు. 2005 సంవత్సరం కంటే ముందు నుండి పోడు భూముల్లో సాగు చేస్తున్నట్టుగా వచ్చే అర్జీలకు గ్రామ పెద్దల అవిడేవిట, రేషన్ కార్డు వివరాలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. అటవీ సంపదనను కాపాడాల్సిన బాధ్యతను గుర్తెరిగి అధికారులు ఇకపైన అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూముల ప్రక్రియను ఈనెల 13 నుండి 17 వరకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజి, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి, తాసిల్దార్లు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని చేరుకోవాలంటే..

ఆత్మవిశ్వాసం, కష్టపడే స్వభావం ఉండాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్, ఫిబ్రవరి 9: మనం ప్రతినిధి: ఆత్మవిశ్వాసం, కష్టపడే స్వభావం ఉంటే ఏదైనా సాధ్యమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. గురువారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు గ్రూప్-2,3,4 ఉద్యోగాల కొరకు అంబేద్కర్ భవన్ లో మూడు నెలల పాటు నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలు వేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఒకే సంవత్సరంలో 96 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కృషి చేస్తుందని, ఇట్టి సువర్ణ అవకాశాన్ని అందిపుచ్చుకొని మంచి ఉద్యోగాన్ని స్వంతం చేసుకునేందుకు ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ కేటగిరీలో ఉన్న ఉద్యోగాల నిమిత్తం 25 లక్షల మంది సిద్ధమవుతున్నారని, పోటీకి భయపడకుండా ముందుకు వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు. విశ్వాసంతో ఏదైనా సాధించాలనే తపన ఉంటే మన ముందు ఉండే సమస్యలు ప్రతిది చిన్న విషయమేనని, విశ్వాసంతో ముందుకెళితే ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. విద్యాభ్యాసం ఎక్కడ చేశామనేది ప్రామాణికం కాదని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో కొనసాగుతున్న వారు కూడా ఉన్నారని కలెక్టర్ గుర్తు చేశారు. పోటీ పరీక్షల్లో ఉన్న వారందరూ ఒకటేనని, నన్ను నేను మలుచుకోవాలని, నాకంటూ ఒక విలువ రావడానికి కష్టపడాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

**మీ కల (డ్రీమ్) పెద్దగా ఉండాలి: జిల్లా కలెక్టర్**

ఆర్థిక సమస్యలతో పాటు ఎన్ని సమస్యలు వచ్చినా మీ లక్ష్యాన్ని అధిగమించి విజయం వైపు పయనించినప్పుడే మీ కల సార్థకమవుతుందని కలెక్టర్ అన్నారు. చదువు అనేది నిజాయితీగా ఉండాలి తప్ప , చదువులో నటిస్తూ.. మనల్ని మనం మోసం చేసుకోకూడదని కలెక్టర్ హితవు పలికారు. మన లక్ష్యానికి ఇబ్బంది కలిగించే స్నేహితులను దూరం పెట్టాలని, ఉపయోగపడే వారిని దగ్గర తీయాలని సూచిస్తూ.. ఎప్పుడూ సబ్జెక్టులోనే జీవించాలని, ఎప్పుడు వాటిపైనే చర్చ ఉండాలని అదే మన సిలబస్ అయ్యి ఉండాలని అప్పుడే మా లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ అన్నారు. అలాగే మొబైల్ వాడకాన్ని పూర్తిగా పక్కకు పెట్టాలని అప్పుడే చదువుకోవడానికి ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన సూచించారు. కసి, పట్టుదలతో చదివితే ఉద్యోగ సంపాదన సమస్యే కాదని కలెక్టర్ అన్నారు. శిక్షణ సమయంలో బోధిస్తున్న పాఠ్యాంశాలను బట్టీపట్టీ చదివడం కాకుండా సబ్జెక్టులను సమగ్రంగా అర్థం చేసుకొని చదువుకోవాలని సూచించారు. పరీక్షల్లో నేర్చుకునేవి పూర్తిగా చేయాలని, నేర్చుకోలేనివి అంచనా వేసి రాసేలా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగ నియామకాలు చాలా పారదర్శకంగా, పకడ్బందీగా జరుగుతాయని అపోహలకు తావు ఇవ్వొద్దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, ఏఎస్ డబ్ల్యూఓ లు ఉమాపతి, వీరానందం, ఎంపీడీవో సత్తయ్య, శ్రీ అనంత పద్మనాభ కళాశాల అధ్యాపకులు సోమయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పరిశీలించిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో) : ఖమ్మం వీడీఓస్ కాలని నందు నితనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సందర్శించారు. ఆయా దుకాణం దారులతో మంత్రి పువ్వాడ మాట్లాడారు. అన్ని సదుపాయాలు ఒకే వద్ద ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పార్కింగ్ కి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని, త్రాగునీరు, విద్యుత్ ఏర్పాట్లకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే మార్కెట్ ను మంత్రి కేటీఆర్ చేతుల మీదగా లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.వారి వెంట పాల్గొన్న మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్‌లను ఓబీసీ జాబితాలో చేర్చండి

జాతీయ బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేసిన

ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్



వికారాబాద్, ఫిబ్రవరి 9, మనం ప్రతినిధి ; వీరాశైవ లింగాయత్ లను ఓబీసి జాబితాలో చేర్చాలని వికా రాబాద్ జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ కమిషన్ మెం బెర్ శుభప్రద్ పటేల్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్ రాజ్ గంగారాం అహిర్‌ని ఎంపీ బీబీ పాటిల్ తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమిషన్ మెంబెర్ శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ జాబితాలో ఉన్న తమను ఓబీసీ జాబితాలో చేర్చనందున, విద్య, ఉద్యోగా వకాశాలు కోల్పోతున్నామని, తక్షణం ఓబీసీ జాబితా లో చేర్చి న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచి ఇప్పటి వరకు ఓబీసీ జాబితాలో చేర్చాలని మూడు సార్లు సిఫారసు చేసిందన్నారు. దీని పై జాతీయ బీసీ కమిషన్ 2021 డిసెంబర్ 22న విచారణ చేపట్టిందన్నారు. అప్పుడు తెలంగాణ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి నివేదికను అందజేసినట్లు శుభప్రద్ పటేల్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాకాంత్ పాటిల్, మల్లికార్జున్ పాటిల్, నేతి మహేశ్వర్ మధుశేఖర్, శంకర్ పటేల్ మరియు వీరాశైవ లింగాయత్ సమాజం నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న ప్రతి విద్యార్థి ఉపకార వేతనానికి నమోదు కావాలి




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్: హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న ఎస్ సి ,ఎస్ టి విద్యార్థులందరికీ ప్రీ, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి హాస్టల్లో ఉంటూ పాఠశాలలు, కళాశాలలో చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రీ ,పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదుపై సంక్షేమ అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల తహసిల్దార్లు తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్ సి ,ఎస్ టి విద్యార్థులందరూ స్కాలర్షిప్ కోసం నమోదయ్యే ప్రక్రియ ఫిబ్రవరి 20 పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులందరూ మిషన్ మోడ్‌లో పనిచేయాలని ,అప్పుడే విద్యార్థులందరికీ స్కాలర్షిప్లు వస్తాయని అన్నారు. ముందుగా ప్రత్యేక అధికారులు వారి పరిధిలో ఉన్న హాస్టల్లలో చదువుతున్న ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులను గుర్తించి ఒక జాబితాను తయారు చేయాలని తెలిపారు. విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాలను కూడా సంబంధిత వార్డెన్లు, తాహసిల్దారులు, ప్రత్యేక అధికారులపై ఉందని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రీ, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ ల అనంతరం బీసీ, మైనార్టీ సంక్షేమ విద్యార్థుల ఉపకార వేతనాల నమోదు చేయించే కార్యక్రమాన్ని చేపడతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముందుగా విద్యార్థుల ఆధార్, కులము,ఆదాయము, బ్యాంక్ అకౌంట్, ఫోటో సేకరించాలని అన్నారు .విద్యార్థుల బోనఫైడ్ ధ్రువపత్రాలను స్కూల్, కళాశాలల యాజమాన్యం జారీ చేయాలని ఆదేశించారు. కులము, ఆదాయ ధ్రువ పత్రాల జారీలో తహసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ మొత్తం ప్రక్రియకు ప్రత్యేక అధికారులు నాయకత్వం వహించి పూర్తి చేసేలా చూడాలని చెప్పారు. ఆయా హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రత్యేకంగా జాబితా తయారు చేయాలని, ఎవరైనా ఇతర మండలాలు, జిల్లాల నుండి వచ్చినట్లయితే ఆయా మండలాల అధికారులకు, హాస్టల్ వార్డెన్సు కు తెలియజేసి వారి వివరాలను కూడా తెప్పించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నట్లయితే మొబైల్ ఆధార్ కిట్ ను తీసుకువెళ్లి అక్కడే వారికి ఆధార్ కార్డ్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈడీఎం చంద్రశేఖర్ ను ఆదేశించారు. డిజిటల్ ఫోటోలు తీయించడం, వారు స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకునే విధంగా చూసే పూర్తి బాధ్యత హాస్టల్ వార్డెన్లు పై ఉందని తెలిపారు. స్కాలర్షిప్ల కోసం వచ్చిన దరఖాస్తుల ను డేటా ఎంట్రీ చేయించాలని, ఇందుకు గాను ఆయా మండలాలలో లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడే నమోదు చేయించాలని చెప్పారు. విద్యార్థులు సమర్పించే ధ్రువపత్రాలు, ఇతర విషయాలపై ప్రొఫార్మాలను రూపొందించడం జరిగిందని, వాటిని వెంటనే మండలాలకు ,హాస్టళ్లకు పంపించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్కాలర్షిప్లు ఇవ్వడం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా స్కాలర్షిప్ కు నమోదయ్యేలా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అకౌంట్ పొందెందుకు ఎలాంటి డిపాజిట్ లేకుండా జీరో అకౌంట్ ప్రారంభించేలా అందరూ బ్యాంక్ మేనేజర్ లకు అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని ఎల్డిఎంను ఆదేశించారు. దరఖాస్తులు ఆయా పాఠశాలలు, కళాశాలలో స్థాయిలో పరిశీలన పూర్తయిన తర్వాత అప్లోడ్ చేయాలని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ విషయమై మండల స్థాయిలో వెంటనే సమావేశం ఏర్పాటు చేసి తెలియజేయాలని, స్కాలర్షిప్లపై ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని ప్రత్యేక అధికారులకు చెప్పారు. స్థానిక సంస్థలు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రీ,పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు నమోదు చేసేంపుకు అవసరమైన ధ్రువపత్రాలు ,ప్రక్రియ గురించి వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మండలాల ప్రత్యేక అధికారులు, ఎస్సీ సంక్షేమ అధికారి పాండు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తహసిల్దారులు, హాస్టల్ సంక్షేమ అధికారులు ,విద్యాశాఖ అధికారి యాదయ్య ,ఎంఈవోలు, తదితరులు హాజరయ్యారు.

# విజయవంతంగా ముగిసిన ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) 3వ రాష్ట్ర మహాసభలు

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): ప్రగతిశీల మహిళాసంఘం (పిఒడబ్లూ) 3 వ రాష్ట్ర మహాసభలు 7, 8 తేదీలలో విజయ వంతంగా ముగిసాయి. ఈ మహాసభలు విజయ వంతంగా జరగడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సంధర్భంగా కామ్రేడ్ వి. సంధ్య మహాసభల విశేషాలు తెలుపుతూ... ఆదివాసీలు తరతరాలుగా దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని, ఈనాడు తెలంగాణలో వాళ్ళు చేస్తున్న పోరాటాలు మొత్తం సమాజానికి మార్గం చూపుతాయని భావిస్తున్నామని చెప్పారు. అడవులను కబ్జా చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు అటవీ హక్కుల చట్టాన్ని మోడి ప్రభుత్వం మార్చి వేస్తున్నదని, కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములను బలవంతంగా గుంజు కుంటున్నదని, బడా పారిశ్రామిక వేత్తల కోసం మహిళలు,ఆదివాసీలపై అత్యంత పాశవికంగా దాడి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెటనే ఆదివాసీ జాయింట్ పట్టాలివ్వాలని, అప్పడివరకు హరిత హారం మొక్కలు నాటనివ్వవద్దని పిలుపునిచ్చారు. విప్లవ పోరాటాలలో చింతా లక్ష్మి, సుశేనా, రంగవల్లి, లలితక్క,శాంతక్క, సుజాతక్క తదితరులు అమరత్వం పొందారని అమరులు చూపిన బాటలో ఆదివాసీల హక్కులకోసం పోరాడాలని ఈ మహాసభలలో నిర్ణయించుకున్నామని



సంధ్య చెప్పారు.పి.ఓ.డబ్ల్యుఅధ్యక్ష, కార్యదర్శులుగా వి. సంధ్య, బి.సుభద్ర ఎన్నిక : ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర మూడో మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా కామ్రేడ్ వి. సంధ్య. ఉపాధ్యక్షు లుగా ఎం.సరళ ఆగబోయిన నర్సక్క, ప్రధాన కార్యదర్శిగా ఆ.సుభద్ర సహాయ కార్యదర్శిగా ఉకే పద్మ,ఏ. నిర్మల,కోశాధికారిగా సుగుణతోపాటు 25 మంది కార్యవర్గ సభ్యులను మహాసభ ఎన్నిక చేయటం జరిగింది.మహాసభలలో దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.- పురుషాధిపత్యం, అసమానతలు, వివక్షతలకు వ్యతిరేకంగా, స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలని మహాసభ తీర్మానించింది.- పోడు భూములు సాగుచేస్తున్న ఆదివాసీలపై, మహిళ లపై ఫారెస్టు,పోలీసులు సాగిస్తున్న దాడులు, అమానవీ య చర్యలను ఆపివేయాలని, ఏజెన్సీలో జరుగుతున్న ఘర్షణలకు కేసీఆర్ ప్రభుత్వం బాధ్యత వహించాలనీ, ఆదివాసీ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఫారెస్టు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ...పోడు భూములకు ఎఫ్.ఆర్.ఏ. చట్టం ప్రకారం పట్టాలివ్వాలని మహాసభ డిమాండ్ చేసింది. శతాబ్దాల చరిత్ర కలిగిన మహబూ బాబాద్ జిల్లా దొరవారి తిమ్మాపురం ఆదివాసీ గ్రామాన్ని తరలించటానికి ప్రభుత్వాధికారులు చేస్తున్న ప్రయత్నాలను మహాసభ తీవ్రంగా ఖండించింది. తరళింపు ప్రయత్నాలను విరమించుకొని ఆగ్రామానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తున్నది. - సమాజంలో స్త్రీల పట్ల వివక్ష కొన సాగుతున్నది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో, వివిధ పనుల్లో వున్న స్త్రీ-పురు షుల మధ్య వేతనాలలో తేడాలున్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ సమాన, కనీస వేతనాలు అమలుచేయాలని తీర్మానం జరిగింది.- బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు హిందుత్వ బ్రాహ్మణీయ ఆధిపత్యాన్ని, ఫాసిజాన్ని అమలు చేసేందుకు చర్యలను దేశంలో, రాష్ట్రంలో మహిళలపై తిరోగమన భావజాలం రుద్దుతున్నారని ఫలితంగా స్త్రీలపై దాడులు,అత్యాచారాలు, వేధింపులు,హత్యలు జరిగుతున్నాయి. పరువు హత్యలు, లవ్'జీహాదీ, ఘర్ వాపసీ పేరున సాగుతున్న దాడుల పై పోరాడాలని సభ తీర్మానించింది. ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు యం.సరళ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆగబోయిన నర్సక్క,సహాయ కార్యదర్శి ఊకె పద్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జు క్రిష్ణవేణి,చిన్నం లక్ష్మి, జిల్లా నాయకురాలు శివ్వారపు శారద తదితరులు పాల్గొన్నారు.

## శక్తి ధర్ కంపెనీ వారి విఘ్నేష్ వెరైటీ మిరప విత్తనాలు రైతు ఇంటి కాసుల పంట

గార్ల, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి ): శక్తి ధర్ కంపెనీ వారి విఘ్నేష్ వెరైటీ మిరప విత్తనాలు వాడిన రైతుల ఇంట కాసుల పంట పండుతున్నదని ఆ కంపెనీ ఆర్ఎం బోడ అనిల్ పేర్కొన్నారు. గురువారంనాడు గార్ల మండల పరిధిలోని ఆంగోత్ తండ గ్రామంలోని ఏ.గోగ్యా మిరప పంట చేలలో శక్తి ధర్ వారి విఘ్నేష్ వెరైటీ మిరప పంట ఆగ్రోస్ రైతు సేవా కేద్రం-2 ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కంపెనీ యాజమాన్యం ఈ రకం మిరప పంట గురించి రైతును అడగగా ప్రస్తుతం మిరప పంటలో వస్తున్న నల్ల తామర పురుగు, వేరుకుళ్ళను మరియు వైరస్ తెగుళ్లను బాగా తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందని రైతు తెలిపారు. ఈ విఘ్నేష్ వెరైటీ మిరప విత్తన రకం గురుంచి తెలుసుకొన్న రైతు ఈ సంవత్సరం 3 ఏకరాలలో ఈ విత్తనం సాగు చేయడం జరిగిందని ఇతర హైబ్రిడ్ మిరప రకాల కంటే ఈ విత్తనం చాలా బాగున్నదని ఎకారాకు 35 నుండి 40 క్వింటాల మిరప దిగుబడి వచ్చిందని రైతు గోగ్యా తెలిపారు.వచ్చే సంవత్సరం కూడా ఈ హైబ్రిడ్ రకం విత్తనమే వేస్తామని పరిసర ప్రాంత రైతులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమానికి రైతులు పాల్గొని విఘ్నేష్ వెరైటీ మిరప విత్తనాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. వచ్చే సంవత్సరం పంట చూసిన వారు తోటి రైతుల కు కూడా ఈ విత్తనం సామర్థ్యం గురుంచి తెలిపి ఎక్కువ మంది రైతులు సాగు చేసేలా చూస్తామని తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ఆర్ఎం బోడ అనిల్, ఆగ్రోస్ రైతు సేవా కేద్రం-2 ప్రొపరేటర్ మాలోత్ గిరి(రమేష్) రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): ఉత్తమ సేవలందించే తపాల శాఖ సౌకర్యాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వరంగల్ డివిజన్ సూపరిండెంట్ నరసింహస్వామి అన్నారు, గురువారం రోజున పెద్దవంగర మండల కేంద్రంలో గల పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి అక్కడ బీపీఎం లతో మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ అన్నింటిలో ప్రతి ఒక్కరూ ఖాతాలు తెరిచే విధంగా ప్రజలందరినీ చైతన్యవంతులను చేయాలని అందుకోసం పోస్ట్ ఆఫీస్ అధికారులందరూ తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు, ఈ సందర్భంగా వచ్చినటువంటి వరంగల్ డివిజన్ సూపరిండెంట్ నరసింహస్వామికి పోస్ట్ ఆఫీస్ తరపున శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఐపీఓ ఎల్ సైదా, ఎస్పిఎం వై యుగంధర్ రెడ్డి, చౌహాన్, చైతన్య, ఎండి ముజీబుద్దిన్, భద్రయ్య చారి తదితరులు ఉన్నారు.

## వివాహానికి మహోత్సవానికి హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులు

పెద్దవంగర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): నూతన వధూవరులను పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు ఆశీర్వదించారు, గురువారం రోజున మండల ఎంపీడీవో ఆఫీస్ నందు అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న చీకటాయపాలెం గ్రామానికి చెందిన బూర్గుల అనిల్మౌనిక ల వివాహ మహోత్సవానికి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ, ఉపాధ్యక్షులు జాటోత్ సుధాకర్, తులసి వేణు, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులు సుదగాని యాకన్న, రాయారపు రాజు, యాసారపు భాస్కర్, చింతల ఐలయ్య, జలగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



పెద్దవంగర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): పేదింటి ఆడపిల్లల మేనమామ కట్నంగా కెసిఆర్ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్ అందించారు, గురువారం రోజున మండలంలోని గంట్లకుంట గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గ్రామంలోని రావుల యాదమ్మ మరియు చింతకింది దుర్గమ్మలకు లక్ష 116 వేల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ లష్కర్, కారోబార్ పాల వెంకటస్వాములు, వీఆర్ఏ గొప్ప శ్రీనివాస్, రావుల అంజయ్య, చింతకింది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు కృషి చేయాలి

తొర్రూరు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచు కొని ప్రణాళికా బద్ధంగా లక్ష్యసాధనకు కృషి చేయాలని ఆర్డీఓ ఎల్ .రమేష్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ జె. రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో ప్రసంగించారు.జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగితేనే ఆశించిన గమ్యాన్ని చేరుకుంటారని తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను చేరవచ్చన్నారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ను పెంపొంది ంచుకోవాలని సూచించారు.చిన్నతనం నుంచి విద్యార్థులు దేశభక్తిని, సామాజిక సేవాభా వాన్ని అలవర్చుకోవడం వల్ల దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. విద్యార్థుల భవితవ్యంపై గురువుల ప్రభావం ఎంతో ఉంటుందని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత




అధ్యాపకులదేనని చెప్పారు.అనంతరం విద్యా ర్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.వీడ్కోలు పొందిన సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను వివరించారు. చివరగా తోటి స్నేహితులు, పాఠాలు చెప్పిన గురువులతో ఫోటోలు దిగి జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు సాగర్, శ్రీనివాస్, ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తొర్రూర్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్): పీ ఆర్ టీ యూటీ ఎస్ (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ) 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవా రం తొర్రూరు డివిజన్ కేంద్రం లోని సంఘ కార్యాలయంలో పీ ఆర్ టీ యూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పీ ఆర్ టీ యూ మండల అధ్యక్షుడు జినుగ విప్లవ్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘ అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత (రిటైర్డ్ ) ఉపాధ్యాయులు కొల్లవజ్జల సోమయ్య మరి యు పులి వెంకట సోములు ను సన్మానించా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పీ ఆర్ టీ యూ సంఘం ఆవిర్భావం నుండి ఉపాధ్యాయ ల కు సంబంధించిన అనేక సమస్యలను సాధించామని, పీ ఆర్ టీ యూ సంఘం గత 52 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల యొక్క సమస్యలు పరిష్కరిస్తూ ఉపాధ్యాయుల ఆశీస్సులు పొంది మేటైన సంఘంగా నిలిచిందని, ముందుగా చెప్పి జీవోలు తెచ్చిన ఏకైక సంఘం పిఆర్టియు మాత్రమే నని, నిన్నటికి నిన్న పి ఆర్ సి 30% ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు తీసుకువస్తేనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో



ఓటు అడుగుతామని ఛాలెంజ్ చేసి బదిలీలు పదోన్నతులు తీసుకువచ్చాము అని,ఉపాధ్యా యుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పి ఈ టీ పండిట్ ఉపాధ్యాయుల సమస్యను త్వరలో పరిష్కరి ంప చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎస్ ఉపాధ్యాయులకు అండగా ఉండి సీపీఎస్ అబాలిష్ చేయిస్తామని తెలిపినారు. 317 జీవో ద్వారా స్థానికులు స్థానికేతరులు అయిన సందర్భంగా భవిష్యత్తులో ఖాళీల ద్వారా వారిని సొంత జిల్లాకు తీసుకురావడానికి సంఘం ఎల్లవేళలా ముందుంటుందని తెలియజేశారు. బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత కొరకై హెల్త్ కార్డు సమస్యను పొందుపరిచారని త్వరలో మంచి ఈ .హెచ్ . ఎస్ పథకం రానుందని తెలిపారు.మండల శాఖ ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం, గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు పల్లా వేణు మాధవ రెడ్డి, రాష్ట్ర బాద్యులు చీకటి వెంకన్న, దుబ్బాక శ్రీధర్ రెడ్డి, భూసాని సోమయ్య,పెరు మాండ్ల రమేష్, అక్కిరెడ్డి జయపాల్ రెడ్డి, కొండం వసుందర్, ఎర్ర నర్సిరెడ్డి, లంకల యాదవ రెడ్డి రాయిపెల్లి యాకయ్య, ,పరీదుల వెంకటేశ్వర్లు,.నాగ య్య,, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన లేని వ్యవసాయ కరెంటు

బెజ్జంకి, ఫిబ్రవరి 09, మనం న్యూస్ః 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతూనే వరినాట్లు వేసినపుడు 9 -12 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా ఇచ్చి ఇప్పుడు సమయపాలన లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు కోతలు విధిస్తూ రైతులను ఆగం చేస్తున్నారని, వైరస్ తెగులు బారిన పడిన నాటుకు నీటిని తగ్గించి ఎండబెట్టి కొద్ది పచ్చపడగా నీటిని పెడదామంటే కరెంటు కోతల వలన నీరు అందడం లేదని రైతన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఒకేసారి అన్ని ఫీడర్లకు విద్యుత్ సరఫరా చేయడం వల్ల లో వోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయని, ఫీజులు మాడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బెజ్జంకి మండలంలోని బేగంపేట సబ్‌స్టేషన్ ముందు రైతులతో కాంగ్రెస్ శ్రేణులు గురువారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తున్నామని చెప్తూనే వ్యవసాయానికి క్షేత్ర స్థాయిలో మాత్రం విద్యుత్ సరఫరా నిలిపివేయడం సిగ్గుచేటన్నారు.

విద్యుత్‌సరఫరా లేక బోర్లు ఆగిపోయి నీళ్ల రాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, లక్ష్మీపూర్ గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల సంపత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర హరీష్, ముక్కిస శ్రీనివాస్‌రెడ్డి, చిలువేరి రాజురెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, చంద్రారెడ్డి, మహేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, పల్లె రాజరెడ్డి, పాకాల కిరణ్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## సరస్వతి పుత్రుడు నిరాహారయోగి

**-అష్టకాల నరసింహ రామశర్మ గుండెపోటుతో మృతి**

చిన్నకోడూరు, ఫిబ్రవరి 09, మనం న్యూస్ః సరస్వతి పుత్రడు నిరాహారయోగి అనంతసాగర్ సరస్వతి దేవి ఆలయ రూపకర్త అష్టకాల నరసింహ రామశర్మ బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కవి, గొప్ప అవధాని, పండితుడు ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుడు నరసింహ శర్మ. వేలాది మంది శిష్యులను వైదికంగా తయారుచేసి ఎంతో మందికి వైదిక బ్రహ్మగా నిలిచిన ఆయన మృతితో అనంతసాగర్ గుట్టలు మూగబోయాయి. 500కు పైగా యజ్ఞ యాగాలను నిర్వహించి ఎన్నో దేవాలయాల నిర్మాణాలకు ప్రతిష్టాపన చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. 1943 అక్టోర్ 7న ఆయన జన్మించారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నేడు ఉదయం 11 గంటలకు అనంతసాగర్ సరస్వతి క్షేత్రం సమీపంలో సరస్వతి పుత్రుని అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు వారి పోషకాహార సేవ

కొండపాక, ఫిబ్రవరి 09, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు వారు ఉదయం పోషకాహార సేవను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ప్రతినిధులు రాజు, హరిబాబు, అమరేందర్‌లు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని స్వామి వివేకానంద చెప్పిన స్ఫూర్తితో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో నెలకు సరిపడా పోషకాహార పానీయ సేవను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కొండపాక, ఫిబ్రవరి 09, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లిలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ఈజీఎస్ కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్ గురువారం పంపిణీ చేశారు. బొబ్బాయిపల్లి గ్రామానికి చెందిన కన్నమైన వెంకటేష్‌కు రూ. 40 వేలు, దండగుల రేణమ్మకు రూ. 25 వేలు, చింతల బిక్షపతికి రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి.ఆపదలో ఆదుకున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ రమ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డమైన రమేష్, కోల రవిందర్, బైకని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**-రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్**

కొండపాక, ఫిబ్రవరి 09, మనం న్యూస్ః ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చివేయాలని మాట్లాడిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్ అన్నారు. గురువారం కుకునూరుపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చేయాలనడం సహించరాని విషయమన్నారు. రేవంత్‌కు మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడి బాధ్యతాయుతమైన ఎంపి స్థానంలో ఉన్న ఆయన టెర్రరిస్టులా మాట్లాడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపి, కాంగ్రెస్ నాయకులు విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంగోల్ సర్పంచ్ కిరణ్‌కుమార్ చారి, మాత్‌పల్లి సర్పంచ్ మహిపాల్, మేదినీపూర్ సర్పంచ్ దశరథం, తెరాస పార్టీ సీనియర్ నాయకులు కోల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి గురుదత్త పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

దౌల్తాబాద్, ఫిబ్రవరి 09, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధి లోని దొమ్మాట గ్రామంలో శ్రీ చాముండేశ్వరి గురుదత్త పీఠం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామచరణ్ శర్మ గురూజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈనెల 11 నుండి 14వ తేదీ వరకు మండల క్రికెట్ టోర్నమెంట్‌లో 14 గ్రామాలు ఆడనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ విజేతకు రూ. 22, 222లు, రన్నర్‌కు రూ. 11, 111లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట, గాజులపల్లి సర్పంచ్‌లు పూజిత వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ దొమ్మాట ఉప సర్పంచ్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నంగునూరు, ఫిబ్రవరి 09, మనం న్యూస్ః నంగునూరు మండల పరిధిలోని నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. డిఈఓగా వైష్ణవి, డిప్యూటీ డిఈఓగా సంజయ్, ప్రధానోపాధ్యాయులుగా రాజేష్‌లు వ్యవహరించారు.ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యా యులు తరగతి గదిలో బోధించే విధానం, విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడంలో భాగంగా చదువు నేర్పించే విషయంలో ఉండాల్సిన తీరు ఎం తో కష్టమని వారు వివరించారు. అయినప్పటికి విద్యార్థులకు తమకు సహక రించారని, చక్కగా పాఠాలను బోధించగా శ్రద్ధగా విన్నారని తెలిపారు. అనంతరం ఆయా విషయ బోధకులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూలిన ఆసీస్

**• 177 పరుగులకు ఆలౌట్ • అదరగొట్టిన భారత బౌలర్లు • మొదటి రోజు భారత్ స్కోరు 77/1**



నాగ్‌పూర్: బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలి యాతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ మొదటి రోజు ఆట ముగిసింది. టాస్ నెగ్గిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకొంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ తన తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులకే కుప్పకూలింది. అనంతరం మొదటి రోజు ఆట ముగిసేసమయానికి టీమ్‌ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 77 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (56) దాదాపు రెండేళ్ల తర్వాత టెస్టుల్లో అర్ధశతకం బాదాడు. తొలి రోజు మరో ఏడు బంతుల్లో ముగుస్తుందనగా.. కేఎల్ రాహుల్ (20) మర్ఫీ బౌలింగ్‌లో కాట్ అండ్ బౌల్ అయ్యాడు. దీంతో 76 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజ్‌లో రోహిత్‌తో పాటు నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన రవిచంద్రన్ అశ్విన్ ఉన్నాడు.

**జడ్డూ మాయ.. అశ్విన్ అనుభవం**

నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కు అనుకూలమని అంతా అంచనా వేశారు. కానీ, అనూహ్యంగా భారత పేసర్లు షమీ (1/18), సిరాజ్ (1/30) ఆరంభంలోనే ఆసీస్ ఓపెనర్లు ఖవాజా (1), డేవిడ్ వార్నర్ (1)ను ఔట్ చేసి టీమ్‌ఇండియాకు బ్రేక్ ఇచ్చారు. ఆ తర్వాత స్పిన్నర్లను రంగంలోకి దింపిన కెప్టెన్ రోహిత్ ఫలితం రాబట్టాడు. లబుషేన్ (49: 123 బంతుల్లో), స్టీవ్ స్మిత్ (37: 107 బంతుల్లో) కాసేపు అడ్డుపడినా.. భారత బౌలర్ల దెబ్బకు ఆసీస్ 200లోపే కుప్పకూలింది. ఈ క్రమంలో రవీంద్ర జడేజా (5/47) ఐదు వికెట్ల ప్రదర్శన చేయగా.. అశ్విన్ (3/42) దెబ్బకు ఆసీస్ హడలెత్తిపోయింది.

**రెండో రోజు నిలబడితే చాలు..**

కాస్త ఓపికగా క్రీజ్‌లో నిలబడటంతో పాటు అవసరమైన సందర్భంలో దూకుడు ప్రదర్శిస్తే మాత్రం పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదని ఇప్పటికే లబుషేన్, స్టీవ్ స్మిత్, అలెక్స్ క్యారీతో పాటు భారత కెప్టెన్ రోహిత్ శర్మ నిరూపించారు. ఇంకా మరో 100 పరుగులు మాత్రమే వెనుకబడి ఉన్న టీమ్‌ఇండియా రెండో రోజు మొత్తం బ్యాటింగ్ చేస్తే తొలి టెస్టులో పై చేయి సాధించడం కష్టమేం కాదు. ఆసీస్‌పై కనీసం 200 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధిస్తే మాత్రం భారత్ విజయాన్ని ఆపడం ఎవరి తరమూ కాకపోవచ్చు. తొలి రోజే స్పిన్‌కు అనుకూలంగా మారిన నాగ్‌పూర్ పిచ్.. గడిచే కొద్దీ స్పిన్నర్ల పాలిట స్వర్గధామంగా మారుతుండడంలో సందేహం లేదు. ఇప్పుడు క్రీజ్‌లో ఉన్నవారే కాకుండా విరాట్, ఛెతేశ్వర్ పుజారా, సూర్యకుమార్, రవీంద్ర జడేజా, భరత్, అక్షర్ బ్యాటింగ్ చేయాల్సి ఉంది.

## నాగ్‌పూర్ పిచ్ ఏం చెబుతోంది?



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా జట్టు భయపడి నంతా జరిగింది. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో ఆ జట్టు బ్యాటర్ల లో అత్యధికులు కుదురుకోకముందే పె విలియన్‌కు క్యూ కట్టారు. దీంతో పిచ్ గురించి వాళ్లు ఇన్నాళ్లుగా వ్యక్తం చేసిన భయం నిజమే అని తేలింది. దీంతో తొలి టెస్టులో ఆసీస్‌కు కష్ట కాలం మొదలైంది. రఫ్‌గా ఉన్న ఈ పిచ్‌పై పగుళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అక్కడక్కడా పచ్చిక స్పష్టంగా ఉండటంతో పగుళ్లు చెదరకుండా ఉంటాయని.. దీంతో ఇది లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లకు నరకం చూపిస్తుందంటూ క్రికెట్ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ చెప్పిన మాటలు నిజమయ్యాయి. ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్ వంటి స్టార్ బ్యాటర్లు కూడా పిచ్‌పై బంతిని అంచనా వేయడంలో బోల్తా పడ్డారు. వీరిద్దరూ లెఫ్ట్‌హ్యాం డర్లే.ఈ పిచ్‌పై నిలదొక్కుకుని సహనంగా ఆడి.. లయ తప్పిన బంతులను బౌండరీలు దాటిస్తే.. పరుగులు చేయడం కష్టమేమీ కాదని అర్థమవుతోంది. కీపర్ అలెక్స్ క్యారీ దూకుడుగా ఆడి ఏడు ఫోర్ల సాయంతో 33 బంతుల్లో 36 పరుగులు సాధించాడు.

**నిలదొక్కుకోనివ్వని పిచ్**

ఈ పిచ్‌పై మొత్తం 11 మంది ఆసీస్ బ్యాటర్లలో ఆరుగురు కలిసి కేవలం 9 పరుగులు మాత్రమే చేశారంటే అర్థం చేసుకోవచ్చు. వీరిలో ఇద్దరు డకౌట్లు కాగా.. ముగ్గురు బ్యాటర్లు తలో పరుగు చేశారు. పిచ్ బ్యాటర్‌కు నిలదొక్కుకునే సమయం కూడా ఇవ్వడం లేదనే దీనర్థం. ఇది భారత బ్యాటర్లకు ఓ హెచ్చరిక. భారత కెప్టెన్ కూడా ఎప్పుడెప్పుడు స్పిన్నర్లను రంగంలోకి దింపుదామా అని ఎదురు చూశాడు. అయితే క్రీజులో నిలదొక్కుకుని స్ట్రోక్ ప్లే ఆడినవాళ్లకు, బ్యాక్‌ఫుట్ మీద షాట్లు అలవాటు ఉన్నవాళ్లకు ఈ పిచ్ నుంచి మంచి సహకారమే వస్తోంది. దీనికి ఉదాహరణ లబుషేన్, స్మిత్ ఆటతీరు, పరుగులే నిదర్శనం.

## రాకెట్ స్పీడ్‌తో ఇక్కడికి చేరుకోలేదు

**ద్రవిడ్ ప్రభావం చాలా ఉంది**

**తెలుగు కుర్రాడు కేఎస్ భరత్**



న్యూఢిల్లీ: మరో తెలుగు కుర్రాడు టెస్టుల్లోకి అరంగేట్రం చేశాడు. గతంలో మహమ్మద్ అజారుద్దీన్, వెంకటపతిరాజు, వీవీఎస్ లక్ష్మణ్, ఎంఎస్‌కే ప్రసాద్.. సిరాజ్ వీరంతా తెలుగు రాష్ట్రాల నుంచి భారత్ తరఫున టెస్టు క్రికెట్‌లో అడుగుపెట్టారు. ఇప్పుడు చాలా రోజుల తర్వాత వైజాగ్‌కు చెందిన తెలుగు కుర్రాడికి అవకాశం దక్కింది. అతడే కోన శ్రీకర్ భరత్.. కేఎస్ భరత్‌గా ఆస్ట్రేలి యాతో తొలి టెస్టులోకి అడుగుపెట్టాడు. అతడి జెర్సీ నంబర్:14. టాప్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా చేతుల మీదు గా క్యాప్‌ను అందుకొన్నాడు. అరంగేట్రం చేసిన సంద ర్భంగా భరత్ తన మనసులోని మాటలను పంచుకొన్నాడు. ఈ వీడియోను బీసీసీఐ తన వెబ్‌సైట్‌లో పోస్టు చేసింది. ''ఎదురుచూపులకు ఫలితం దక్కిం ది. భారత్ తరఫున ఆడటం చాలా ఆనం దంగా ఉంది. ఇది కేవలం నా కల మాత్రమే కాదు. నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరూ కోరుకున్నారు. నాలుగైదేళ్లు మంచి ప్రదర్శన ఇవ్వడంతో ఇప్పుడు అవకాశం రావడం మాత్రం సంతోషంగా ఉంది''

**అలా మెరుగుపర్చుకుంటూ..**

''నా జీవితం ఏమీ రాకెట్ వేగంతో దూసుకురాలేదు. ఒక్కో మెట్టు ఎక్కుతూ రావడం జరిగింది. ఇదే నా కెరీర్‌పై పెను ప్రభావం చూపింది. సానుకూల దృక్పథంతో ఆడుతూ వస్తున్నా'' అని శ్రీకర్ వెల్లడించాడు. 2012లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన భరత్.. 2015లో ఐపీఎల్‌లోకి అడుగు పెట్టాడు. ఇప్పటి వరకు 79 ఫస్ట్‌క్లాస్ క్రికెట్ మ్యాచుల్లో 308 పరుగుల అత్యధిక వ్యక్తిగత స్కోరుతో 4,289 పరుగులు చేశాడు. వీటిలో 9 శతకాలు, 23 అర్ధశతకాలు ఉన్నాయి.

## టెస్టుల్లోకి అరంగేట్రం..

**ఒకరు నాలుగేళ్లుగా జట్టుతోనే.. మరొకరు టీ20ల్లో నంబర్ వన్**



న్యూఢిల్లీ: టీమ్‌ఇండియా తరఫు న ఇద్దరు ఆటగాళ్లు టెస్టుల్లోకి అరంగేట్రం చేశారు. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ – ఆసీస్ తొలి టెస్టు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇద్దరిలో ఇప్పటికే వన్డేలు, టీ20ల్లో టాప్ బ్యాట ర్‌గా ఎదిగిన సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు. గతేడాది నుంచి సూర్యకుమార్ పొట్టి ఫార్మాట్‌లో దుమ్మురేపుతున్నాడు. దీంతో అగ్రస్థానంలోకి దూసుకెళ్లాడు. ఇప్పటి వరకు 20 వన్డేలు, 48 టీ20లను ఆడాడు. గతంలోనూ టెస్టు స్క్వాడ్‌లోకి ఎంపికైనప్పటికీ.. తుది జట్టులో మాత్రం స్థానం దక్కలేదు. ఈ సారి మిడిల్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే రిషభ్ పంత్ రోడ్డు ప్రమాదం కారణంగా దూరం కావడంతో సూర్యకు అవకాశం దక్కింది. క్లిష్టపరిస్థితుల్లో దూకుడుగా ఆడి జట్టుకు అండగా నిలుస్తాడని మేనేజ్‌మెంట్ నమ్మకం పెట్టుకొంది. మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి చేతుల మీదుగా సూర్యకుమార్ (జెర్సీ–63) తన టెస్టు క్యాప్‌ను అందుకొన్నాడు. తెలు గు కుర్రాడు.. ఇండియా – ఏ తరఫున ఆడిన ఆంధ్రప్రదేశ్ ఆటగాడు కోన శ్రీకర్ భరత్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అదరగొట్టాడు. కేవలం 79 మ్యాచుల్లోనే 4,289 పరుగులు సాధించాడు. 2019లోనే బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికీ తుది జట్టులో అవకాశం రాలేదు. అలాగే రెండేళ్ల కిందట (2021) ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్ కోసం ఎంపిక చేసిన స్టాండ్‌బై ఆటగాళ్లలో కేఎస్ భరత్ కూడా ఉన్నాడు. గత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో కివీస్‌తో తలపడినప్పుడు భరత్ సబ్‌స్టిట్యూట్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. సాహా గాయపడటంతో అతడి స్థానంలో వచ్చిన శ్రీకర్ రెండు క్యాచ్‌లు, ఒక స్టంపౌట్ చేశాడు. ఇప్పుడు పూర్తిస్థాయిలో టెస్టు క్రికెట్ అరంగేట్రం చేయడం విశేషం. ఛెతేశ్వర్ పుజారా చేతుల మీదుగా తన టెస్టు క్యాప్‌ను భరత్ (జెర్సీ – 14) అందుకొన్నాడు. బంగ్లాదేశ్, శ్రీలంక, ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లకు స్క్వాడ్‌లో ఉన్నా తుది జట్టులో మాత్రం స్థానం దక్కిం చుకోలేదు. ఎట్టకేలకు ఆసీస్‌తో ప్రతిష్ఠాత్మకమైన బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో చోటు సంపాదించాడు.

## కుంబ్లే రికార్డు బ్రేక్ చేసిన అశ్విన్

**ఖాతాలో అరుదైన మైలురాయి**



న్యూఢిల్లీ: టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో 450 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఈ నేపథ్యంలోనే అత్యంత వేగంగా ఈ మైల్ స్టోన్ అందుకున్న ఇండియన్ స్పిన్నర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అనిల్ కుంబ్లే రికార్డును అతడు బ్రేక్ చేశాడు. అశ్విన్ తన 89వ టెస్టులో ఈ ఘనత సాధించడం విశేషం. ఇక టెస్టుల్లో ఈ ఘనత సాధించిన రెండో ఇండియన్ బౌలర్ కాగా.. ఓవరాల్‌గా 9వ ప్లేయర్. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే.. టెస్టుల్లో అత్యంత వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్లలో అశ్విన్‌ది రెండోస్థానం. అతని కంటే ముందు శ్రీలంక లెజెండరీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ ఉన్నాడు. ఈ శ్రీలంక మాజీ స్పిన్నర్ తన 80వ టెస్టు మ్యాచ్లోనే 450 వికెట్ల మైలురాయిని అందుకోవడం విశేషం. ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో అలెక్స్ కారే వికెట్ తీయడం ద్వారా అశ్విన్ ఈ ఘనత సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో వేసిన తొలి 10 ఓవర్లలో అతనికి వికెట్ దక్కలేదు. 11వ ఓవర్లో కారేను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ పిచ్ తొలి రోజు నుంచే స్పిన్నర్లకు అనుకూలించడంతో జడేజాతో కలిసి అశ్విన్ చెలరేగాడు. అంతకుముందు తొలి రోజు ఉదయమే ఇండియన్ పేసర్లు సిరాజ్, షమీ ఆస్ట్రేలియాను దెబ్బతీశారు. సిరాజ్ తాను వేసిన తొలి బంతికే ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో షమీ వేసిన బాల్.. వార్నర్ ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది. దీంతో ఆసీస్ 2 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. అయితే ఈ దశలో స్మిత్, లబుషేన్ మూడో వికెట్‌కు 82 పరుగులు జోడించి ఆదుకున్నారు. కానీ మిగతా ప్లేయర్లు విఫలమవడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 177 రన్స్‌కు ఆలౌటైంది.

## సూర్యకుమార్ అరుదైన రికార్డు

**తొలి భారత క్రికెటర్‌గా గుర్తింపు**



న్యూఢిల్లీ: సూర్యకుమార్ యాదవ్.. టీమిం డియా ఫ్యూచర్ స్టార్‌గా ఎదుగుతున్నాడు. టీ20, వన్డేల్లో ఇప్పటికే తానేంటో నిరూపిం చుకుని ప్రపంచంలోనే నెంబర్ వన్ బ్యాట ర్‌గా కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే టెస్టు అరంగేట్రం కూడా చేసేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా నాగ్‌పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న తొలి టెస్టులో సూర్యకుమార్‌కు భారత తుది జట్టులో చోటు దక్కింది. దీంతో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయాలన్న సూర్య కల నెరవేరింది. ఈ క్రమంలోనే ఇతడు ఓ అరుదైన రికార్డు సాధించాడు.30 ఏళ్ల వయసు తర్వాత అన్ని ఫార్మాట్లలో అరంగేట్రం చేసిన తొలి భారత క్రికెటర్‌గా సూర్యకుమార్ రికార్డులకెక్కాడు. మరోవైపు ఆంధ్ర ఆటగాడు శ్రీకర్ భరత్ కూడా ఈ మ్యాచ్‌తోనే టెస్టుల్లో అరంగేట్రం చేశాడు.

## రాజ్యసభ సమావేశాలను నిర్వహించిన పీటీ ఉష



న్యూఢిల్లీ: పెద్దల సభలో అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. ప్రముఖ అథ్లెట్ పీటీ ఉష గురువారం ఛైర్మన్ కుర్చీలో కూర్చొని.. రాజ్యసభ కార్యకలాపాలను పర్యవేక్షించారు. దీనికి సంబంధించిన వీడియోను ఉష ట్విటర్‌లో షేర్ చేసి.. తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.'ఫ్రాంక్లిన్ డి.రూజ్వెల్ట్ చెప్పిన విధంగా.. గొప్ప స్థానం ఇంకా గొప్ప బాధ్యతను కలిగి ఉంటుంది. 'పయ్యోలి ఎక్స్‌ప్రెస్'గా పేరొందిన ఆమె.. ఆసియా గేమ్స్‌లో పలుమార్లు స్వర్ణ పతకం సాధించారు. 1984 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో నాలుగో స్థానంలో నిలిచారు. భారత ఒలింపిక్ సంఘంతొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు.

## భోళా శంకర్‌లో ఈ సాంగ్ అద్దిరిపోద్దట.!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా ప్రస్తుతం దర్శకుడు మెహర్ రమేష్ తో భోళా శంకర్ అనే మాస్ ఎంటర్టైనర్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. దీనిపై భారీ అంచనాలు నెలకొనగా ఈ సినిమా నుంచి మేకర్స్ నిన్ననే ఇంట్రెస్టింగ్ అప్డేట్ కూడా అందించారు. ప్రస్తుతం సినిమాలో ఓ సూపర్ మాస్ నెంబర్ సాంగ్ షూటింగ్ చేస్తుండగా ఈ సాంగ్ విషయంలో మాత్రం మేకర్స్ మంచి కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఇక సోషల్ మీడియాలో కూడా తాజాగా హీరోల డాన్స్ లు సాంగ్స్ పై టాపిక్స్ నడుస్తూ ఉండగా దర్శకుడు మెహర్ అయితే సాలిడ్ రిప్లై అందించారు. ప్రతి ఒకరికి భోళా శంకర్ నుంచి బాస్ తో అయితే అందరికీ సమాధానం దొరుకుతుంది జస్ట్ వెయిట్ అన్నట్టుగా స్పందించారు. దీనితో భోళా శంకర్ లో ఇప్పుడు తెరకెక్కిస్తున్న సాంగ్ పై మరింత హైప్ ఎక్కుతుంది అని చెప్పాలి. ఇక ఈ సాంగ్ ని శేఖర్ మాస్టర్ డాన్స్ కంపోజ్ చేస్తుండగా మహతి సాగర్ సంగీతం అందించాడు.

## రావణాసురకి డబ్బింగ్ షురూ చేసిన సుశాంత్!



మాస్ మహారాజా రవితేజ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ రావణాసుర. ఈ చిత్రం లో టాలీవుడ్ యంగ్ యాక్టర్ సుశాంత్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం కి సంబంధించిన ఒక అప్డేట్ ను సుశాంత్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించడం జరిగింది. ఈ చిత్రం కి డబ్బింగ్ ను షురూ చేసినట్లు తెలిపారు. తన పాత్రకి సంబందించిన ఒక ఆసక్తికర ఫోటో ను షేర్ చేశారు. తన బ్యాక్ సైడ్ కనపడేలా ఈ ఫోటో ఉంది. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఇటీవల విడుదలైన రావణాసుర అంతెం కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఏప్రిల్ 7, 2023 న రిలీజ్ కి రెడీ అవుతున్న ఈ చిత్రం లో అను ఇమ్మాన్యూయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగార్కర్, పూజిత పొన్నాడ లు లేడీ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## టాప్‌లో ట్రెండ్ అవుతోన్న సార్ ట్రైలర్!




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం లో తెరకెక్కిన బహుభాషా చిత్రం సార్. తమిళం లో వాతి పేరిట రిలీజ్ కానుంది. ఈ చిత్రం కి సంబంధించిన ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిన్న హైదరాబాద్ లోని ఏఎంబీ సినిమాస్ లో గ్రాండ్ గా జరిగింది. అయితే రిలీజైన ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ట్రైలర్ యూ ట్యూబ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో హైపర్ ఆది, తనికెళ్ళ భరణి, సాయి కుమార్, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పై నాగ వంశీ, సాయి సౌజన్య లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 17 న వరల్ వైడ్ గా థియేటర్ల లో విడుదల కాబోతున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

**మనం మూవీ**

## విజయ్ లియోలో చరణ్ కూడా?



ప్రస్తుతం మావెరిక్ దర్శకుడు శంకర్ తో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఓ భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ సినిమాపై అటు తమిళ్ లో కూడా భారీ అంచనాలు నెలకొనగా మరో పక్క తమిళ్ నుంచి రీసెంట్ గా అనౌన్స్ అయ్యి తెలుగు ఆడియెన్స్ లో కూడా భారీ హైప్ రేపిన సినిమా లియో. ఇళయ దళపతి విజయ్ హీరోగా దర్శకుడు లోకేష్ కనగ రాజ్ తో అనౌన్స్ చేసిన ఈ సినిమా మోస్ట్ అవైటెడ్ గా ఉండి ఫైనల్ గా ఆ అంచనాలు నిలబెడుతూ అనౌన్స్ అయ్యింది. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో రామ్ చరణ్ ఉన్నాడు అంటూ పలు అంశాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. లియో నుంచి అనౌన్స్ చేసిన ఫస్ట్ టీజర్ లో తెలంగాణ కి చెందిన కార్ విజువల్ కనిపించడం ఆసక్తిగా మారింది. దీనితో ఇది చరణ్ రోల్ కి ఏమన్నా లింక్ ఉందని రూమర్స్ మొదలయ్యాయి. మరి చరణ్ అయితే ఈ సినిమాలో ఉన్నాడో లేదో కాలమే నిర్ణయించాలి.

## బింబిసార 2పై ఓపెన్ అయ్యిన కళ్యాణ్ రామ్!



ప్రస్తుతం రిలీజ్‌కి సిద్ధంగా ఉన్న టాలీవుడ్ చిత్రాల్లో నందమూరి యంగ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం అమిగోస్ కూడా ఒకటి. దీనిపై మంచి అంచనాలు ఉండగా కళ్యాణ్ రామ్ నటించిన లాస్ట్ హిట్ బింబిసార తర్వాత వస్తున్న సినిమా ఇది కావడంతో ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. అయితే కళ్యాణ్ రామ్ కెరీర్ లో బింబిసార సినిమా భారీ హిట్ కాగా దీనికి సీక్వెల్ కూడా మేకర్స్ అనౌన్స్ చేశారు. అయితే ఈ సినిమా ఎప్పుడు మొదలు అవుతుంది అనేది మాత్రం లేటెస్ట్ గా కళ్యాణ్ రామ్ అయితే రివీల్ చేశారు. తన అమిగోస్ ప్రమోషన్స్ లో మాట్లాడుతూ ఈ చిత్రాన్ని అయితే తాను ఈ ఏడాది చివరలో తాము స్టార్ట్ చేయనున్నట్టుగా కన్ఫర్మ్ చేసాడు. దీనితో ఈ చిత్రం పై ఆడియెన్స్ కి కావాల్సిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ అయితే తన నుంచి బయటకి వచ్చింది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహించగా ఎం ఎం కీరవాణి సంగీతం అందించారు.

## అజిత్ సినిమాకి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్?



తమిళ్ స్టార్ హీరో అజిత్ నటించిన లేటెస్ట్ చిత్రం తునివు తో తన కెరీర్ లో మరో సూపర్ హిట్ ని తాను సొంతం చేసుకోగా ఇక నెక్స్ట్ తన కెరీర్ 62వ సినిమాపై మరింత సాలిడ్ హైప్ నెలకొంది. అయితే ఈ సినిమా పట్ల ఆసక్తికర వాతావరణం నెలకొంది. మొదటగా ఓ దర్శకుణ్ణి అనుకోవడం తర్వాత అతన్ని తప్పించడం ఇక నెక్స్ట్ మరో దర్శకుడు అంటూ క్లారిటీ లేకుండా పోయింది. కానీ ఈ చిత్రానికి అయితే అజిత్ తో వర్క్ చేయడానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ లాక్ అయ్యినట్టుగా తెలుస్తుంది. తమిళ్ లో ఎన్నో సాలిడ్ ఆల్బమ్స్ అందించిన అండర్ రేటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ సంతోష్ నారాయణన్ ఈ సినిమాకి వర్క్ చేయనున్నట్టుగా తెలుస్తుంది. తమిళ్ లో కబాలి, కాలా, కాష్మోరా, తెలుగులో లేటెస్ట్‌గా నాని దసరా సినిమా సహా ఎన్నో చిత్రాలకి ఐకానిక్ మ్యూజిక్ తాను అందించాడు. మరి అజిత్‌తో తనకిది ఫస్ట్ సినిమా అన్నట్టు కూడా తెలుస్తుంది. మరి దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.